ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 298 పేజీలు: 10+4 వెల: 6.50

మహారాష్ట్ర పిసిసి చీఫ్ నానాపాటోల్ రాజీనామా
భీకరంగా మారిన ఉక్రెయిన్ యుద్ధం
5

## శ్రీశైలం-హైదరాబాద్ హైవే రద్దీ పరిష్కారానికి చర్యలు

### సంక్రాంతి నాటికి రోడ్ల గుంతల మరమ్మతు పూర్తి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీశైలం - హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, శ్రీశైలం ఘాట్ రోడ్డుతో పాటు దేవాలయానికి వెళ్లే మార్గాల్లో రద్దీని చక్కదిద్దాలని సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రాకపోకలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శాశ్వత పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేపట్టాలని అధికారులకు నిర్దేశించారు. కార్తీక మాసం కావడంతో వేలాదిగా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వస్తున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యను స్వయంగా పరిశీలించి, పరిష్కార మార్గానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ, ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు.

అవసరమైతే పొరుగు రాష్ట్ర అధికారులతో సమస్యపై చర్చించి, సమన్వయంతో భక్తుల ఇబ్బందులను తొలిగించాలన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణ రాష్ట్రంలో రోడ్లు మరమ్మత్తు పనులపై మంత్రి బిసి జనార్ధనరెడ్డితో కలిసి సమీక్షించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతల పనులు పూర్తి కావాలని ఆదేశించారు. అంతకు ముందు పురపాలన, స్వచ్ఛాంధ్రలపైన సీఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. మంత్రి పి,నారాయణ, స్వచ్ఛాంధ్ర మిషన్ అధ్యఉలు కొమ్మారెడ్డి పట్టాభి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఇల్లు, కార్యాలయం సౌర విద్యుత్ కేంద్రమే

### సోలార్ విద్యుత్ ఉత్పత్తితో అందరికి అదనపు ఆదాయం

### పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా గరిష్ట లబ్ధి

### పైలట్ ప్రాజెక్టుగా కుప్పం ఎంపిక

### సోలారైజేషన్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష


సోమవారం సచివాలయంలో సోలారైజేషన్ కార్యక్రమంపై సిఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్న దృశ్యం

**విజయవాడ నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతీ ఇల్లు, ప్రతీ కార్యాలయం సౌర శక్తిని ఒడిసిపట్టి విద్యుత్ ఉత్పత్తి వినియోగంలో స్వావలంభన సాధించే దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలని, సౌర విద్యుత్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అవసరమైన ప్రణాళికలు సత్వరం అమల్లోకి తేవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక వాతావరణ పరిస్థితుల కారణంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తితో తిరుగులేని ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. సోలార్ విద్యుత్‌తో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి. సోలరైజేషన్ కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారు. తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారుడు తమకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా పొందడమే కాకుండా....తాను వినియోగించుకోగా మిగిలినవిద్యుత్‌తో అదనంగా ఆదాయం పొందే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి అన్నారు. దీని కోసం ప్రజలను చైతన్య పరిచి...కేంద్ర కార్యక్రమాలైన పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాలను వారికి చేరువ చేయాలన్నారు. రాష్ట్రంలో సౌర విద్యుత్‌కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి సచివాలయంలో చంద్రబాబు సమీక్ష చేశారు. >>2



## పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, సిద్ధవటం వంటి ప్రాంతాల్లో అడ్వెంచర్ థీమ్ పార్కులు

హెరిటేజ్ ప్రాంతాల గుర్తింపు, పరిరక్షణ

మరింతగా ఉద్యోగావకాశాలు: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ, ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలో ఎన్నోదేశాలుకేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని, రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశంచేశారు. ఆలయాలు, పర్యావరణం, సాహస క్రీడలు తదితర అంశాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఏటా పదిశాతం అభివృద్ధికి అవకాశం ఉన్న పర్యాటక రంగాన్ని సిఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదయ శాఖ మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి, పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్ అండ్ బి., ఐ అండ్ ఐ. శాఖల మంత్రి బిసి జనార్థన రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గతంలో పాలకులు రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ముందుకు తీసుకువెళ్లేవారు. పి.వి. నరసింహారావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో యాత్ర బస్సుల పేరిట దివ్య క్షేత్ర దర్శనం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం టూరిజం అంటే విదేశాలకు వెళ్లడం అనే పరిస్థితి ఉత్పన్నమయ్యింది. గతంలో ఎకో టూరిజం గురించి మాట్లాడాము. దానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు కూడా ప్రారంభించాము.పర్యాటక అభివృద్ధికి మనకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్‌పార్క్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంద >>2



## ప్రధాని మోడీ విశాఖ పర్యటన రద్దు

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 29వ తేదీన జరగాల్సిన ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన రద్దయ్యింది. మోడీ పర్యటన నేపథ్యంలో విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడకలోని ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ శంకుస్థాపనతో పాటు కొన్ని రైల్వే ప్రాజెక్టులు, నేషనల్ హైవేలను జాతికి అంకితం చేయాల్సి ఉంది. కానీ, తుపాను ప్రభావం నేపథ్యంలో మోడీ పర్యటన రద్దయినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

## సంక్రాంతి లోపు కొత్త రేషన్ కార్డులు

### డిసెంబరు 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ కార్డుకు అర్హులైన వారికి ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. ఇప్పటికే టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావడంతో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది అర్హులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు కోసం ప్రభుత్వం ఈరోజు షెడ్యూల్ విడుదలచేసింది. దీనిప్రకారం కొత్త రేషన్ కార్డులకు మొదట దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అనంతరం కార్డుల మంజూరు చేయబోతున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం డిసెంబర్ 2 నుంచి 28వరకూ అప్లికేషన్స్ స్వీకరణ ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుల విభజన, మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పిస్తారు. తరువాత సంక్రాంతిలోపు ఈ కొత్త రేషన్ కార్డులకు అర్హుల గుర్తింపు పక్రియ పూర్తి చేస్తారు. అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొత్తకార్డుల మంజూరుతో పాటు, ఉన్న వాటి సవరణకు అవకాశం కల్పిస్తూ డిసెంబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుంది. వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు పింఛను మంజూరు చేయాలన్నా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలన్నా, దీపం2 పథకం వర్తింపజేయాలన్నా ప్రాథమికంగా బియ్యంకార్డు కలిగిఉండాలి. ఇంతటి కీలకమైన కార్డుల మంజూరును గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. రేషన్‌కార్డులో మార్పులు, చేర్పులకూ అవకాశం ఇవ్వకపోవడంతో వేలాదిమంది సంక్షేమ పథకాల లబ్ధికి దూరమయ్యారు. ఈ తప్పి దాన్ని సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలుతీసుకుంటుంది. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటికేఉన్న పాతకార్డులనుస్థానే అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిచిత్రాలు, ముద్రించి ఇచ్చారు. ఇందుకోసం చాలా డబ్బులు వృథా చేయడంతో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.

అప్పట్లో అప్పటికే ఉన్న కార్డులను తొలగించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా వివాహం జరిగితే విభజన చేసుకునేందుకూ అనుమతి ఇవ్వలేదు. పేర్ల తొలగింపు, చేర్పులకు అవకాశం లేకుండాపోయింది. సంక్రాంతి లోపు ఈ కొత్త రేషన్ కార్డులు ఇచ్చే దిశలో ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసింది.



## పోలవరం ఎత్తును తగ్గించే ప్రసక్తి లేదు..

### పిపిఎ ప్రాజెక్టులో రెండు దశలు లేవు

### మట్టి తీయడంతో కుంగిపోయిన గైడ్ బండ్


**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై వస్తున్న పలు అనుమానాలకు పీపీఏ చెక్ పెట్టింది.ఈ ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించేది లేదని తెల్చి చెప్పింది.పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నారంటూ పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి,ఈ నేపథ్యంలో ఈ విషయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ స్పష్టత ఇచ్చింది. ఆర్టీఐ కార్యకర్త ఇనుగంటి రవికుమార్ అడిగిన సమాచారానికి సమాధానం ఇచ్చింది.అంతే కాకుండా పిపిఎ ప్రాజెక్టులో రెండు దశలు లేవని అథారిటీపేర్కొంది. 2021-23 మధ్య రాష్ట్ర ప్రభుత్వం వాటర్ కంపోనెంట్ కింద చెల్లింపులను రెండుగా విభజించాలని కోరినట్టు వెల్లడించింది. నిధుల రియంబర్స్‌మెంట్ కోసం పోలవరం ప్రాజెక్టును రెండుగా విభజించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ తెలిపింది.

ఆర్టీఐ కింద 14 అంశాలపై అడిగిన సమాచారం మేరకు పిపిఎ సమాధానం ఇచ్చింది. వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదన నుంచి ఎత్తు అంశంలో రెండు దశల ప్రస్తావన లేదని స్పష్టం చేసింది. 2021 జూన్‌లో ఎపి ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ పనులు, ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం కోసం +41.15 మీటర్లు, +45.72 మీటర్లుగా విభజించి పనులు చేయాలని సిఫార్సు చేసినట్టు వెల్లడించింది. ఈ సిఫార్సుతో కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి 2023 ఏప్రిల్‌లో ఈ ప్రతిపాదనను రికార్డు చేసి మొదటి ఫేజ్ కింద నిధులను ఆమోదించినట్టు స్పష్టం చేసింది.

ఈ కారణంగానే ప్రాజెక్టులో మొదటి ఫేజ్ అనే నిర్ణయం ప్రచారంలోకి వచ్చినట్లు వచ్చినట్టు ఆర్టీఐ కార్యకర్త ఇనగంటి రవికి తెలిపింది. డిజైన్ కన్సల్టెంట్ ఏఎఫ్ఆర్‌వై ఇండియాకి ఏపీ ప్రభుత్వం ఫీజు చెల్లింపు చేసిన అంశాలపై వివరణ ఇచ్చింది. ప్రాజెక్టు నిర్మాణం కోసం నియమించిన కాంట్రాక్టరు డిజైన్‌లకు చెల్లింపులు చేయాలని, అయితే దీనికి జలవనరుల శాఖ చెల్లింపులు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. గైడ్ బండ్ కట్టిన తర్వాత అక్కడ ఒండ్రు పేరుకుపోయిందని ఈ నేపథ్యంలో డిజైన్ మార్చకుండా రిటైనింగ్ వాల్ కట్టకూడదని పిపిఎ పేర్కొంది. కానీ మట్టి తీయడం వల్ల గైడ్ బండ్ కుంగి పోయిందని తెలిపింది. నిపుణుల ప్యానల్ సిఫార్సుమేరకు కొత్త డి వాల్ నిర్మించాలని ప్రాజెక్టు అథారిటీ పేర్కొంది. 2024 >>2

## ఇజ్రాయెల్‌పై హెజ్బుల్లా భీకర దాడులు

### 250 పైగా రాకెట్ల ప్రయోగం, జనావాసాలు విధ్వంసం



**బీరూట్, నవంబరు 25:** లెబనాన్ సరిహద్దులనుంచి ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా రాకెట్ దాడులుచేయడంతో కొన్నింటిని ఇజ్రాయెల్‌కూల్చివేసినా మరికొన్ని జనావాసాలపై పడి ధ్వంసం అయ్యాయి. సుమారు 250కిపైగా రాకెట్లను ఇతర క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి హెజ్‌బొల్లా పంపించినట్లు తేలింది. మిలిటెంట్‌గ్రూప్ ఇటీవలికాలంలో జరిపిన దాడులకంటే భిన్నంగా ఈ దాడులుచేయడంతోకనీసం ఏడుగురికి తీవ్ర గాయాలయినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇజ్రాయెల్ వాయుసేన కొన్నింటిని ఛేదించి కూల్చివేసింది. మరికొన్ని మాత్రం మధ్య ఇజ్రాయెల్‌లోని ఇళ్లను ధ్వంసంచేసినట్లు వార్తలు వచ్చాయి. కొన్ని క్షిపణులయితే రాజధాని టెల్ >>2

## 'కల్తీ' దర్యాప్తుపై ఉత్కంఠ




### దిండిగల్‌లోని ఎఆర్ డెయిరీ, నాయుడుపేటలోని వైష్ణవి డెయిరీ నెయ్యిని పరిశీలించిన సిట్ బృందం

### సంబంధిత సిబ్బందిని ప్రశ్నించిన అధికారులు

### వేగంగా సాగుతున్న దర్యాప్తు

**తిరుమల, నవంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** హిందుభక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి కేసులో దర్యాప్తు మొదలు పెట్టిన సిబిఐ సిట్‌బృందం అధికారులు తీసుకోనున్న చర్యల్లో ఏం జరగబోతోంది, ఏం తేల్చనున్నారనేది ఇప్పుడు తిరుపతి, తిరుమలలోనేగాక దేశవ్యాప్తంగా ఉత్కంఠగా మారింది. ఇప్పటికే రంగంలోకి దిగిన సిబిఐ సిట్ అధికారులు బృందం నాలుగు టీమ్‌లుగా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఎఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో అవసరమైన రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా నాయుడుపేట సమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన ఫైళ్లను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు, వివరాలు రాబట్టుకున్నారు. వీటన్నిటినీ దగ్గర ఉంచుకుని సోమవారం పూర్తిగా తిరుపతి అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయంలో పరిశీలన చేశారు. టిటిడిలో కీలకంగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ జిఎం మురళీ కృష్ణను, పోటు అధికారులను పిలిపించుకుని అవసరమైన మేరకు సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం మొత్తం తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు పర్యవేక్షణలో నడుస్తోంది.

సిబిఐ సిట్ పూర్తిస్థాయిలో అధికారులు రాకపోయినా నలుగురు డిఎస్పీలతోనే కొంతవరకు సమాచారం సేకరించేపనిలో నిమగ్నమయ్యారు. లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు,చేపనూనె,పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన 'కల్తీనెయ్యి" ఉపయోగించారనే వివాదంలో కీలకంగా ఉన్న అధికారులు, పెద్దలు, గత బోర్డు కమిటీ సభ్యులు ఎవరనేది ఆరా తీశారు. దీంతో రెండురోజుల దర్యాప్తుతోనే ప్రస్తుతం ఏం జరగబోతోందనే ఉత్కంఠ టిటిడి వర్గాల్లో నెలకొంది. ఇప్పటికే కల్తీనెయ్యి కేసులో గత ధర్మకర్తలమండలి పెద్దలు >>2

## ఈదురు గాలులతో భారీ వర్షాలు

### అప్రమత్తం కావాలని హెచ్చరించిన అధికారులు

### రెండు రోజుల్లో తీరందాటే అవకాశం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రాలకు మరోసారి తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది.ఆ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తూర్పు హిందూ సముద్రం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలో రేపు వాయుగుండం బలపడే అవకాశం ఉంది. రానున్న 48 గంటల్లో తుపానుగా మారనున్నట్లు ఐఎండీ తెలిపింది.

ఈ తుపానుకి ఫెంగాల్‌గా నామకరణం చేసింది ఐఎండీ. ఆ తర్వాత వాయవ్య దిశగా కదులుతూ రెండు రోజుల్లో తమిళనాడు శ్రీలంక తీరాలవైపు వెళ్లే అవకాశం ఉందని తెలిపింది.ఇక వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంది. పంట పొలాల్లో నిలిచిన అదనపు నీరు బయటకు పోయేలా రైతులు ఏర్పాట్లు చేసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచిస్తున్నారు.



సోమవారం విశాఖలో ట్రావెన్‌కోర్ మహారాణి డా. గౌరీ లక్ష్మీబాయికి పివిజి రాజు పురస్కారం ప్రదానం చేస్తున్న అశోక్ గజపతిరాజు, పి. రామచంద్రరాజు, గజల్ శ్రీనివాస్, జస్టిస్ జివిఎస్ఎస్ సోమయాజులు తదితరులు

## డా. పివిజి రాజు పురస్కారం అందుకోవడం నా అదృష్టం

### ట్రావెన్‌కోర్ మహారాణి, కవయిత్రి డా. గౌరీలక్ష్మీబాయి

**విశాఖపట్నం, నవంబరు 25, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మాన్సాస్ ట్రస్ట్‌తో సంయుక్తంగా సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లోని డా.వై.ఎస్.ఆర్.మూర్తి ఆడిటోరియంలో డా.పి.వి.జి.రాజు శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా ట్రావెన్‌కోర్ మహారాణి, కవయిత్రి, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అశ్వతి తిరునాల్ గౌరీ లక్ష్మీబాయికి "డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కారాన్ని" అశోక్ గజపతిరాజు, జస్టిస్ డి.వి.ఎస్.ఎస్.సోమయాజులు, పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, పి.రామచంద్ర రాజులు ప్రదానం చేశారు. గొప్ప సామాజిక సేవా తత్పరులు, ఆధ్యాత్మిక వేత్త అయిన మహారాజా డా.పి.వి.జి. రాజు ఆధ్యాత్మిక పురస్కారాన్ని అందుకోవడం నా పూర్వ జన్మ సుకృతమని పురస్కార గ్రహీత ట్రావెన్ కోర్ మహారాణి డా. అశ్వతి తిరునాల్ గౌరీ లక్ష్మీబాయి అన్నారు. మా తండ్రి గారు పేరు మీద ఇస్తున్న పురస్కారాన్ని డా.గౌరీ లక్ష్మీబాయి అందుకోవడం మాన్సాస్‌కు ఎంతో గౌరవం అని అశోక్ గజపతి రాజు అన్నారు. జస్టిస్ డి.వి.వి. సోమయాజులు మాట్లాడుతూ డా.గౌరీ లక్ష్మీబాయి ఆధ్యాత్మిక రచనలు ఎందరికో స్ఫూర్తి దాయకమని అన్నారు. డా.పి.వి.జి.రాజు గారికి "మరణానంతర పద్మ విభూషణ్"తో భారత ప్రభుత్వం గౌరవించాలని పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ విశ్వ విద్యాలయం కులపతి డా.జి.ఎస్.ఎన్.రాజు, మాన్సాస్ కార్యదర్శి లక్ష్మీపతి రాజు తదితరులు ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. తొలుత సభకు పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప దవెజి స్వాగతంపలికారు.

## సౌర విద్యుత్ కేంద్రమే

>> ప్రజల ఇళ్లపై సౌరవిద్యుత్ ఉత్పత్తి, 100 శాతం సౌర విద్యుత్ గ్రామాలు ఏర్పాటు, ఎస్ సి, ఎస్ టి ఇళ్లపై 100 శాతం సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటు, పూర్తిస్థాయి సోలరైజేషన్ లో భాగంగాపున్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని చేపట్టే పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు పూర్తిస్థాయిలో సౌరవిద్యుత్ వినియోగంలోకి తెచ్చేఅంశంపైనా అధికారులు సాధ్యా సాధ్యాలను వివరించారు. కేంద్ర పథకాలు, రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన వర్యంపై వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పిఎం సూర్య ఘర్ - ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఏడాదిలో కోటి గృహాలు ఈ పథకం పరిధిలోకి తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా, 30 లక్షల ఇళ్లలో ఈ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునే గృహ విద్యుత్ వినియోగదారులకు కేంద్రం భారీగా సబ్సిడీ ఇస్తోంది. 1 కిలో వాట్‌కి ఎస్‌ఆర్టీ (సోలార్ రూఫ్ టాప్)కి రూ. 50 వేలు ఖర్చు అవుతుందగా, రూ. 30 వేలు సబ్సిడీ రానుంది. అలగే 2 కిలో వాట్లకు వ్యయం రూ. 1 లక్ష కాగా సబ్సిడీ రూ. 60 వేలు, 3 కిలో వాట్లకు పెట్టుబడి రూ. 1 లక్షా 45వేలు కాగా రూ. 78 వేలు సబ్సిడీ రూపంలో కేంద్రం ఇస్తుంది. రాష్ట్రంలో ఈ పథకానికి తమ సమ్మతి తెలుపుతూ ఇప్పటివరకు 6,33,045 మంది గృహ విద్యుత్ వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. వీరిలో పిఎం సూర్య ఘర్ పథకానికి 70,110 దరఖాస్తు చేయగా, 4,961 గృహాలపై ఇప్పటికే సోలార్ ప్యానెల్స్ అమర్చడం పూర్తయ్యింది. కుప్పం నియోజకవర్గంలో 50,314 ఇళ్ల సౌరవిద్యుత్ అమర్చేందుకు అనుకూలంగా ఉండగా, 50,312 ఇళ్ల యజమానులు తమ అంగీకారం తెలిపారు. దీంతో కుప్పం నియోజకవర్గంలో 2 కోట్ల 66 లక్షల 15 వేల 521 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం లభిస్తుంది. పిఎంఎస్‌జిఎంబివై కింద చేపట్టిన కుప్పం రెస్కో ప్రాజెక్టుకు మొత్తం రూ. 286 కోట్లు వ్యయం అవుతుంది. ఇందులో రూ. 172 కోట్లు కేంద్రం నుంచి సబ్సిడీ రూపంలో వస్తుంది. మిగిలిన రూ. 114 కోట్లను లబ్ది దారులు రుణంగా పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైనా సౌర పలకలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వానికి 100 మెగావాట్లు సుమారు రూ.349 కోట్లు నుంచి రూ. 379 కోట్ల వరకు విద్యుత్ బిల్లుల రూపంలో ఆదా కానుంది. లక్ష యూనిట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో 2,186 ప్రభుత్వ కార్యాలయాలను సోలార్ రూఫ్ టాప్స్ కోసం గుర్తించడం జరిగింది.

19,53,369 చదరపు మీటర్ల పరిధిలో సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేసే ఏడాదికి 2,62,252 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అయితే ఇందుకు రూ. 262.25 కోట్లు వ్యయం కానుంది. ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున జీఎడీ లేదా ఆర్థిక శాఖ గ్యారెంటీ ఇవ్వాలని నిర్ణయించారు. పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గృహానికి నెలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం కింద 20.38 లక్షల గృహ వినియోగదారులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పుడు ఈ గృహాలకు పిఎంఎస్‌జిఎంబివై కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ అమర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. అయితే 81 గృహాలకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు వెసులుబాటు లేదు. మిగిలిన 19 గృహాలకు ఫస్ట్ ఫేజ్ కింద పిఎంఎస్‌జిఎంబివై పథకాన్ని అమలు చేసేఅవకాశం ఉంది ఉందని అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో మొత్తం 132 గ్రామాలను సోలార్ విలేజ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ గ్రామాల్లో 100 శాతం ఇళ్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తారు. సోలార్ గ్రామాలకు కేంద్రం రూ. 1 కోటి నిధులు కింద ఇవ్వనుంది.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పథకం అమలుపై వేగంగా ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ బిల్లల భారం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయం ఆర్జించే అవకాశాన్ని ప్రజలకు కల్పించవచ్చని సిఎం అన్నారు. కేంద్ర పథకాలను వేగంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 55 వేల ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయని అధికారులు తెలపగా....వీటిలో ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు, వ్యక్తిగత వాహనాలకు విరివిగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వాహనాలకు తీసుకునే విద్యుత్ టారిఫ్ లను కూడా నిర్ణయించాలని అధికారులకు సూచించారు.



సోమవారం సచివాలయంలో చాగంటికి వెంకటేశ్వరుని ప్రతిమను అందిస్తున్న సిఎం చంద్రబాబు

## భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటి తరం తెలుసుకోవాలి: సిఎం

### విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు కృషి చేయండి: ప్రభుత్వ సలహాదారు చాగంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంచి చదువు, ఉద్యోగం, భవిష్యత్‌తో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, అప్పుడే మంచి సమాజం ఆవిష్కృతం అవుతుందన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. ఏది మంచి,ఏది చెడు అనే విషయాలపై విద్యార్థి,యువతరంలో ఆలోచనా జ్ఞానం వృద్ధి చెందాలన్నారు.తనను సచివాలయంలో సోమవారం కలిసిన ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుతో విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు ప్రయత్నించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నైతిక విలువలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని చాగంటిని కోరారు. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రవచనాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మంచిని పెంచే ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సాంప్రదాయాలు మన సొంతం అని... వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. మహిళలను గౌరవించడం, పెద్దలు, తల్లిదండ్రుల మాటలకు విలువ ఇవ్వడం వంటివి యువతకు నేర్పించాలన్నారు. మారుతున్నకాలంలో అనేకంశాలు విద్యార్థులు, యువతపై దుష్ప్రభావం చూపుతున్నాయని నైతిక విలువలు పతనానికి ఇవి కారణం అవుతున్నాయని అన్నారు. సుమతీ, వేమన శతకాలు, నీతికథలు, మంచి మాటలు, ప్రత్యేక క్లాసుల ద్వారా విద్యార్థులు, యువతలో విలువలు పెంచేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. విద్యాశాఖలో చేపట్టే కార్యక్రమాలపై ఇప్పటికే మంత్రి లోకేష్‌తో చర్చించానని చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన తరువాత తొలిసారి తన వద్దకు వచ్చిన చాగంటి కోటేశ్వరరావు యోగక్షేమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటేశ్వరరావును సిఎం శాలువాతో సత్కరించి, వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు.

## 'కల్తీ' దర్యాప్తుపై ఉత్కంఠ

>> తీవ్రంగా ప్రతిస్పందించారు. పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం కూడా చేయడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. తిరుమల పోటులో ప్రతిరోజూ 3లక్షల వరకు లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన ఆవునెయ్యిలో గత ఏడాది కల్తీజరిగిందనేది ఇప్పుడు తేల్చాల్సిన ప్రధాన అంశం. అయితే దేవుని లడ్డూలకు జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలు కలసిన కల్తీ నెయ్యి వినియోగించారనేది ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో ప్రస్తుత టిటిడి అధికారులు వెల్లడించడం విశేషం. ఇప్పుడు అంతే వేగంగా కల్తీనెయ్యి సరఫరాపై సిబిఐ 'సిట్' దర్యాప్తు కూడా సాగుతోంది. గత రెండేళ్లుగా ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో లడ్డూప్రసాదాల వ్యవహారం గత టిటిడి అధికారులకు, పూర్వ టిటిడి బోర్డు ఛైర్మన్లు, కొనుగోళ్లుకమిటీలో సభ్యులకు చిక్కులు తప్పవనే విషయం వెలుగుచూస్తోంది. గత ఐదేళ్లలో లడ్డూల నాణ్యతపై భక్తుల నుండి వెల్లువెత్తిన ఫిర్యాదులపై స్పందించకపోవడం, దానికితగ్గట్లు కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటంతో టిటిడిలో ఏం జరగనుందనేది మాత్రం ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తికరంగా మారింది. జంతువుల కొవ్వు కల్తీ చేశారనే పాపంలో నెయ్యిసరఫరాచేసి బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లతో బాటు కల్తీనెయ్యిసరషరా చేసిన సంస్థల కాంట్రాక్టర్లుతో బాటు ఇప్పుడు గత రెండు టిటిడి బోర్డుల్లో ఎంతమంది సమాధానాలు చెప్పాల్సి వస్తుందనేది మాత్రం సంచలనమే.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

**విజయవాడ,నవంబరు,25,ప్రభాతవార్తప్రతినిధి:** 75వ రాజ్యాంగ దినోత్స వ వేడుకలను ఈనెల 26వతేది మంగళవారం ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.1949 నవంబరు 26వ తేదీన కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియాను అడాప్ట్ చేసుకోగా 1950 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఈనెల 26వతేదికి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్స వ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న,బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడంతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠికను చదివించాలని సూచించారు. అమరావతి రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో మంగళవారం ఉ.11.30 గం.లకు జరిగే రాజ్యాంగ దినోత్స వ వేడుకల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సహా పలువురు మంత్రులు,అధికారులు తదితరులు పాల్గొనున్నారు. అలాగే జిల్లాల్లో జిల్లా కలక్టర్ల నేతృత్వంలో 75వ రాజ్యాంగ దినోత్స వ వేడుకలను జిల్లా మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు సమక్షంలో ఘనంగా నిర్వహించాలని సురేశ్ కుమార్ ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను ఈ 75వ రాజ్యాంగ దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రూ. 1987 కోట్ల నిధులు విడుదల

**విజయవాడ నవంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టింది.గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం 4 నెలల వ్యవధిలో రూ.1987.38 కోట్ల ఆర్థిక సంఘం నిధుల విడుదల చేసింది. ఆగస్టులో రూ.998.62కోట్లు, తాజాగా మరో రూ.988.76 కోట్లు పంచాయతీలు, జిల్లా మండల పరిషత్తుల బ్యాంకు ఖాతాల్లో వేసింది. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన 15 వ ఆర్థిక సంఘం నిదులను గత వైకాపా ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో సర్పంచులు భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ నిధులు స్థానిక సంస్థలకే ఇస్తామని చెప్పింది. ఆ మేరకు నిధులు చకచకా విడుదల చేసింది. దీంతో గత ఐదేళ్లలో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్లిని పంచాయతీలకు ఊపిరి వచ్చినట్లయింది. 4 నెలల్లో విడుదల చేసిన రూ.1987.38 కోట్లలో పంచాయతీలకు 70%, జిల్లా, మండల పరిషత్తులకు చెరో 15% చొప్పున కేటాయించారు.

## తగ్గించే ప్రసక్తి లేదు..

>> నవంబరు నుంచి 2025 జూలై మధ్య దీనిని పూర్తిచేయాలని స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు జరిగిన నష్టం, పరిష్కారానికి మార్గాలు అన్వేషించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటుచేసినట్లు వెల్లడించింది.

**పోలవరం నిర్మాణాలపై కొనసాగుతున్న విదేశీ నిపుణుల మేధో మథనం**

కట్ ఆఫ్ వాల్, గైడ్ బండ్ డిఫెక్ట్ లయబులిటీ కాల పరిమితి కింద ఉన్నాయని అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ ఖర్చుతో తిరిగి నిర్మించాలని పేర్కొంది. అధీకృత డ్రాయింగ్ మేరకు రాక్ ఫిల్ గైడ్ బండ్ అప్రోచ్ ఛానల్‌కు ఎడమ వైపున ఎలా ఉండాలో డ్యాం డిజైన్ రివ్యూ ప్యానల్ నిర్దేశించినట్టు వెల్లడించింది. 2019లో పోలవరం ప్రాజక్టును మేఘా సంస్థకు రూ.1548 కోట్లకు ఇచ్చారని, ప్రస్తుతం అగ్రిమెంట్ విలువ రూ.2077.79 కోట్లకు పెరిగిందని తెలిపింది.

### వారం - వర్జ్యం

తేది : 26-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా.3.48
హస్త తె.4.34
వర్జ్యం : ఉ.10.54-12.42
దు.ఉ.8.41-9.26, 2)రా.10.08-10.53
శుభసమయం:ఉ.6.30-7.30,
2)సా.4.20-5.20
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఓర్పు, నేర్పులతో ముందుకు సాగుతారు.

**మిథునం:** పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.

**కర్కాటకం :** చర్చల్లో పురోగతి ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడి దుడుకులు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** ఉద్యోగంలో స్వల్పమార్పులు చోటు చేసుకుంటాయి. కళారంగంలోని వారికి విదేశీ పర్యటనలు.

**కన్య :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. పెన్షన్ తాలూకు వ్యవహారాలు సానుకూలపడతాయి.

**తుల :** విదేశీ వస్తువులను కొనుగోలు చేస్తారు. ఇతరులతో సంభాషించేటప్పుడు భాషాపరమైన ఇబ్బందులు ఏర్పడతాయి.

**వృశ్చికం:** న్యాయరంగంలోని వారికి అనుకూలత. స్పెక్యులేషన్‌లో నష్టపోక పోవడమే లాభంగా పరిణమిస్తుంది.

**ధనుస్సు:** శత్రువర్గం యొక్క కుట్రలను తిప్పికొడతారు. పోటీతత్వాన్ని పెంచు కుంటారు.

**మకరం:** మీ కన్నా ఉన్నత శిఖరాలలో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకుంటారు. అదృష్టాన్ని ఏమాత్రం నమ్ముకోరు.

**కుంభం:** ప్రయోజనాలను ఆశించి కొందరు స్వార్థబుద్ధితో మీతో స్నేహాలను చేస్తారు.

**మీనం :** కోర్టుతీర్పులువాయిదాలలో ఉండడం ఆలోచింప చేస్తుంది. దూరప్రాంత విషయాలు అనుకూలంగా ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

>> న్నారు. నంద్యాలలో ఏనుగుల క్యాంపులు ఉన్నాయి. గండికోట, హార్స్ లీ హిల్స్‌ల్లో అద్భుతమైన కొండలు ఉన్నాయి. మన వారసత్వ సంపదకు తగిన ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. తిరుపతి దగ్గర గుడిమల్లం ఆలయం, కాకినాడ సమీపంలో ఉన్న కోరింగ మడ అడవులు, వన్యప్రాణి అభయారణ్యాలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయి. అయితే ఎక్కడ ఏమున్నాయి అన్న సమాచారం ప్రజలకు అందుబాటులో లేదు. రాష్ట్రంలో పర్యటక రంగం అభివృద్ధి చెందాలి అంటే అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టూరిజం స్పాట్స్ ఎక్కడ ఏమున్నాయి అనే విషయం ప్రజలకు తెలియాలి. న్యూజిలాండ్, ఉక్రెయిన్ లాంటి దేశాలు చలనచిత్ర మాధ్యమాన్ని అందుకు ఎంచుకుంటున్నాయి. సినిమాల ద్వారా పర్యటక ప్రాంతాలకు తేలికగా ప్రచారం కల్పించవచ్చు. ఒక సినిమాలో ఒక స్పాట్ ను ప్రమోట్ చేస్తే అదే కరపత్రంగా మారుతుంది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా లాతూర్ ప్రాంతం నుంచి తిరుపతి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక రైలు కావాలి అని అడిగారు. ఆ ప్రాంతం నుంచి నిత్యం 1000 మంది వరకు శ్రీవారి దర్శనానికి వస్తారు. వారి కోసం రైల్వే శాఖ సమన్వయంతో యాత్ర బస్సుల మాదిరి సీజన్లవారీగా ప్రత్యేక రైళ్లు వేయించాలి. తద్వారా విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించవచ్చు. కుంకీ ఏనుగుల కోసం కర్ణాటక వెళ్లిన సందర్భంగా ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీశైలంకు కాలినడకన వచ్చే భక్తుల ప్రస్తావన తెచ్చారు. వారికి గతంలో సౌకర్యాలు ఉండేవి. ప్రస్తుతం వాటిని తీసేశారు. మహారాష్ట్రలో పాండురంగ యాత్రను అక్కడ ప్రజలు చాలా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. క్రీస్తు పుట్టిన జెరూసలేం వెళ్లినా... వాటికన్ సిటీని సందర్శించినా చాలా క్రమశిక్షణతో ...ఎక్కడా అరుపులు, కేకలులేకుండా భక్తిభావంతో ప్రజలు మెలుగుతారు. మన దగ్గర దేవాలయాలు అంటే పిక్నిక్ స్పాట్స్‌లా మారిపోయాయి. ఆలయాల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకోవాలి. అందులో భాగంగా మన సంస్కృతి విశిష్టతను అందరికీ తెలియచేయాలి. పల్లెల అభివృద్ధికి గ్రామ సభలు నిర్వహించినట్లు... ఆలయాల పవిత్రతను కాపాడటానికి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం వంటివి చేయాలి. ఆలయ ప్రాంగణాల్లో తిరిగేటప్పుడు ఎలా క్రమశిక్షణతో మెలగాలి, డ్రెస్స్ కోడ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలి.

వీటితోపాటు దేశం గర్వించదగ్గనాయకుల ఇళ్లు, వారునడయాడిన ప్రాంతాలు, ఫ్రీడమ్, సోషల్ మూమెంట్స్ కు సంబంధించిన ప్రాంతాలను గుర్తించి వాటిని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి హెరిటేజ్ ప్రాంతాలను గతపాలకులు తమస్వార్థానికి తవ్వుకుంటూ వెళ్లిపోయారు. అటువంటి వాటినిగుర్తించి, కాపాడుకోవడం చాలా అవసరం. అన్నింటికంటే ముఖ్యంగా పర్యాటకుల భద్రత చాలా అవసరమ"ని అన్నారు.

## ఇజ్రాయెల్‌పై హెజ్బుల్లా భీకర దాడులు

>> అవీవ్‌కు కూడా చేరినట్లు హెజ్‌బొల్లాప్రకటించింది. డ్రోన్ల సాయంతో చేసిన దాడులు అష్దోద్ నావల్‌బేస్‌ను ధ్వంసంచేసామని హెజ్‌బొల్లా వెల్లడించింది. ఆతర్వాత అధునాతన క్షిపణులను డ్రోన్లను ఏక కాలంలో మిలిటరీ లక్ష్యంగా దాడులుచేసామని గ్లిలాట్ ఆర్మీ నిఘా వేస్‌పైనా దాడులుచేసినట్లు ప్రకటించుకుంది.అంతకుముందు కూడా ఈ ఇంటెలిజెన్స్ బేస్‌పై దాడులుచేసినట్లు హెజ్‌బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ మిలిటరీకూడా 250వరకూ క్షిపణులు వచ్చాయని, యుద్ధంలో అత్యధిక సంఖ్యలో రావడం ఇదే ప్రథమం అనివెల్లడించింది. గతసెప్టెంబరు 24వ తేదీ ఇజ్రాయెల్ హెజ్‌బొల్లాపై దాడులుప్రారంభించిన తర్వాత లెబనాన్‌నుంచి 350కిపైగా రాకెట్‌లు, క్షిపణులు దాడులుచేసినట్లు అంగీకరించింది. అంతకుముందురోజు ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా గుండెకాయలాంటినరపాంతంపై దాడిచేయడంతో 84 మంది చనిపోయారు. గత వారంరోజులుగా ప్రమాదకరమైన దాడులతో బీరూట్‌ను ఇజ్రాయెల్ అతలాకుతలంచేసింది ఆదివారం బీరూట్ ప్రాంతాన్ని పూర్తిగా రాకపోకలు సస్పెండ్‌చేసింది. భద్రత రూపేణా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. గత ఏడాది అక్టోబరునుంచి తలెత్తిన ఈ వివాదంలో ఇప్పటివరకూ 3754 మంది చనిపోయారు. ఇజ్రాయెల్ వైపునుంచి చూస్తే 82 మంది సైనికులు, 47మంది పౌరులు చనిపోయినట్లు అధికారికంగాప్రకటించింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 25/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 099632
2nd Prize Rs.7000/- 53971
3rd Prize Rs.3500/-
04862 07902 13903 28247 58489
58589 60992 65378 75326 99820
4th Prize Rs.200/-
0010 1352 2224 3592 4064
4876 8299 8712 9341 9483
5th Prize Rs.100/-
1018 1834 2424 2498 2876
3646 7613 9581 9690 9939
6th Prize Rs.50/-
0029 1719 3226 5357 7375 8526
0036 1798 3317 5371 7433 8845
0117 1893 3386 5553 7536 8848
0232 1945 3400 5596 7575 8886
0260 1948 3405 5793 7751 9035
0406 1955 3421 6107 7752 9099
0551 2002 3553 6279 7755 9164
0852 2014 3710 6290 7786 9189
1161 2215 3864 6436 7994 9212
1238 2316 4062 6544 8034 9257
1255 2433 4063 6670 8041 9343
1365 2443 4089 6854 8103 9555
1402 2732 4214 6855 8177 9796
1413 2778 4354 6942 8227 9817
1429 2866 4595 6983 8290 9854
1525 3042 4962 7192 8409
1545 3172 5336 7195 8493

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 405899
2nd Prize Rs.7000/- 46888
3rd Prize Rs.3500/-
02107 05385 19356 25200 45501
46495 69987 70523 77751 87005
4th Prize Rs.200/-
1149 2136 2451 3015 3245
4046 4661 4950 7587 9285
5th Prize Rs.100/-
3028 3401 3557 3785 3808
4617 5398 6424 8806 9254
6th Prize Rs.50/-
0004 2135 4007 5344 7088 8658
0035 2216 4043 5577 7194 8689
0107 2455 4093 5616 7201 8824
0112 2624 4138 5697 7361 9269
0274 2772 4171 5790 7571 9397
0314 2779 4185 5926 7687 9427
0495 3140 4430 5963 7885 9598
0744 3262 4458 5973 7915 9600
0992 3311 4550 6079 7925 9619
1080 3421 4838 6360 7953 9621
1162 3481 4895 6389 7989 9638
1185 3504 5027 6538 8019 9777
1303 3665 5050 6572 8053 9914
1638 3693 5091 6658 8104 9964
1766 3827 5151 6664 8124 9974
1948 3983 5176 6817 8314
2018 4003 5310 7004 8488

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 617627
2nd Prize Rs.7000/- 98081
3rd Prize Rs.3500/-
01850 08237 44599 46167 48878
49157 56696 62660 66040 80096
4th Prize Rs.200/-
1441 2304 3636 3671 4134
7014 7669 8725 8829 9991
5th Prize Rs.100/-
1233 1350 4057 4303 4552
5740 5987 6565 7664 9266
6th Prize Rs.50/-
0163 2197 3738 5927 7301 8625
0211 2226 3859 6106 7398 8691
0281 2262 3905 6111 7482 8819
0538 2283 3932 6209 7535 9017
0674 2310 3934 6297 7600 9269
0744 2386 4026 6340 7650 9361
0835 2431 4315 6448 7686 9368
0850 2477 5001 6469 7768 9444
1087 2736 5091 6563 7923 9503
1105 2745 5131 6640 7943 9588
1116 2948 5251 6888 8008 9726
1190 2964 5285 6900 8147 9755
1355 2982 5324 6946 8268 9798
1435 3000 5648 7048 8286 9829
1682 3027 5674 7058 8418 9998
2035 3402 5703 7131 8475
2113 3707 5924 7215 8623

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 739233
2nd Prize Rs.7000/- 92229
3rd Prize Rs.3500/-
17951 35430 39133 51236 53088
64403 66832 74134 75729 80018
4th Prize Rs.200/-
0288 0992 1122 2012 3798
4800 5126 5735 6600 9793
5th Prize Rs.100/-
2167 2402 2551 3150 3156
6869 9230 9409 9527 9944
6th Prize Rs.50/-
0051 1781 3331 5201 6685 8161
0194 1799 3403 5222 6853 8240
0345 1937 3409 5321 6861 8285
0452 2055 3648 5417 6891 8290
0483 2189 3888 5718 6910 8446
0512 2331 3897 5827 6998 8581
0537 2573 3980 5922 7117 8773
0754 2622 4011 5960 7151 9238
0760 2639 4151 6272 7355 9250
0814 2780 4483 6290 7383 9252
1056 3031 4528 6401 7431 9420
1221 3076 4536 6430 7520 9672
1323 3133 4558 6478 7985 9870
1452 3236 4700 6481 8021 9898
1575 3279 4812 6581 8027 9948
1647 3320 4898 6584 8043
1723 3327 5122 6619 8051

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 380036
2nd Prize Rs.7000/- 28521
3rd Prize Rs.3500/-
02686 03753 22574 24699 27475
56842 63022 73989 81157 85878
4th Prize Rs.200/-
0630 0648 1047 2060 3009
3195 3799 4258 9616 9868
5th Prize Rs.100/-
0089 0562 1280 1436 3070
3580 3968 4106 7203 9903
6th Prize Rs.50/-
0187 1715 3815 5034 6453 8085
0287 1717 3822 5036 6471 8245
0352 1836 3823 5264 6635 8276
0425 2057 3949 5608 6811 8281
0432 2123 3953 5611 6831 8341
0537 2236 3984 5700 6929 8540
0730 2324 4198 5714 7139 8574
0734 2430 4387 5729 7163 8671
0883 2578 4396 5756 7337 8935
0937 2720 4519 5802 7419 9034
0962 2762 4639 5937 7433 9289
1046 3094 4668 5984 7476 9323
1084 3189 4837 6023 7542 9357
1289 3339 4847 6200 7620 9388
1351 3589 4891 6219 7671 9475
1491 3602 4898 6353 7854
1665 3620 4905 6418 7865

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 296833
2nd Prize Rs.7000/- 76970
3rd Prize Rs.3500/-
05503 20970 21651 25309 28798
32355 44810 47439 66384 70698
4th Prize Rs.200/-
0721 1169 3401 3683 4811
5001 5240 6844 8696 9104
5th Prize Rs.100/-
1562 2510 2975 3925 4413
4908 5496 6505 8940 9951
6th Prize Rs.50/-
0021 1954 3848 5601 6898 8488
0139 2318 3959 5675 7037 8490
0330 2508 3978 5733 7238 8604
0377 2754 3979 5772 7344 8669
0501 2783 4263 5795 7462 8684
0515 3246 4336 5799 7507 8903
0764 3350 4445 5940 7553 8938
0947 3353 4477 6026 7643 9111
1157 3564 4777 6030 7790 9195
1316 3566 4780 6148 7842 9485
1319 3606 4820 6166 7865 9577
1542 3608 4883 6328 7964 9609
1743 3651 5130 6744 7980 9744
1790 3726 5364 6816 7993 9769
1803 3739 5436 6852 8032 9903
1884 3774 5438 6857 8343
1912 3780 5562 6858 8415

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 457622
2nd Prize Rs.7000/- 35614
3rd Prize Rs.3500/-
03084 03848 14649 17132 28911
29094 36672 48576 80594 92711
4th Prize Rs.200/-
1319 2078 2495 4098 5896
6446 7168 7912 8005 9041
5th Prize Rs.100/-
0621 2968 3144 3152 5121
6351 6666 6796 7435 9287
6th Prize Rs.50/-
0340 1757 3728 5214 6693 8526
0410 1819 3748 5252 6825 8618
0449 1907 4075 5351 6851 8660
0534 2096 4319 5502 6939 8691
0897 2128 4328 5503 7038 8790
0993 2178 4663 5525 7065 8825
1015 2351 4680 5784 7233 8924
1086 2544 4777 5797 7580 8995
1287 2626 4780 6045 7630 9197
1288 2917 4832 6132 7672 9429
1309 2998 4920 6204 7681 9474
1380 3239 4968 6215 7734 9703
1396 3301 5029 6264 7859 9706
1481 3324 5034 6455 8113 9755
1505 3491 5053 6550 8229 9964
1544 3616 5109 6573 8287
1639 3659 5118 6679 8489

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 964753
2nd Prize Rs.7000/- 54185
3rd Prize Rs.3500/-
00190 21387 30800 44172 50867
58397 73921 79956 92632 99023
4th Prize Rs.200/-
0229 1476 3330 5362 5934
6058 6158 8848 9589 9836
5th Prize Rs.100/-
0260 1120 1950 2408 4074
4508 6462 6591 7049 8131
6th Prize Rs.50/-
0043 1732 2875 4612 6391 8583
0144 1872 2877 4730 6450 8680
0149 1888 2890 4786 6797 8792
0168 2086 3183 4879 6882 8802
0216 2138 3233 4883 6964 8882
0479 2265 3310 4907 6973 8892
0586 2415 3421 4919 7031 8903
0773 2420 3697 4920 7286 8967
0818 2444 3782 5182 7518 9246
0919 2466 3902 5226 7631 9361
1019 2473 3935 5387 7898 9582
1239 2601 4002 5472 7919 9629
1290 2617 4019 5497 7983 9851
1365 2649 4245 5530 8005 9872
1441 2753 4455 5788 8124 9980
1639 2756 4482 5803 8424
1724 2817 4578 6027 8513

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 358245
2nd Prize Rs.7000/- 84204
3rd Prize Rs.3500/-
11763 52177 55133 55263 64069
64538 65586 68158 81647 99351
4th Prize Rs.200/-
0105 0757 1026 1082 1339
2379 5741 6547 7611 7805
5th Prize Rs.100/-
0547 1270 1346 2613 3447
4552 4769 5433 8526 8927
6th Prize Rs.50/-
0000 1740 4027 5293 6456 8267
0216 1820 4272 5300 6676 8288
0384 2141 4278 5308 6846 8352
0390 2154 4288 5329 7080 8680
0569 2237 4362 5454 7118 8751
0646 2295 4449 5529 7160 8843
0717 2422 4551 5609 7227 8935
0800 2542 4553 5644 7249 8937
0811 2654 4715 5802 7286 9037
0832 2896 4725 5868 7292 9156
0849 3151 4777 5896 7471 9272
0876 3290 4836 5910 7589 9347
0932 3316 5076 5952 7753 9382
1013 3587 5084 6039 8012 9631
1145 3620 5174 6119 8020 9921
1155 3634 5204 6235 8174
1165 3922 5222 6249 8233

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 872589
2nd Prize Rs.7000/- 33159
3rd Prize Rs.3500/-
00059 39754 41682 51687 64337
72302 89291 93991 96566 98821
4th Prize Rs.200/-
3210 4556 5069 5429 5666
6425 8019 8113 9403 9697
5th Prize Rs.100/-
0802 2476 2607 2953 4421
4978 5067 6479 9475 9947
6th Prize Rs.50/-
0027 1265 3337 5213 6968 8175
0117 1549 3394 5291 7316 8313
0270 1558 3497 5440 7389 8357
0287 1640 3556 5514 7491 8458
0309 2391 3657 5539 7530 8828
0341 2431 3889 5566 7562 9087
0392 2483 3947 5727 7657 9209
0566 2491 4333 5843 7677 9285
0634 2544 4336 5848 7800 9316
0774 2620 4355 5975 7903 9351
0804 2628 4445 6010 7925 9555
0823 2675 4809 6288 7971 9630
0879 2821 4854 6318 8039 9805
0943 2901 4949 6363 8081 9923
0951 2905 4962 6468 8149 9948
1033 3118 5063 6568 8157
1163 3306 5087 6756 8163

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 241470
2nd Prize Rs.7000/- 96428
3rd Prize Rs.3500/-
17361 17950 28898 39862 41663
52611 63423 74546 85379 96550
4th Prize Rs.200/-
0255 0904 3163 3235 3592
5023 5326 8248 8788 9384
5th Prize Rs.100/-
0352 1327 1460 2689 2928
3115 5096 5223 6885 8433
6th Prize Rs.50/-
0031 1732 3461 4616 6772 8990
0218 1795 3466 4815 6904 9050
0249 1828 3493 5043 7097 9181
0306 1853 3501 5062 7114 9260
0508 1931 3575 5456 7167 9304
0524 1982 3604 5788 7864 9327
0571 2076 3722 5852 8044 9395
0584 2148 3851 5996 8089 9399
0596 2321 4007 6046 8517 9408
0843 2567 4046 6284 8584 9604
1041 2790 4071 6342 8624 9669
1091 2830 4128 6397 8756 9675
1108 3056 4180 6521 8766 9679
1129 3171 4190 6638 8801 9691
1387 3243 4375 6650 8864 9913
1675 3309 4484 6724 8877
1692 3456 4547 6754 8913

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 351771
2nd Prize Rs.7000/- 62262
3rd Prize Rs.3500/-
16424 27115 38659 49603 49992
51406 62634 73846 84830 95464
4th Prize Rs.200/-
0588 1529 2525 3110 4454
5478 5626 8771 9479 9929
5th Prize Rs.100/-
1523 1866 2539 4190 5105
5397 8763 9286 9375 9465
6th Prize Rs.50/-
0149 1240 2679 4514 6738 8755
0220 1243 3216 5025 6797 8793
0267 1431 3311 5142 6845 8991
0280 1742 3657 5169 7311 9100
0285 1751 3703 5368 7316 9163
0315 1783 3888 5471 7394 9290
0373 1808 3947 5636 7417 9300
0428 1843 4004 5767 7533 9356
0451 1934 4024 5828 7615 9488
0459 1998 4052 5906 7788 9590
0488 2298 4121 6008 7815 9648
0783 2326 4159 6079 7892 9750
0787 2374 4324 6120 7942 9870
0865 2410 4336 6402 8013 9936
0938 2451 4355 6453 8089 9989
1144 2497 4462 6682 8342
1190 2616 4504 6708 8582

# మాకు ఉద్యోగ భద్రత కల్పించండి



సిఎం చంద్రబాబు నాయుడుకు వినతి ఇవ్వడానికి సిఎం ఇంటివద్ద వేచివున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

### ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్ల వేడుకోలు

### సిఎం చంద్రబాబుకు వినతినివ్వడానికి యత్నాలు

**విజయవాడ, నవంబర్ 25, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఏపి సిఎం చంద్రబాబు నాయుడుకు తమ మొర వినిపించడానికి వారు యత్నించారు. సోమవారం సిఎం ఇంటివద్ద వేచి వున్నారు. ఈ సందర్భంగా ఏపిటిడబు ్ల్యఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ నేత జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనను పలు మార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఇక సిఎం చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని తమను ఆదుకోవాలని వినతించారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు ఎన్ పరమేష్, ఎం విజయ్‌కుమార్ నాయక్, జి బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహాదారులతో పాటు పలువురు యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో విద్యుత్ రంగం కకావికలం :పివి రమేష్

**విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌పాలనలో విద్యుత్ రంగం కకావికలమైందని ప్రస్తుత ప్రభుత్వం సత్వరం దిద్దుబాటు తీసుకోవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో కోరారు. ఏపీ ప్రభుత్వం 2019 జూన్‌లో తొమ్మిదిమంది ఉత్పత్తిదారులకు చెందిన 23 పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందాలను రద్దు చేసింది. వాటి సామర్థ్యం 2132 మెగావాట్లు. అదే ప్రభుత్వం 2021 డిసెంబరులో సెకి ద్వారా ఒక డెవలపర్‌కు చెందిన 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. ఈ రెండు సందర్భాల్లోనూ తమ బాస్‌కు భారీ లబ్ది చేకూర్చడంలో ఇద్దరు ఐఏఎస్ అధికారులు కీలకపాత్ర పోషించారు. ఈ పరిణామం విద్యుత్ సంస్థల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఈ కారణంగా వినియోగదారులకు సరఫరా చేసే విద్యుత్ ధరలు భారీగా పెరిగాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అని పేర్కొన్నారు.



కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రమందిస్తున్న కేశన శంకర్‌రావు తదితర బిసి నేతలు

# సమగ్ర కులగణనకు కలెక్టర్‌కు విజ్ఞాపన

**విజయవాడ, నవంబర్ 25, ప్రభాత'వార్త' :** కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జాతీయస్థాయిలో నిర్వహించ తలపెట్టిన జనగణనతో పాటే సమగ్ర కుల గణన జరపాలని, ఆతరువాతే రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీషాకు విజ్ఞాపనను అందించారు. ఈ విజ్ఞాపన ద్వారా రాష్ట్ర ప్రభుత్వాని బిసి సంఘం తరపున అభ్యర్థించాలని కోరారు. 1931 తర్వాత ఇప్పటివరకు కులగణనన జరగలేదని, కులగణన సమగ్రంగా జరిపి జనాబా దామాషాలో రిజర్వేషన్లు, అన్ని ఆర్థిక అంశాలు, పలు పథకాలలో రాయితీలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బిసి కార్యదర్శి మేక వెంకటేశ్వరరావు, బిసి నేతలు చిప్పాడ చందు, మహంతి వాసుదేవరావు, ఆగడాల లతా తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల జీవనోపాధులకు విఘాతం లేకుండా

# వన్య ప్రాణులను కాపాడుకోవాలి



## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** వన్య ప్రాణులు పంటలను నాశనం చేయడం, ఈ క్రమంలో కొందరు ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సమస్యను పరిష్కరించుకోవాల్సిన అవసరముందన్నారు ప్రజల జీవనోపాధులకు, ప్రాణాలకు విఘాతం లేకుండా వన్య ప్రాణులను కాపాడుకోవాలని ఉప అటవీ శాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏనుగులు వ్యవసాయ భూముల్లోకి రాకుండా కందకాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి ఆ పథకం ద్వారా ఈ పనులను చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం అటవీ శాఖ ఉన్నతాధికారులతో వన్య ప్రాణుల సంరక్షణపై సమీక్షించారు. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ శ్రీ ఎ.కె.నాయక్ ఇటీవల చిత్తూరు జిల్లాలో ఒక ఏనుగు విద్యుత్ షాక్ తో చనిపోయిన ఘటనను వివరిస్తూ ఏనుగులు కుప్పం నుంచి శేషాచలం కొండల వైపు కదులుతూ వ్యవసాయ భూముల్లోకి రావడంతో ఈ ఘటన జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 123 ఏనుగులు కుప్పం, పలమనేరు, చిత్తూరు అటవీ రేంజ్‌ల గుండా సంచరిస్తున్నాయి. ఈ ఏనుగులు రిజర్వ్ ఫారెస్టుల సమీపంలోని వ్యవసాయ భూముల్లోకి ప్రవేశిస్తూ ఉండటంతో పంట నష్టంతోపాటు మనుషులవన్యప్రాణుల ఘర్షణలకు దారి తీస్తోందని పీసీసీఎఫ్, ఫారెస్ట్ ఫోర్స్ అధికారి శ్రీ చిరంజీవి చౌదరి వివరించారు. అంతేకాకుండా పార్వతీపురం మన్యం జిల్లాలో 7 ఏనుగులు ఒక గుంపుగా.. మరో 4 ఏనుగులు ఇంకో గుంపుగా కూడా సంచరిస్తున్నాయని తెలిపారు. అడిషనల్ పీసీసీఎఫ్ వైల్డ్‌లైఫ్ డాక్టర్ శాంతి ప్రియా పాండే మాట్లాడుతూ దాదాపు 50 మంది శిక్షణ పొందిన ఎలిఫెంట్ ట్రాకర్స్, బేస్‌క్యాంప్ వాచర్లతో సహా అటవీ సిబ్బంది ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని.. సంఘర్షణలను నివారించడానికి జంతువులను అడవులలోకి తిరిగి పంపించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ లైన్లను ఇన్సులేట్ చేసి తద్వారా వన్యప్రాణులకు.. ముఖ్యంగా ఏనుగులు ఎక్కువగా ఉండే మండలాల్లో విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదాన్ని నివారించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ అధికారులు రూపొందించిన సోలార్ కంచెలను వేలాడదీసే వినూత్న పరిష్కార మార్గాలను అమలు చేయాలన్నారు. రైతుల ప్రాణాలతో పాటు, వన్యప్రాణుల రక్షణకోసం చేపట్టాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలని ఆదేశించారు.

మరో వైపు పొలాల దగ్గర వేసుకున్న విద్యుత్ కంచెలకు వన్య ప్రాణులు చనిపోతున్న క్రమంలోంచారు. ప్రజలను రక్షించడంతోపాటు వన్యప్రాణుల భద్రతను చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.

# కార్తిక చివరి సోమవారం శివ నామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఈరోజు శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. దీంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రముఖ శైవక్షేత్రాలన్నీ శివనామంతో మారుమోగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తులు గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వదిలారు. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలతో పాటు ప్రముఖ ఆలయాల్లో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. యాదగిరి గుట్టకు భక్తులు పోటెత్తారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి తదితర ఆలయాల్లో కార్తీక సోమవారం రద్దీ కొనసాగుతోంది. భక్తులు నదిలో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ శివాలయం శ్రీశైలంలో భక్తుల రద్దీ నెలకొంది. పాతాళగంగలో భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక స్నానాలు చేస్తున్నారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు స్వామివారం స్పర్శ దర్శనాన్ని రద్దు చేశారు. భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం కల్పిస్తున్నారు. ద్రాక్షారామం, కుమారారామం, క్షీరారామం, భీమారామం, అమరారామం వంటి పంచారామ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. త్రిపురాంతకం, భైరవకోన, శ్రీకాళహస్తి, కపిలతీర్థం తదితర పుణ్యక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శివ నామస్మరణతో ఆలయాలో మారుమోగుతున్నాయి. విజయవాడ పున్నమి ఘాట్ వద్ద, కృష్ణా,గోదావరి సంగమ ప్రాంతంలో నేడు కార్తీక శోభ కన్పించింది. మచిలీపట్టణ(మంగెనపూడి), బాపట్ల సూర్యలంక, పేరుపాలెం బీచ్‌ల దగ్గర కార్తీక సందడి కన్పించింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భక్త జనం భారీగా తరలి వచ్చారు. భీమవరంలో సోమేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి ఆలయాలు కార్తీక శోభ కన్పించింది.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిపాదిత దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కేంద్రం కొత్తగా నిర్మించనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నమూనాను ప్రతిని "వార్త"సేకరించింది. విశాఖ నగరపాలక సంస్థ గతంలో రైల్వే నుంచితీసుకున్న భూములకు ప్రత్యామ్నాయంగా మూడసర్లోవలో 52ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించింది. విశాఖపట్నంలోని మూడసర్లోవలో రూ.149కోట్ల, 16లక్షల, 41వేల, 097రూపాయల,69పైసల వ్యయంతో నిర్మించ తలపెట్టిన దక్షిణ కోస్తా రైల్వే జీఎం కార్యాలయంలో తొలి రెండు బేస్మెంట్‌లను పార్కింగ్ కోసం కేటాయించగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో రియర్‌ఎంట్రి లాబీ,ఆడిటోరియం,కంట్రోల్ రూమ్,మహిళల,పురుషుల రూం,కిచెన్,డైనింగ్, సెక్యూరిటీ విభాగం,స్టోర్లను నిర్మిస్తున్నారు. మొదటి అంతస్తులో కమర్షియల్ విభాగం,వెల్ఫేర్ కార్యాలయం,సిపిఆర్ఓ విభాగం,జోనల్ కార్యాలయం, రెండో అంతస్తులో : ఎఫ్అండ్‌సి ఏఓ,ఎస్ఎస్ఇ,సేఫ్టీ,విభాగాలతో పాటు జోనల్ కార్యాలయం,జోనల్ కంట్రోల్ రూమ్,ప్రేమ్ రూమ్,మూడవ అంతస్తులో : స్వర్వా రూం,, స్టోర్ రూం,కంప్యూటర్ రిజర్వేషన్, కిచెన్, డైనింగ్,టెలీ ఎక్ఛేన్ కార్యాలయం,జోనల్ కంట్రోల్ రూమ్, ఫ్రీ కాన్ఫరెన్స్,కాన్ఫరెన్స్ రూములు,ఐటి విభాగం,నాలుగవ అంతస్తులో : ఫైనాన్స్,అకౌంట్స్,ఇంజనీరింగ్ విభాగాలతో పాటు గ్రంధాలయం,డిజిటల్ లైబ్రరీ,ఐదవ అంతస్తులో : ఆపరేటింగ్ విభాగం,కిచెన్ డైనింగ్, స్టాఫ్,స్టోర్, ఎడిజీఎం,డిజిఎం,జనరల్ మేనేజర్ కార్యాలయం,సమావేశ మందిరం, కాన్ఫరెన్స్,ఫ్రీ-కాన్ఫరెన్స్ హాలులు,జీఎం ఆఫీస్ సిబ్బంది,జీఎం ప్రవేశ ద్వారం,జీఎం కార్యదర్శి, ఆరవ అంతస్తులో : ఎస్అండ్‌టీ విభాగం,టీ/ కామన్ రూమ్, కార్యాలయ ప్యాసెజ్, ఏడవ అంతస్తులో విపత్తుల నిర్వహణ విభాగం, కార్యదర్శి, ఎంజీఎం సమావేశ మం దిరం, ఎస్‌డిఓఎం గది,చారిత్రాత్మక పత్రాలు,రి కార్డు రూమ్,పాంట్రీ,మెడికల్ స్టోర్ గదులు,ఎనిమిదో అంతస్తులో : పర్సనల్ విభాగం,కిచెన్ ,క్యాంటీన్,ఎగ్జిక్యూటివ్ డైనింగ్,ఎ స్టోర్ విభాగం,తొమ్మిదో అంతస్తులో : విద్యుత్, మెకానికల్, కాన్ఫరెన్స్,ఫ్రీ కాన్ఫరెన్స్ హాళ్లు



నిర్మిస్తున్నామన్నారు. కార్యాలయ నిర్మాణం పూర్తి అయ్యేసరికి రూ.158కోట్ల, 82లక్షల, 37వేల,727రూపాయల వరకు పెరిగే అవకాశం ఉందని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా రైల్వే జోన్ భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు రెండేళ్లు సరిపోవని ఎంత లేదన్నా మరో ఏడాది పట్టే అవకాశం ఉన్నందున,ఆ నిర్మాణాలకై వేచిఉండకుండ గతంలో నైరుతి రైల్వే జోన్ ప్రారంభించిన సమయంలో అవలంబించిన విధంగా ఖాళీ భవనాలను తాత్కాలికంగా అద్దెకు తీసుకుని కార్యకలాపాలను వెంటనే చేపట్టవలసిన అవసరం ఉందన్నారు.

# కుక్కల నియంత్రణకు ప్రభుత్వం కార్యాచరణ!


### - వాటికి సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు

**విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** వీధి కుక్కల నియంత్రణపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలో ఏటా 2 లక్షల మంది కుక్కల దాడిలో గాయపడుతున్నారు. వీరిలో చిన్నారులో ఎక్కువగా ఉంటున్నారు.పలువురు చిన్నారులు కుక్కలదాడుల్లో బలైసోయారు.రాష్ట్రంలో కృష్ణా ఎన్టీఆర్, విజయనగరం ,తిరుపతి, అనంతపురం, చిత్తూరు , నెల్లూరు అనకాపల్లి , గుంటూరు జిల్లాల్లో వీటి బెడద అత్యంత తీవ్రంగా ఉంది. గత తొమ్మిది నెలల్లో ఒక్కోజిల్లాలో 5 నుంచి 6 వేల మంది బాధితులు నమోదయ్యారుఈ క్రమంలో కుక్కలపై నిర్మూలన చట్ట రీత్యా నేరం కావడంతో వాటిని సంఖ్యను తగ్గించడం తప్పని సరిగా మారింది. కుక్కలను ఉద్దేశపూర్వకంగా వాటిని చంపడం నేరమైనందున జంతు నియంత్రణ నిబంధనలు 2023 ప్రకారం వాటి సంఖ్య పెరగకుండా సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాలి . యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ నిర్వహించాలి. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం రార్టీ ప్రభుత్వం ఈ కార్యక్రమాలు అమలు చేసింది .కొన్ని జిల్లాల్లో సంరక్షణ గృహాలూ నిర్వహించింది.అనంతపురం జిల్లాలో కుక్కలకు వసతి గృహాలు ఏర్పాటు చేసింది. వైకాపా ప్రభుత్వం వీటిని గాలికొదిలేసింది. బిల్లులు చెల్లించని కారణంగా శస్త్రచికిత్సలపై పట్టణ స్థానిక సంస్థలు చేతులెత్తేశాయి. 2022 లో దేశంలో అత్యధికంగా కుక్కకాట్లు నమోదైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. 346318 కేసులతో మహారాష్ట్ర 330264 కేసులతో తమిళనాడు మొదటి రెండో స్థానాల్లో ఉంటే 169378 కేసులతో ఏపీ మూడో స్థానంలో ఉంది. రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో వచ్చే ఏడాది మార్చిలోగా 201213 వీధి కుక్కల గర్భనిరోధక శస్త్ర చికిత్సలతో పాటు వ్యాక్సినేషన్ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. నగరాలు, పట్టణాల్లో 433751 వీధి శునకాలు ఉన్నట్లు అంచనా. వీటిలో 232538 కుక్కలకు ఆపరేషన్లు , వ్యాక్సినేషన్ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. సమస్య తీవ్రంగా ఉన్న పట్టణాల్లో వీధి కుక్కలను పట్టుకొని వాటిని ప్రత్యేక వసతి గృహాల్లో సంరక్షించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రయోగాత్మకంగా జిల్లాకు ఒక సంరక్షణ కేంద్రం ప్రారంభించాలని భావిస్తోంది అనంతపురం జిల్లాలో మూతపడిన కేంద్రాలను తిరిగి ప్రారంభించాలని యోచిస్తోంది. వాటి సంఖ్యను అదుపు చేసేందుకు పెద్దఎత్తున గర్భధారణ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాలని నిర్ణయించి ప్రణాళికలూ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే శస్త్రచికిత్సలు చేసిన కుక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించింది. ప్రజలను హడలెత్తిస్తున్న శునకాల కట్టడికి చర్యలు తీసుకుంటోంది.

# డిసెంబర్ మొదటి వారంలో ట్రస్టుబోర్డు!

### సభ్యుల జాబితా వల్ల జాప్యం

**శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి నియామకం డిసెంబర్ మొదటి వారంలో జరగ వచ్చనని నాయకులు,ఆశావహులు ఊహా లోకాల్లో విహరిస్తున్నారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ పగ్గాలు మాజీ శ్రీకాళహస్తి మార్కెటింగ్ చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడుకు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో చెంచయ్యనాయుడు రెండు సార్లు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును కలిసినట్లు సమాచారం.అయితే జనసేన,బిజెపి సభ్యుల జాబితాలను అందించలేదని తెలిసింది .శ్రీకాళహస్తి దేవాలయానికి బోర్డును నియమించాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆది నుంచి ప్రయత్నిస్తున్నారు. అయితే సరుబాట్లు, రిజర్వేషన్లు సమతౌల్యం చేసుకోవాల్సి ఉంది.ఈ నేపథ్యంలో ఎంఎల్ఏ మాత్రం కసరత్తు చేస్తున్నారు. ఎవరెవరికి పదవుల అవకాశం కల్పించాలనే పరిశీలన చేసుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో గతంలో 15 మంది సభ్యులుండే వారు.అయితే ఈ సారి రెండు సభ్యుల సంఖ్య పెరిగింది.ఒకటి నాయిబ్రాహ్మణులకు మరొకటి బ్రాహ్మణ సేవా సమాజానికి అవకాశం కల్పించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి లో అవకాశం కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వత్తిడి పెరుగుతుంది. ముఖ్యంగా తిరుపతి,చిత్తూరు జిల్లాల నుంచి కూడా శాసనసభ్యులు తమకు అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ నాయకులపై వత్తిడి పెంచుతున్నారు.



### కార్తిక మాసం చివరి సోమవారం

# అంచనాలకు మించి భక్తులు

### సంస్కరణలతో ప్రతి భక్తునికి సుదర్శనం

**శ్రీకాళహస్తి, నవంబర్ 25 ప్రభాతవార్త** కార్తీకమాసం అంటే మహిళా భక్తులకు ఎంతో భక్తిభావం. కార్తీకమాసంలో శివాలయంలో దీపం వెలిగిస్తే ముక్తిమార్గం అని భావిస్తారు. అయితే ఈ ఏడాది కార్తీకమాసం నాల్గవ సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిటలాడింది. ఇటీవల కొత్త ప్రభుత్వం కొత్త నాయకుడు పలు సంస్కరణలు చేపట్టారు. అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ టి.బాపిరెడ్డి ప్రత్యేక పర్యవేక్షణతో దళారుల దందాకు బ్రేక్ పడింది. ఒకే దారితో భక్తులను అనుమతించటంతో గంటల తరబడి గేట్ల వద్ద నిరీక్షిస్తున్న భక్తుల ఓపిక నశించింది. కార్తీకమాసంలో సోమవారాలు ఆలయాలు మహిళా భక్తులతో దీపాల శోభతో కళకళలాడాయి. నాలుగోసోమవారం భక్తులు సునామిలా తరలి వచ్చారు.ఆదివారం రాత్రి నుంచే శ్రీకాళహస్తికి భక్తులు కడలి తరంగల్లా కదలి వచ్చారు. సోమవారం వేకువ జాము నుంచే ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ కార్తీక మాసం ప్రాధాన్యతను గుర్తించిన ఇఓ బాపిరెడ్డి ముందస్తు ప్రణాళికలు రూపొందించుకున్నారు. తమ సిబ్బందిని అప్రమత్తం చేసారు.తాను స్వయంగా ఓ సామాన్య భక్తుని వలె పరిశీలించుకున్నారు. దాంతో దళారుల ఆట కట్టింది. కనబడితే చాలు జైలే అన్నట్లు వ్యవహారిస్తుండటంతో వచ్చిన భక్తులు సుదర్శనం చేసుకోవాటానికి వీలైంది. పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు శివాలయాలకు నిలయంగా ఉంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీకమాసం నెలరోజులు మహిళా మనోభావాలకు అనుగుణంగా దీపాల ఏర్పాటుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. ప్రత్యేకంగా రెండవ గోపురం వద్ద షెడ్డును ఏర్పాటు చేసారు.

అలాగే భక్తులకు సాంస్కృతిక కళావేదికను ఏర్పాటు చేసి కళాకారులకు ప్రోత్సహించుటకు వేదికను ఏర్పాటు చేసారు.

# 30న స్వర్ణముఖి హారతులకు విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రంలో జీవనది స్వర్ణముఖి నదిలో 2019 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ' హారతులకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఈ నెల 30న అమావాస్య రోజున నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ బాపిరెడ్డి సోమవారం వివరించారు.ఆలయ ఇఓ పలు మార్లు ఆలయ అర్చకులతో చర్చించిన మీదట తేదీ ఖరారు చేసినట్లు వివరించారు. అమావాస్య పర్వదినాన నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.సోమవారం జలవినాయకుని ఆలయం వద్ద ఘాట్‌లో పందిళ్ళు వేస్తున్నారు. అలాగే గతంలో ముందు గొడుగులు ఏర్పాటు చేసే వారు. ఈ సారి మార్పులు చేర్పులు చేసినట్లు ఇవో బాపిరెడ్డి తెలిపారు.

**ప్రతిష్టాత్మకంగా స్వర్ణమ్మ హారతులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ హారతులకు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు.ఈ నెల 30 శనివారం భారీ ఎత్తున నిర్వహించుటకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయం సారధ్యంలో ఈ నెల 30న స్వర్ణముఖి నదిలో హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటానికి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ వారి సహచరులు ప్రణాళికలు రూపొందించారన్నారు. స్వర్ణమ్మ హారతులు శ్రీకాళహస్తీశ్వ రాల యంలో ఓ స్వర్ణ అక్షరాలతో లిఖిం చదగినదని ఇఓ అభిప్రాయపడ్డారు. ఈ నెల 30న అమావాస్య రోజు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారన్నారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఈ నేపథ్యంలో విస్తృతస్థాయి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆలయానికి తమ అంచనాలకు మించి భక్తులు వస్తున్నారని వారికి సుదర్శనం, సత్వర దర్శనం కల్పించుటకు పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking-**"Mini Ratna"** Company)
Plot No. 681-690, Market Yard, Gultekdi, Pune 411037.
**Reg.Off.:** Pune. Ph.: **020-24264587**, E-mail : **rm.pune@indiaseeds.com**
**File No.Mktg.-3(37)/Outsource/NSC.-PNA/2024-25/** **Dated : 23.11.2024**

**NOTICE INVITING TENDER**

National Seeds Corporation Limited (A Govt. of India Undertaking), Pune invites online tender under two bid system for purchase of Groundnut-TAG-24 CS (Kernels) **2000.00 Qtls** good quality seed from Kharif-2024 fresh production on need basis from reputed Producer/Organizers/Govt. agencies/Co-operative societies and seed companies. The details of tender with terms and condition are available on **NSC website www.indiaseeds.com and https://indiaseeds.enivida.com**

**Regional Manager**

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंजिल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुड़गाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

**భారత ప్రభుత్వం**
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్
కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8,
సెక్టార్-5, IMT మనేసార్,
గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**

(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: **ROC/C-PACE/STK-2/248(2)/2024-25/1143** **తేది :- 16.10.2024**

**రిఫరెన్స్ :**

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కంపెనీలు (10) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | ఐటమ్ పని | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AB0869335 | U62099AP2023PTC113110 | గ్లోబల్‌క్ర్యూ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AB1433708 | U93190AP2023PTC112878 | తెలుగు ఫుడ్‌బాల్ లీగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AB0427410 | U70200AP2023PTC112320 | స్కోటూ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AB1446209 | U58203AP2023OPC111788 | షైఫ్పియేన్ గేమింగ్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AB0658457 | U52100AP2022PTC123542 | డెలిమెరి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AB1393050 | U72900AP2022PTC123138 | ఫ్రేమ్‌వైజ్ స్టూడియోస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AB0834351 | U72502AP2021PTC117820 | అత్యా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AB0754155 | U85100AP2016PTC104148 | ఆయుర్వేద మెడిసినల్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 9 | AB0754436 | U01100AP2016PTC104182 | డ్రై ల్యాండ్ హార్టీకల్చర్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AB0753637 | U15200AP2016PTC104149 | సంగాని డెయిరీ డ్రై ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపెనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.

4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

హరిహర సాహూ
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0518/2425

వార్త

మేధావులు తమ మేధను చదువుకోవటానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.

-హెచ్.డబ్ల్యు. బీచర్

# అసంపూర్తి! అసంతృప్తి!!

ప్రపంచ పర్యావరణ పరిరక్షణార్థం వర్ధమాన దేశాలకు సహకారం రీత్యా నిధుల పెంపు కార్యాచరణ ఒక అడుగు ముందుకు కదిలింది. పర్యావరణ నిధుల పెంపు, కాల వ్యవధి పొడిగింపు ప్రధాన లక్ష్యంగా అజర్‌బైజాన్ 'బాక్రూ పట్టణంలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన 'కాప్ 29 సదస్సు నిర్ణయాలు వెలువడ్డాయి. అభివృద్ధి చెందిన దేశాల నుంచి 300 మిలియన్ డాలర్ల నిధులను సమకూర్చేందుకు సమాయత్తమైంది. దీనిపై భారత్, సౌదీ అరేబియాతో పాటు నైజీరియా, బొలీవియా వంటి దేశాలు పలు అభ్యంతరాలను లేవనెత్తాయి. కేవలం ఆర్థిక విషయాలకే పరిమితమౌతుందన్న సదస్సులో సభ్యదేశాలు ఇతరత్రా అంశాలు కూడా లేవనెత్తారు. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న వాతావరణ సవాళ్లను, తీవ్రతను పర్యావరణ ప్యాకేజి ఏమాత్రం పరిష్కరించదని భారత్ అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ప్రధాన అజెండా అంశాలు పక్కకు జరుగుతాయనే భయపడ్డారు. కానీ తుది నిర్ణయం తీసుకోగలిగారు.

శిలాజ ఇంధనాలపై ఆధారపడకూడదని, బొగ్గు వినియోగాన్ని తగ్గించాలని మిథేన్ లాంటి కర్బన ఉద్గారాలను తగ్గించాలని సదస్సులో చర్చ జరిగింది.

తొలినాటి ఒప్పందం మేరకు వర్ధమాన దేశాలకు సంపన్నదేశాలు 2009లో 100 బిలియన్ డాలర్లు సమకూర్చేందుకు నిర్ణయం జరిగింది. ఆ విధంగా ఇంత వరకు నిధులు అందాయి. కాగా ఆ గడువు 2024తో తీరిపోతుంది. అందుకనే మళ్లీ నిధుల పెంపు గడువు అన్న అంశాలపై చర్చసాగింది. నిధుల పెంపు ఏకపక్షంగా జరిగిందన్న ఆరోపణలపై ప్రతిష్టంభన 'కాప్ 29 తీర్మానాలతో కాస్త చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం నాటికే సదస్సు పూర్తి కావాల్సి ఉండగా అనేక అంశాల మీద చర్చ కొనసాగి ఆదివారం నాడు ముగిసింది. కొత్తగా న్యూ కాంటిఫైడ్ ఆఫ్ క్లైయిమేట్ ఫైనాన్స్ (ఎన్ సిక్యూజి) పేరిట అభివృద్ధి చెందిన దేశాల నుంచి 600 బిలియన్ డాలర్‌లకోసం కేవలం 300 మిలియన్ డాలర్లపైనే నిర్ణయం జరిగింది. భారత్ ప్రతినిధి చందన రైనా ఈ నిర్ణయం ఏకపక్షమని శిలాజ ఇంధనాలు, గత నిర్ణయాల ప్రగతి వంటి అంశాలపై సమగ్ర చర్చ జరగకుండా నిర్ణయించడం సిబిడిఆర్, ఈక్విటీ సూత్రాలకు విరుద్ధమని చెప్పకనే చెప్పారు. ఈ నిర్ణయాలపై మరింత చర్చ అవసరమని అభిప్రాయపడ్డారు. తాజా ఒప్పందానికి దారి తీసిన పరిస్థితులపై విస్తృత చర్చ జరగాల్సి ఉండగా కొన్ని దేశాలకు కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

గ్లోబల్ వార్నింగ్ కారణంగా చిన్న ద్వీప దేశాలలో / వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. సముద్రాల ఆటుపోట్ల, ప్రకృతి విపత్తులను తట్టుకోవడం ఆయా దేశాలకు సాధ్యం కాని పని. అందుకే వర్ధమాన దేశాలకు అభివృద్ధి చెందిన దేశాల నిధులు అవసరమవుతున్నాయి. నిధుల కేటాయింపు, సమీకరణ విషయంలో 'కాప్ష్ సదస్సు నిర్ణయాలు రుచించక సదస్సును చిన్న ద్వీపద దేశాల సమాఖ్య ప్రతినిధులు బహిష్కరించారు. ఈ విషయంలో ఇక చర్చలకు తావు లేదన్న విషయం గ్రహించి వారు సభలోనుంచి నిరసనగా బయటకు వెళ్లిపోయారు. సుస్థిర భవిష్యత్తుకు వాతావరణ మార్పుల విషయంలో స్థిర నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ అంశాలను 'కాప్-29 డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పర్యాటకరంగం అభివృద్ధిలో సభ్యదేశాల మధ్య సహకారం ఉన్నట్లే పర్యావరణ పరిరక్షణలో కూడా పరస్పర అవసరాలను గుర్తించాలని 'కాప్ష్ సదస్సు హెచ్చరించింది.

మానవాభివృద్ధిపై పెట్టుబడుల ద్వారా ఇంధన సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది. అందుకే వర్ధమానదేశాల పర్యావరణ సమస్యలను పరిష్కరించేందుకు నిధుల అవసరం ఎక్కువగా ఉంటుంది.

80శాతం కర్బన్ ఉద్గారాలు తగ్గిస్తే వాతావరణ భూతాపాన్ని అదుపులో ఉంచవచ్చని కూడా సదస్సులో పలు దేశాలు అభిప్రాయపడ్డాయి. ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాల వైఖరి స్పష్టమవకపోవడం విశేషం.

ఇండియా స్టాండప్ ఆఫ్ గ్లోబల్ సౌత్ కోసం కొత్త కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ (ఎన్‌క్యూజి) ప్రవేశ పెట్టడం సభ్యులు ప్రశంసించారు. కొత్త ప్రమాణాలను నిర్ణయించడంలో సభ్యదేశాల పాత్రలను నిర్వచించే విధంగా ఈ సదస్సు జరిగినట్లు భావిస్తున్నారు. వర్ధమాన దేశాల కోసం వనరుల సమీకరణ 2035 నాటికి మరింత పెరగాలని నిర్ణయించింది. వర్ధమాన దేశాలకు తగు మొత్తంలో ఆర్థిక సహాయం అందించేందుకు అభివృద్ధి చెందిన దేశాలు ముందుకు రాకపోవడంపై పలు దేశాలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పర్యావరణ ప్యాకేజీని ప్రకటించే ముందు సభ్యుల సూచనలు తీసుకోవాల్సి ఉందని భారత్ తదితర దేశాలు అభిప్రాయపడ్డాయి.

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్గర్

విధిని, వాస్తవాన్ని మరచి దారి తప్పితే అధోగతి తప్పదు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## రియల్ మోసాలు

ప్రజలు తమ కష్టార్జితాన్ని రేపటిపై ఆశతో భూములపై పెట్టుబడి పెడుతున్నారు. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అటువంటి తరుణంలో నేడు చాలా రియల్ ఎస్టేట్ కంపెనీలు ప్రజల్ని మోసం చేస్తున్నారు. మొన్న ఒక రియల్ ఎస్టేట్ కంపెనీ దివాలా తీసింది. నిన్న ప్రముఖ కంపెనీ దివాలా తీసిన సంఘటన చూశాం. ఇలా పేద మధ్య తరగతి ప్రజలు నోరు కట్టుకుని దాచినడబ్బుని కొల్ల గొడుతున్నారు. సదురు రియల్‌వ్యాపారులు. అత్యాశకు పోయి అమ్మిన సైట్లను తిరిగి రిజిస్ట్రేషన్ల చేయడం. అసలు పని మొదలు పెట్టకుండా ప్రి బుకింగ్ అంటూ ప్రజల వద్ద డబ్బు వసూలు చేస్తున్నారు. ఇకపై ఇటువంటి వారిని గుర్తించి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలి. ఇటువంటి వ్యాపారాలకు సినీ నటులు కూడా దూరంగా ఉండాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పాదచారుల కష్టాలు

నగరంలో చాలా చోట్ల నడవడానికి ఫుట్‌పాత్‌లు అసౌకర్యంగా ఉంటున్నాయి. చిన్నపాటి వర్షానికే పొడుగుబండ రాళ్ల మధ్య నాసిరకం సిమెంట్ పైకి తేలిన కారణంగా పెచ్చులూడి నడకదారి అస్తవ్యస్తంగాఉంది. పాదచారులకు గాయలై ఆస్పత్రిపాలవుతుంటారు. మరికొన్ని ప్రదేశాలలో ఇటుక, సిమెంట్ కుంగిపోయి ఒడిదడుకులుగా ఉంటుంది. కావున సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించగలరు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## కంచెలతో సమస్య పరిష్కారం అవుతుందా?

మణిపూర్ మండిపోతున్న వేళ కేంద్రం అనుసరిస్తున్న మౌనవ్రత వైఖరి సహేతుకంగా లేదు. పైపెచ్చు మయన్మార్ తోను ,ఆగ్నేయాసియాతో ముఖద్వారంగా ఉన్న మణిపూర్‌లో ఆధిపత్య భావజాలలు కల్పించడం కేంద్రం అనుసరిస్తున్నా అలౌకికవైఖరి దేశానికి శ్రేయస్కరం కాదు. ఆధిపత్య మత భావనలకు చోటివ్వడం అంత మంచిది కూడా కాదు. మైదాన ప్రాంతం 89 శాతం ఉండే మణిపూర్‌లో మయితీలు సకల సౌకర్యాలను పొందుతూ కూడా తమకు గిరిజన హోదా కావాలని కోరడం, శాసన సభలో ఎక్కువ సంఖ్యను కలిగి ఉండి అన్ని తమకే కావాలి అని అడగడం ఆధిపత్య భావజాలనికి దారి తీస్తుంది.

-భారత అవినాష్, జనగామ

## జరభద్రం

నేడు మరింత ఆదాయం కోసం పార్ట్ టైం ఉద్యోగాల వైపు చూస్తున్నారు అనేకమంది. ముఖ్యంగాఇళ్లల్లో ఉండే గృహిణులు,సంబంధిత ప్రకటనలుఇచ్చినవారిని సంప్రదించగానే సైబర్ నేరగాళ్ల రంగంలోకి వచ్చేసి ఒక లింక్ పంపి వాటిపైన క్లిక్ చేసి వాటిలో మీ వివరాలు పొందుపరచమని చెబుతారు. నిజమేనని నమ్మితే ఇక అంతే సంగతులు. మీ అకౌంట్‌లోని డబ్బులు ఊడ్చేస్తారు. మరికొందరు ఉద్యోగం కోసం కొంత సొమ్ము చెల్లించమని అడుగుతారు. అలా ఒకటికి నాలుగుసార్లు డబ్బులు పంపిన తరువాత ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేస్తారు. కాబట్టి నిజమైన సంస్థల్ని గుర్తించి తెలివిగా ఆలోచనచేసి పొరపాటునకూడా ఎటువంటి లింక్‌లపైనా క్లిక్ చేయకూడదు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## కృత్రిమ వర్షం ఎప్పుడు ?

ఢిల్లీ మహానగరం గత కొన్నివారాలుగా వాయుకాలుష్య ద్వారా రాబోయే ముప్పుకు కృత్రిమ వర్షం ఒక మార్గం కావొచ్చు. గానీ వాటి అమలుకు ఏ ఇతర కారణాలు ఉన్న , ఆర్థిక ఆమోదానికి ఇంకా సమయం లేదు. ప్రాణాలు పోతేనే అత్యవసరం కాదు. అయితే పర్యావరణం మనందరి ద్వారా ఇలా మారింది. ఈ నగరమే కాదు ఇతర ముఖ్యనగరాల్లో పరిస్థితికి ముందు చర్యలు అవసరం. కార్పొరేషన్, పర్యావరణ శాఖలు యుద్ధ ప్రాతిపదకన వాటిని చేపట్టి ప్రతీ పౌరుని హెచ్చరించే స్థితిలో నిర్లక్ష్యాన్ని చట్టం ద్వారా కట్టుదిట్టం చేయాలి. ప్రకృతి మన జీవనం కోసం గానీ దాని వినియోగం మన బాధ్యతే.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## భారం పడుతుంది

కొత్త ప్రభుత్వం ఆస్తి పన్నుపై కొత్త నిర్ణయం తీసుకుంది. గతంలో ఆరు నెలలుకు యేడాదికి ఒకసారి చెల్లించే ఆస్తిపన్ను ఇకపై నెలనెలా కట్టాలని ప్రతిపాదించింది. కానీఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.వాటినికూడా పరిగణనలోకి తీసుకోవాలి. పేద, మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారం పడుతుంది. చిన్నాచితకా ఆదాయం వారికి ప్రతీనెలా పన్ను వెసులుబాటు కాదు. అదీకాక మళ్లీ ఈ పన్ను కట్టుటకు మీ సేవలను ఆశ్రయించాలి. దానికి కొంత రుసుము చెల్లించాలి. ప్రతినెలా బిల్లులు పంపడం, వసూలు చేయడం వల్ల సిబ్బందికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కావునా ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై పునరాలోచించాలి. 6నెలలకు ఒకసారి పన్నులు వసూలు చేయాలి.

-ఎన్.సుధీర్ గౌడ్, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# అమెరికా సబ్సిడీలతో పత్తిరైతుల సంక్షోభం!

**ప్రపంచ వాణిజ్య సంస్థలో ఆమోదానికి అనుగుణంగా అమెరికా వ్యవసాయ సబ్సిడీలను తగ్గించ కుండా మోసపూరితంగా పెద్దఎత్తున తన భూఎస్టేట్దారులకు సబ్సిడీలు ఇస్తున్నది. అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన దేశాలు మాత్రం అంగీకరించిన మేరకు సబ్సిడీలు తగ్గించాలని వత్తిడిచేస్తున్నది. భారతదేశం వ్యవసాయ సబ్సిడీల తగ్గించడం లేదని, మద్దతు ధరల సబ్సిడీలను కూడా ఇస్తున్నదని ఇది అంతర్జాతీయ వాణిజ్యసంస్థ నిర్ణయాలకు వ్యతిరేకమని వాదిస్తున్నది. అమెరికా సబ్సిడీల వల్ల మన దేశ రైతులు నష్టపోతున్నా, భారతప్రభుత్వం మాత్రం ఎటువంటి వ్యతిరేకత వ్యక్తం చేయలేదు. భారత పత్తిరైతాంగంతో పాటు అనేకదేశాల పత్తిరైతుల నష్టాలకు, సంక్షోభానికి అమెరికా పెద్దఎత్తున పత్తికి ఇస్తున్న సబ్సిడీలే కారణం.**

బొల్లిముంత సాంబశివరావు

ప్రపంచవ్యాప్తంగా 3,30,35 హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్నారు. వంద మిలియన్ల కుటుంబాలకు జీవనోపాధిగా ఉంది. 2030-31సంవత్సరం నాటికి ప్రపంచ పత్తి ఉత్పత్తి1413 మిలియన్ల బేల్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 2022-23లోపత్తివ్యాపారం 48.7 మిలియన్ల బేల్లకు చేరింది. ఇది 2031-32 సంవత్సరం నాటికి 53 మిలియన్ల బేల్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 230 మిలియన్ల మంది ఉపాధి పొందుతున్నారు. వెనుకబడిన దేశాల్లోని ఏడుశాతం కార్మికులు ఈరంగంలోనే పనిచేస్తున్నారు. ఈ రంగంలోని 75 దేశాల్లో 150 మిలియన్ల ఉద్యోగులను కలిగి ఉంది. పత్తిఉత్పత్తిలో భారతదేశం, చైనా, అమెరికా, బ్రెజిల్, పాకిస్థాన్ దేశాలు మొదటి ఐదుస్థానాల్లో ఉన్నాయి. పత్తిసాగులో భారతదేశం మొదటిస్థానంలో ఉంది. ప్రపంచ పత్తిసాగులో 37శాతం కలిగి ఉంది. తెల్లబంగారంగా పిలవబడిన పత్తి సేద్యం నేడు భారతదేశంతోపాటు అనేక వెనుకబడిన దేశాల్లో తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటూ ఉండటంతో, ఆదేశాల్లోని రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తిసేద్యం సమస్యగా మారుతున్నది. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలు, పత్తి రైతులకు అమెరికా ప్రభుత్వ పెద్ద ఎత్తున సబ్సిడీలేకారణం. అమెరికాలో 8,100 మంది పత్తి రైతులు ఉన్నారు. పత్తి రైతు సగటు పొలం విస్తీర్ణం 624 హెక్టార్లు. ప్రపంచ పత్తి ఉత్పత్తి, ఎగుమతుల్లో అమెరికా అగ్రస్థానంలోఉంది.2020లో ప్రపంచ పత్తి ఉత్పత్తిలో దాని వాటా 14.5 శాతంకాగా, 85శాతం ప్రపంచపత్తి ఎగుమతిలో 35శాతం అమెరికాదే. అమెరికా పత్తి ఉత్పత్తిదారులకు 1933 నుండి 18వ వ్యవసాయ చట్టం కింద అనేక పద్దతుల్లో ప్రభుత్వం నుంచి మద్దతు పొందుతూఉన్నారు. 1930, 1933 సంవత్సరాల్లో మహామాంద్యం సమయంలో పత్తి ధరలు తగ్గటం, రైతు ఆదాయం తగ్గటంతో సహాయం అందించేందుకు మొదటి వ్యవసాయ సర్దుబాటుచట్టం చేయబడింది. దీనిద్వారా రైతులకు మద్దతును అందించింది. అది మార్కెట్ రుణాలు, పంటనష్టం చెల్లింపులు, బీమా రాయితీలు, బడ్జెట్ కేటాయింపుల రూపంలో ఉంది. అమెరికా 1995-2020 మధ్యకాలంలో40కోట్ల, 10లక్షల డాలర్ల పత్తి సబ్సిడీలను రైతులకు (భూక్షేత్ర యజమానులకు) అందించింది. సబ్సిడీ పొందిన వారిలో 10శాతంగా ఉన్న పెద్ద భూక్షేత్ర యజమానులు, కార్పొరేషన్లు సబ్సిడీ మొత్తంలో 82శాతం పొందారు. పెద్ద వ్యవసాయ క్షేత్రాలైన టైలర్ఫామ్స్, బల్మోరల్ఫార్మింగ్పార్టనర్షిప్ వంటివి ప్రతిఒక్కటి 20 లక్షల డాలర్లపైగా సబ్సిడీలు పొందాయి. అమెరికాలోని ప్రతి పత్తిరైతు ఏటా 85 లక్షలరూపాయల సబ్సిడీ పొందుతున్నాడు.2014 వ్యవసాయ చట్టం ప్రకారం పత్తి రైతులకు భారీ బీమా రాయితీల ద్వారా భూక్షేత్ర యజమానులకు అమెరికా ప్రభుత్వం మద్దతు అందించింది. అంతర్జాతీయంగా పత్తిధరలు తగ్గుముఖం పట్టడం, ముఖ్యంగా 2016లో భూయజమానుల నుంచి వత్తిడి పెరగటంతో, పత్తి జిన్నింగ్కాస్టేర్ (సీజీసీఎస్) కార్యక్రమం ద్వారా విత్తన, పత్తిధర నష్టం కవరేజీ (పీఎల్సీ) మార్కెట్ సులభతర కార్యక్రమం వంటి అనేక మద్దతు చర్యలను పత్తిరైతులకు అందించింది. జిన్నింగ్కాస్ట్షేర్కింద, పత్తి జిన్నింగ్ ఖర్చులు తగ్గించటానికి అమెరికా ప్రభుత్వం పత్తి సాగుదార్లకు 3కోట్ల, 26లక్షల డాలర్లు అందించింది. కొవిడ్ సమయంలో ఆర్థిక అనిశ్చిత కారణంగా పత్తి రైతులకు ధరల హెచ్చుతగ్గుల నుండి అదనపు రక్షణ కల్పించింది. పత్తి రైతులకు అమెరికా ఇస్తున్న రాయితీల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో పత్తి ధరలు తగ్గుతున్నాయి. 1995లో పౌండ్ (0.45గ్రా ములు) పత్తిధర



0.981 డాలర్ల నుండి 0.48 అమెరికా డాలర్లకు తగ్గింది. 2020లో కూడా ఇదే పౌండ్కు 0.70 అమెరికా డాలర్లు మాత్రమే. ఇది 25సంవత్సరాల ధరకన్నా తక్కువ. భారతదేశంలో కోటి 29లక్షల, 57ఎకరాల్లో ఉన్న పత్తిసేద్యం ఉంటే 2023 నాటికి 127 లక్షలకు పడిపోయి, 2024 నాటికి 108 హెక్టార్లకు తగ్గింది. దేశంలో 90 లక్షల మంది పత్తిరైతులున్నారు.ఐదు కోట్లమంది ఉపాధి పొందుతున్నారు. సగటు సేద్యపు భూమి 1.2 హెక్టార్లు. పత్తిసాగులో ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉంది.సాగులోమొదటి స్థానంలో ఉన్నా, ప్రపంచ దిగుబడి మాత్రం చాలా వెనుకబడి ఉంది. ప్రపంచ దిగుబడి హెక్టార్కు 800 కిలోలు ఉండగా, భారత దేశంలో మాత్రం 480కిలోలు మాత్రమే. ఒకప్పుడు భారత దేశంలో తెల్లబంగారంగా పిలవబడిన పత్తిసేద్యం నేడుతీవ్ర సంక్షోభంలో ఉంది. సేద్యపు ఖర్చులు నిరంతరంపెరుగుతూ ఉండటం, నాణ్యమైన విత్తనాలు లభించక ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవటం, విదేశీ విత్తనాల వల్ల తెగుళ్ల పంటలకు నష్టం జరగటం, పంటకు న్యాయమైన ధర లభించకపోవటం, ప్రభుత్వ కొనుగోళ్ల సంస్థలు అలంకారప్రాయంగా మారటం, ప్రైవేట్ పారులు సిండికేట్‌గా మారి ధర తగ్గించటం, ఫలితంగా రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోవటం సంక్షోభ కారణంగా ఉంది. సంక్షోభంలో ఉన్నరైతాంగాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అమెరికాలో పత్తి సేద్యానికి లక్షల సబ్సిడీలు ఇస్తుంటే, భారత ప్రభుత్వం మాత్రం ఎఫ్‌సిఐ కొనుగోలు చేసిన పత్తివిక్రయించగా వచ్చిన నష్టం మొత్తాన్ని సబ్సిడీ చెబుతున్నది. ధరలు తగ్గినప్పుడు ఆ నష్టాన్నిఅమెరికా ప్రభుత్వం రైతులకు చెల్లిస్తే, భారత ప్రభుత్వం పత్తిని కూడా రైతుల నుండి కొనుగోలు చేయటం లేదు. భారత పాలకుల విధానాలవల్ల అంతర్జాతీయ మార్కెట్లో పత్తి విక్రయాల్లో పోటీపడలేక దేశంలో పత్తి నిల్వలు పేరుకుపోయాయి. వాణిజ్యంపై సాధారణ ఒప్పందం (గాట్) అనేది అనేక దేశాలమధ్య ఒకచట్ట బద్ధమైన ఒప్పందం. దీనిపై 1947న జెనీవాలో23 దేశాలు సంత కాలు చేశాయి. ఇది బడాపెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాల కోసం ఏర్పడింది. 1947-1993 వరకు ఎనిమిది రౌండ్ల వాణిజ్య చర్చలు నిర్వహించింది. ఉరుగ్వేలో 1986 నుండి చర్చలు కొనసాగి 1993న ముగిశాయి. ఈ చర్చల్లో అనేక ఒప్పందాలు జరిగాయి. 1994లో మొరాకోలోని మర్రకేష్లో అధికారికంగా వాటికి ఆమోదం జరిగింది. వాటిల్లో వ్యవసాయ ఒప్పందం కూడా ఒకటి. ఆమోదించిన ఒప్పందాల్లోభాగంగా 1995 ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పడింది. ఒప్పందాల అమలు దీని పర్యవేక్షణ కింద జరుగుతాయి. వ్యవసాయ ఒప్పందం ద్వారా అభివృద్ధిచెందిన దేశాలు 2000 సంవత్సరంలోపు సబ్సిడీలు ఎంతశాతం తగ్గించాలి, అభివృద్ధి చెందుతున్నదేశాలు 2004 ఎంత తగ్గించాలన్న నిర్ణయం జరిగింది.ఎక్కువ వెనకబడిన దేశాలు ఎలాంటి తగ్గింపులు చేయనవసరంలేదు. ప్రపంచవాణిజ్య ఒప్పందంలో వ్యవసాయ సబ్సిడీలు మూడురకాలు గ్రీన్బాక్స్, బ్లూబాక్స్, రెడ్బాక్సు. గ్రీన్బాక్స్ద్వారా ఇచ్చే సబ్సిడీలకు పరిమితిలేదు. ఇవి వ్యవసాయ సబ్సిడీలు, వాణిజ్యపరిమితికి లోబడి ఉండాలి. పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయానికి పెట్టుబడి రాయితీలు, రైతుశిక్షణాకార్యక్రమాలు, తెగుళ్ల,వ్యాధుల నియంత్రణ, ప్రకృతి వైపరీత్యాలు, పంటల బీమా వంటి వాటికి పరిమితి లేకుండా సబ్సిడీలు ఇవ్వవచ్చు. అమెరికా ఈగ్రీన్బాక్సు ద్వారాపైన పేర్కొన్న కార్యక్రమాల కోసమని పెద్దఎత్తున తన రైతులకు సబ్సిడీలు అందచేస్తున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థలో ఆమోదానికి అనుగుణంగా అమెరికా వ్యవసాయ సబ్సిడీలను తగ్గించకుండా మోసపూరితంగా పెద్దఎత్తున తన భూఎస్టేట్దారులకు సబ్సిడీలు ఇస్తున్నది. అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన దేశాలు మాత్రం అంగీకరించిన మేరకు సబ్సిడీలు తగ్గించాలని వత్తిడిచేస్తున్నది. భారతదేశం వ్యవసాయ సబ్సిడీల తగ్గించడం లేదని, మద్దతు ధరల సబ్సిడీలను కూడా ఇస్తున్నదని ఇది అంతర్జాతీయ వాణిజ్యసంస్థ నిర్ణయాలకు వ్యతిరేకమని వాదిస్తున్నది. అమెరికా సబ్సిడీల వల్ల మన దేశ రైతులు నష్టపోతున్నా, భారతప్రభుత్వం మాత్రంఎటువంటి వ్యతిరేకత వ్యక్తం చేయలేదు.భారత పత్తిరైతాంగంతో పాటు అనేకదేశాల పత్తిరైతుల నష్టాలకు, సంక్షోభానికి అమెరికా పెద్దఎత్తున పత్తికి ఇస్తున్న సబ్సిడీలే కారణం. ●

# వైద్యరంగంలో ఎఐ సాంకేతిక పరిజ్ఞానం!

బి.మధుపాళి

మానవాళికి వచ్చే ఏ రోగాన్ని అయిన కనిపెట్టడంలోఇక ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) దే ప్రదాన భూమిక, పాత్ర! ఈ మధ్యకాలంలో భారత వైద్యరంగంలో కృతిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ) సృష్టిస్తున్న ప్రభంజనం, విప్లవం అంతా ఇంతా కాదు. ఎందుకంటే భవిష్యత్‌లో వైద్యరంగం అంతా ఏఐ,మెషిన్ లెర్నింగ్, రోబో టెక్స్ పైనే ఆధారపడే పరిస్థితులు స్పష్టంగా మన కళ్లముందు కనపడుతున్నాయి. రోగ నిర్ధారణ, సర్జరీ, ఇతర చికిత్సల కోసం ఏఇ టూల్స్‌ను ఈపాటికే మన వైద్యులు వినియోగిస్తున్నారు అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు ఇక రోగుల రికార్డులు,ఎక్స్‌రే, సీటీ స్కాన్, రక్త పరీక్షలు, జన్యుక్రమ విశ్లేషణ వంటి అంశాల్లో వైద్యులు, సిబ్బందికి సహాయకారిగా పనిచేసే ఏఐ ఉపకరణాలెన్నో ఇప్పుడు మనకు అందుబాటులో వుంటున్నాయి. అదేమాదిరి ఇప్పుడు జెట్ స్పీడ్ వేగంతో కూడిన వీర ప్రతాపంతో ఎనలేని సమర్థతను చూపుతున్న ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానంవైద్యులు, సిబ్బందికి పని ఒత్తిడిని తగ్గించడంలో అత్యంత హితోధికమైన పాత్రను పోషిస్తున్నది అనే మాట ఎవ్వరూ కాదనలేని వాస్తవం. అంతేకాకుండా క్యాన్సర్, రెటినోపతి, ఊపిరితిత్తుల జబ్బులు, రక్తంలో ఇన్ఫెక్షన్, అరుదైన వ్యాధుల నిర్ధారణలో తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులు అన్ని కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ తమ శ్రమను తగ్గించుకోవడంతో పాటు, సర్జరీల్లో సైతం ఈ రోబోలను వినియోగించడం ఒక సాధారణ విషమారిపోవడం అనేది నిజంగా రోజు రోజుకు సైన్స్ రంగం కొత్త పుంతలు త్రొక్కుతున్నది అనే వాస్తవాన్నిమనకు బహిర్గతం చేస్తున్నది. ఇంకా చెప్పుకుంటూపోతే జాయింట్ రీప్లేస్‌మెంట్, ఎముకలకు సంబంధించిన ఇతర సర్జరీల్లో




రోబోటిక్ సర్జరీల వినియోగం వల్ల సర్జరీ అనంతరం కూడా రోగికి సహజసిద్ధమైన శరీర ఆకృతి, సర్జరీ సక్సెస్ రేట్ ఎక్కువగా ఉండటాన్ని బట్టి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం యావత్ మానవాళి ఆరోగ్యంగా జీవించడానికి,అమాంతం వారి ఆయుష్షును పెంచడానికి ఎలాంటి వెలకట్టలేని, అజారామమైన సేవలు అందిస్తుందో మనకు చాలా స్పష్టంగా విశదమవుతున్నది. పైగా ఇది మన కళ్లముందు సాక్షాత్కరిస్తున్న ఓ జగమెరిగిన సత్యం కూడా. అదే విధంగా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమా అని మానవాళికి జరుగుతున్న సర్జరీల్లో కచ్చితత్తం, తక్కువ కోతలు, రక్తస్రావం లేకపోవడంతోపాటు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం కూడా తక్కువగా ఉండటం,రోగులకు చేసే సాధారణ చికిత్సలతో పోలిస్తే చాలా త్వరగా వారు కోలుకుంటున్నారు. ఇంకా చెప్పాలంటే ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా వినియోగంలో ఉండటంలో చికిత్సలో కొంత ఎక్కువ ఖర్చు అవుతున్నపరిస్థితి మనకు అయా ఆసుపత్రులలో కనపడుతున్నది. ఏదిఏమైన రానున్నది అంతా ఏఐ సాంకేతిక పరిజ్ఞానమే అనే పచ్చి యదార్థాన్ని రోగుల విషయంలో అవి నిరూపిస్తున్నఊహకు కూడా అందని పలు అద్భుతమైన ఫలితాలను బట్టి మనకు ఏఐ ప్రాధాన్యత దాని సమర్థత ఏ పాటిదో ఉదాహరణలతో సహా మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఇప్పటికే విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాలలోని అనేక ఆసుపత్రుల్లో రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మిగతా చిన్న చితక నగరాలకు కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేసే సర్జరీలు అందుబాటులోకి తేగలిగితే ఆయా ప్రాణాంతకర వ్యాధులతో సతమతమయ్యే రోగులకు ఎంతో కొంత ఉపశమనం లభించడం తథ్యం.అన్నింటికి మించి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం మున్ముందు వైద్య రంగంలో మరిన్ని ఊహకు కూడా అందని సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలువడం తథ్యం అనే వాస్తవం మనకు బాగా హితబోధ అవుతున్నది. ●

# ఆత్మహాత్యలు వద్దు..ఆత్మస్థైర్యమే ఆయుధం

డాక్టర్. వై. సంజీవ కుమార్

రకరకాల విషయాలలో ఎదో ఒక కారణంతో ఆత్మహత్య చేసుకుంటున్నారు. పరీక్షలో ఫెయిల్ అయ్యామని, ఉద్యోగం పోయిందని, ఉద్యోగం రాలేదని సరిగా చదువలేక పోతున్నామని, ప్రేమలో విఫలమయ్యామని జీవితంలో ఏది సాధించలేకపోతున్నామని ఇలా ఒక్కటి ఏమిటి ఎన్నో ఎన్నెనో కారణాలు, ఎన్నో ఆలోచనలు, ఎన్నో సమస్యలు. ఆలోచన చిన్నదిగా ఉన్నప్పుడు ఎవరికీ వాళ్ళకి వాళ్లదే పెద్ద సమస్యనే, కాదనడానికి లేదు. కానీ అది ఎంతవరకు తీవ్ర మైనది అనేది ఆలోచించాల్సిన విషయం. పరీక్షలో ఫెయిల్ అయితే జీవితమే కోల్పోయినట్టు కాదు, మరోసారి కష్టపడి చదివి మళ్లీ పరీక్ష రాసి విజయం సాధించవచ్చు.చాలాసార్లు పరీక్షలు రాసి విఫలమైనవాళ్ల అత్యున్నత స్థాయికి చేరుకు న్నారు, మరి మీరు ఎందుకు భయపడుతున్నారు, ఎవ్వరో ఏమో అనుకుంటున్నారు అని ఆలోచించడం, అనుకోవడం మానేసి, నేను ఏంటో నిరూపిస్తాను అని కష్టపడిచదవండి, విజయం సాధించండి మిమల్ని ఎగతాళిగా చూసినవాళ్ళకి, చులకనగా మాట్లాడినవాళ్ళకి మీ విజయమే ఒక గుణపాఠం అయ్యేలా సాధించండి. అంతే కానీ చనిపోవడం పరిష్కారం కాదు, మిమల్ని కని పెంచినందుకు అల్లారుముద్దుగా ప్రేమను పంచి, మీరే సర్వస్వం అనుకొని మీకు కష్టం అనేది తెలియకుండా పెంచుకున్న తల్లిదండ్రులను అనాథలుగా మార్చకండి, వాళ్లను సమాజం ముందు తలదించుకునేలా నిర్ణయాలు తీసుకోకండి. మరికొందరు ప్రేమలో విఫలం అయ్యామని ఆత్మహత్యలు చేసుకుంటారు, ప్రేమ జీవితంలో ఒక భాగం మాత్రమే, ప్రేమనే జీవితం కాదు, జీవితమంటే మిమ్మల్ని మీరు ప్రయోజకులుగా మార్చుకోవడం, మిమ్మల్ని కనిపెంచిన తల్లిందండ్రులకు ధైర్యాన్ని ఇవ్వండి, వాళ్ల గర్వంగా తలెత్తుకొని బ్రతికేలా చేయడం, మీ స్నేహితులు, బంధువులు గర్వంగా నా బంధువు, నా స్నేహితులు అని చెప్పుకునేలా బ్రతకడం. ఎదుటివారు మీ ప్రేమను కాదన్నారు అంటే వదిలేయాలి. మిమ్మల్ని వదులుకునేందుకు వాళ్ల బాధపడేలా మంచి స్థాయిలో నిలబడేలా బ్రతుకు. జన్మకు సార్థకత లభిస్తుంది. మరికొందరు అనవసరమైన వాటికి అప్పులు చేసి దుబార ఖర్చులు చేసి అప్పులపాలు అవుతున్నారు,మరికొందరు బెట్టింగులకు బానిసలుగా మారి డబ్బులను పోగొట్టుకున్నారు. లోన్స్‌అప్స్ ద్వారా డబ్బులను తీసుకోని దుబార ఖర్చులు చేసినష్టపోతున్నారు, ఆడబ్బులు తీర్చలేక అప్పుల వారివేధింపులకు,లోన్స్‌యాప్స్



వాళ్ల వేధింపులకు అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు. ఒక్క క్షణం ఆలోచించండి డబ్బులు వేటికోసం తీసుకుంటున్నాము, వేటికోసం ఖర్చు చేస్తున్నాము అనేది. తెలిసో తెలియకనో తప్పులు జరగడం సహజం వాటికోసంప్రాణాలు తీసు కోవడం మూర్ఖత్వమే అవుతుంది. జరిగింది జరిగిపోయింది. వదిలేయండి, మారండి. మీ జీవితం మీకన్నా మీ కన్నవాళ్లకు చాలావిలువైనది,ఆవిలువైన ప్రాణాన్ని తీసుకునే హక్కు మీకు లేదు. మరికొందరు ఉద్యోగాలు పోతున్నాయి అని చనిపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్థికమాంద్యం వలన పెద్ద పెద్ద కంపెనీలు కూడా నష్టాల బారిన పడుతున్నాయి. మరికొన్ని దివాళ తీసిపోతున్నాయి. మరికొన్ని కంపెనీలు ముందు జాగ్రత చర్యలుగా కొందరిని తీసేసి వాళ్ల లాభ నష్టాలను చూసుకుంటున్నారు. మీ ఉద్యోగం పోవడం వలన కొంత ఇబ్బంది ఉండొచ్చు అంతమాత్రాన ఈ ఉద్యోగమే మీకు జీవితం కాదు. ఈ ఉద్యోగం కాకపోతే మరో ఉద్యోగం మీవద్ద ప్రతిభ ఉంటే ఎక్కడైనా ఉద్యోగం చేయగలరు. కాకపోతే జీతం తక్కువ కావొచ్చు. ఖర్చులను తగ్గించుకుంటే బ్రతకడం కష్టంకాదు. ఉద్యోగం కష్టం అనుకుంటే మీకు అవగాహన ఉండేచిన్న వ్యాపారాన్ని ప్రారంభించండి. మీరే మరొకొందరికి ఉద్యోగాలు ఇవ్వగలరు. క్షణికావేశంలో మీకు, మీరుగా నిర్ణయాలు తీసేసుకొని మరణిస్తే మీ తల్లి దండ్రుల బాధను ఎవరు తీర్చాలి, మీ పిల్లల భవిష్యతు ఏమిటి ?మిమల్ని నమ్ముకున్న వాళ్ళ పరిస్థితేమిటి? చావడానికి చేసే ఆలోచనను, బ్రతకడం కోసం ఆలోచించండి. కష్టం, నష్టం తాత్కాలితమే ధైర్యంగా బ్రతకండి, మిమల్ని నమ్మిన వాళ్లకి జీవితాంతం తోడుగా ఉండండి. మరికొందరి సమస్య ఉద్యోగం రాలేదు అని చనిపోవడం. ఉద్యోగం లేకపోతే బ్రతకాలేరా. మీ ముందు తరాలవాళ్ళు ఉద్యోగాలు చేసే మనల్ని పోషించారా, వాళ్ల కష్టంతో అవకాశం ఉన్న పనులను చేస్తూ మనల్ని చదివించి ప్రయోజకులుగాచేసారు. మరి మీరేం చేస్తున్నారు, ఏది సాధించలేం అని ఒక్కఉద్యోగమే జీవితం అనుకునేలా ఉంటూ జీవితాన్ని కోల్పోతూ మీ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్నారు. చదివిన చదువుకు ఉద్యోగం కావాలని చూడకు దొరిందిచిన్న పనైనా, పెద్ద పనైనా మొహమాటం పడకుండా నిజాయితీగా కష్టపడి బ్రతకాలి అనుకుంటే లక్ష మార్గాలు, తప్పించుకోవాలి అనుకుంటే నాకు ఉద్యోగం దొరకలేదు, నేను చేయలేను, చేతకాదు, ఈ మూడు మాటలు పక్కన పడేసి ఆలోచించు మీముందు అనేక మార్గాలు కనిపిస్తాయి. మార్పు మీనుంచే మొదలు కావాలి. మీ బ్రతుకు ఇతరులకు మార్గదర్శం అవ్వాలి, సమాజం చైతన్యవంతం అయ్యేలా బ్రతకండి. జీవితం ఒక అద్భుతం పరిపూర్ణంగా జీవించాలి. ●

# సంభాల్ అల్లర్లలో సమాజ్‌వాది ఎంపి

# 25 మంది అరెస్టు, 400 మందిపై కేసులు








**సంభాల్(యుపి), నవంబరు 25:** సంభాల్‌మసీదు సర్వేకు వెళ్లిన అధికారుల బృందంపై రాళ్లురువ్వడం ఆపై కాల్పులుజరిగిన ఘటనలో మొత్తం పోలీసులు ఇప్పటివరకూ 25 మందిని అరెస్టు చేసారు. సుమారు 400 మందిపై ఏడు కేసులు నమోదుచేసారు. వారిలో సమాజ్‌వాదిపార్టీ ఎంపి జియావుర్ రహమాన్ బార్క్ కూడా ఉన్నారు. ఆయన పార్టీ సన్నిహితుడు ఇక్బాల్ మహమూద్ సన్ నవాబ్ సుహైల్ ఇక్బాల్‌లు కూడా కేసులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో నిర్వహించ తలపెట్టిన సర్వే సందర్భంగా స్థానికులు పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ముఘల్ కాలం నాటి షామి జామా మసీదులో ఆదివారం ఉదయం సర్వే సందర్భంగా పెద్ద ఎత్తున ఘర్షణలు చెలరేగియా. ఇపుడు ఈ మసీదును దేవాలయం కూల్చి కట్టారన్న అభియోగాలతో కోర్టు సర్వేకు ఆదేశించింది. నిరసనకారులు కొన్ని వాహనాలను కూడా దగ్ధంచేసి పోలీసులపై రాళ్లురువ్వారు. ఈ సందర్భంగా పోలీసులు అల్లరిమూకను చెదరగొట్టేందుకు టియర్‌గ్యాస్‌ను కూడా ప్రయోగించారు. 20మందికిపైగా పోలీస్ సిబ్బంది గాయపడ్డారు. వీరిలో ఒక కానిస్టేబుల్ పరిస్థితి విషమంగా ఉంది. ఎస్‌పి కిషన్‌కుమార్ మాట్లాడుతూ నిరసనకారులను డ్రోన్‌ఫుటేజి ద్వారా గుర్తించినట్లు తెలిపారు. జాతీయ భద్రతాచట్టం పరిదిలో వీరిపై కేసులు నమోదు చేసామన్నారు. దీనిపై సమాజ్‌వాదిపార్టీ ఎంపి బార్క్ మాట్లాడుతూ ఈసంఘటనకు పూర్తిగా పోలీసులే బాధ్యులని ఆరోపించారు. తమపై దాడి కుట్రలో భాగమేనన్నారు. పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలని, ప్రైవేటు ఆయుధాలతో వచ్చి తమపై కాల్పులు జరిపారని, ప్రభుత్వ ఆయుధాలు కానే కావన్నారు. ఈకుట్రలో ముస్లింలను చేర్చారని వారిపైనే కాల్పులు జరిపి హతమార్చాలని చూసారన్నారు. ముస్లింలపై జరిగిన దాడి ప్రభుత్వదాడి అని సమాజ్‌వాదిపార్టీచీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. దాడి సంఘటన జరిగిన రోజున మా ఎంపి జియావుర్ రెహమాన్ ఆప్రాంతంలో లేనేలేరని అయినా కూడా ఆయనపై కేసు నమోదుచేసారని, మావద్ద అన్ని వీడియోలున్నాయని, ఇది కేవలం ప్రభుత్వం చేసిన దాడి మాత్రమేనని ఆరోపించారు. సంభాల్‌లో సమాజ్‌వాదిపార్టీకి ఉన్న పట్టును నిస్తేజ పరిచేందుకు ప్రభుత్వం ఈ కుట్రలుచేస్తోందని ఆరోపించారు. యుపిలోనికన్నౌజ్‌నుంచే ఎంపి అయిన యాదవ్ బిజెపిప్రభుత్వం ఒక వ్యూహాత్మకంగా కుట్రచేస్తోందనిఆరోపించారు. సంభాల్ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసారు. సోమవారం 12వ తరగతివరకూ ఉన్న స్కూళ్లన్నింటినీ మూసివేసారు. ఈ సంఘటనపై నడుస్తున్న కేసులో న్యాయవాది మాట్లాడుతూ 1529లో ముఘల్ చక్రవర్తి బాబర్ ఇక్కడ ఉన్నదేవాలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించినట్లు రికార్డులు చెపుతున్నాయని అన్నారు. చరిత్రాత్మక నిజాలనున దాచిపెడుతున్నారని, ప్రార్థనామందిరాల పవిత్రతను దెబ్బతీస్తున్నారని 1991లో ఆరాధనా మందిరాలచట్టం ప్రకారం వీటిపవిత్రతను కాపాడాలని ఉందన్నారు. న్యాయవాది విష్ణుశంకర్‌జైన్ మాట్లాడుతూ సర్వేబృందం ఈస్థలంలో సమగ్ర సర్వేచేసిందని, విడియో, ఫోటోలు కూడా తీసారని కోర్టుమార్గదర్శకాలను అనుసరించినట్లు చెప్పారు. నివేదిక ఈనెల 29వ తేదీకల్లా కోర్టుకు అందచేయడం జరుగుతుందన్నారు.

# షిండేసేన శాసనపభా పక్షనేతగా ఏక్‌నాథ్‌షిండే



**ముంబయి, నవంబరు 25:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తాజాగా షిండేసేన శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయానయరు. 57 మంది ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముంబయిలోని సబర్బన్‌లో ఒక హోటల్‌లో సమావేశం అయిన ఎమ్మెల్యేలంతా షిండేను తమ నేతగా ఎన్నుకున్నారు. అనూహ్య విజయానికి షిండే కృషి కీలకమని ప్రశంసిస్తూ ఒక తీర్మానం, ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షాలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు చెపుతూ మరో తీర్మానం ఆమోదించారు. మహాయుతి అలయన్స్‌పై మహారాష్ట్రప్రజలు ఎంతో నమ్మకం ఉంచి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మూడో తీర్మానం ఆమోదించారు. నియోజకవర్గాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంపై ముందు శ్రద్ధచూపించాలని ఇప్పటినుంచే నియోజకవర్గాలకు వెళ్లాలని షిండే ఎమ్మెల్యేలనుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. ఓటర్లపట్ల ఎంతో నిజాయితీగా ఉండాలని, ముంబయి చుట్టూ తిరగడం మానేసి నియోజకవర్గాల్లో కృషిచేయాలని ఆయన కోరారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని, మనకు భారీమెజార్టీ ఇచ్చిన వారిని మనం ఆదరించాలని ఆయన చెప్పారు. మహాయుతి ఇపుడు మరింత శక్తివంతంగా మారిందని, మిత్రులపై ఎవ్వరూ ఎలాంటి వ్యాఖ్యలు విమర్శలు చేయవద్దని అపోహలకు దారితీస్తుందని చెప్పారు. లడ్కిబహిన్ యోజన కింద మహిళలకు 2100 రూపాయలు తమ ప్రభుత్వం ఇస్తుందని ఇదే కూటమి విజయానికి దోహదం చేసిందన్నారు. నన్ను ఎన్నుకోవడంపట్ల సోదరీమణులందరికీ రుణపడి ఉన్నానన్నారు. మీకు హామీ ఇచ్చినట్లే రూ.2100 అందరికీ ఇస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రభుత్వమని మహారాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని షిండే చెప్పారు.

# మహారాష్ట్ర పిసిసీచీఫ్ నానాపాటోల్ రాజీనామా

## కాంగ్రెస్ ఓటమికి నైతికబాధ్యతగా వైదొలగుతున్నట్లు ప్రకటన



**ముంబయి, నవంబరు 25:** మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్ పిసిసి చీఫ్ పదవినుంచి వైదొలిగారు. మహావికాస్ అగాఢి ఇటీవల జరిగిన అసెంబ్లీఎన్నికల్లో ఘోరంగా దెబ్బతినడం దీనికితోడు కాంగ్రెస్ పార్టీకి సైతం విఘాతం కలగడంతో ఈ ఓటమికి నైతిక బాధ్యతవహిస్తూ వైదొలుగుతున్నట్లుప్రకటించారు. నానాపాటోల్‌కూడా తన నియోజకవర్గం సకోలి నుంచి అతితక్కువ మెజార్టీ అంటే 208 ఓట్ల తేడాతో గెలిచారు. 2021లో పాటోల్ మహారాష్ట్రచీఫ్‌గా బాధ్యతలుచేపట్టారు. ఆనాడు బాలాసాహెబ్ తోరట్‌నుంచి పిసిసి చీఫ్ పదవిని చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు చూపించిన కాంగ్రెస్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం చతికిలపడింది. మొత్తం 17 స్థానాల్లో పోటీచేస్తే 13 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. ఎంవిఎ మిత్రులందరికంటే ఎక్కువ సీట్లు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సీట్ల పెంపకం కుదరకపోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీ దెబ్బతిన్నదని పాటోల్ చెపుతున్నారు. శివసేనథాకరే, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీలమధ్య సీట్ల పంపకంలో తేడాలే పార్టీ ఓటమికి కారణమయిందని కాంగ్రెస్‌నేతల వాదనగా ఉంది. టీమ్‌థాకరే అయితే పాటోల్ సీట్ల పంపకాల్లో జోక్యంచేసుకోవడాన్ని సుతారము ఇష్టపడలేదు. ఎన్నికల ఫలితాలకు రెండురోజుల ముందుకూడా పాటోల్ ఎంవిఎ ప్రభుత్వం వస్తుందని కాంగ్రెస్ ఆధ్వర్యంలోనేనడుస్తుందని చెపుతూ వచ్చారు. ఈ వ్యాఖ్యలు శివసేన థాకరే నేత సంజయ్‌రౌత్ ఎంతమాత్రం అంగీకరించలేదు. బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతి ఈసారి ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. 235 స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఎంవిఎ సుదూరంగా నిలిచింది. కేవలం 49 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది.

# మందుపాతరల వినియోగాన్ని నిలిపివేయండి

## ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్



**కాంబోడియా, నవంబరు 25:** అనేక దేశాల్లో మందుపాతరల ఉత్పత్తి, వినియోగం పెరుగుతుండడంపై ఐక్యరాజ్య సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. యాంటీపర్సనల్ ల్యాండ్‌మైన్స్ ఉత్పత్తిని, వినియోగాన్ని నిలిపివేయాలని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్, పోప్ ఫ్రాన్సిస్ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. కాంబోడియాలో ఏర్పాటు చేసిన ఓ సదస్సులో గుటెరస్ మాట్లాడుతూ ఒట్టావా ఒప్పందం అమలు చేయని కొన్ని దేశాలు వాటి వినియోగాన్ని పునరుద్ధరించుకోవడం వల్ల ముప్పు మరింత పెరుగుతోందన్నారు. రష్యా, మయన్మార్, ఇరాన్, ఉత్తర కొరియా దేశాల్లో మందుపాతరల వినియోగం ఇంకా కొనసాగుతోంది. వీటితోపాటు కాంబోడియా, భారత్, మయన్మార్, పాకిస్థాన్, గాజాలోనూ వీటిని వినియోగిస్తున్నారు. మందుపాతర కారణంగా గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 5,757మంది మృతి చెందడం లేదా గాయపడినట్లు 'లాండ్‌మైన్ మానిటర్' నివేదిక వెల్లడించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలోనూ వీటి వినియోగం భారీగా కనిపిస్తోంది. ఉక్రె యిన్‌లో పుతిన్ సైన్యం వీటిని భారీగా వినియోగిస్తుండగా ఇటీవల ఉక్రెయిన్‌కు యాంటీపర్సనల్ ల్యాండ్‌మైన్స్‌ను ఇవ్వాలని అమెరికా కూడా నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ల్యాండ్‌మైన్స్ వాడకంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఐరాస చీఫ్ గుటెరస్.. వీటి ద్వారా పౌరులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందన్నారు. ఘర్షణలు ముగిసినప్పటికీ ఈ ఆయుధాల ముప్పు తర్వాతి తరాలను భయాందోళనలకు గురి చేస్తాయన్నారు.

# భీకరంగా మారిన ఉక్రెయిన్ యుద్ధం..

## వందల కొద్దీ గ్లైడ్ బాంబులు ప్రయోగిస్తున్న రష్యా

**కీవ్, నవంబరు 25:** రష్యా తమపై వందలకొద్దీ గ్లైడ్ బాంబులను ప్రయోగిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ వెల్లడించారు. గత వారం 800 కెఎబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువున్న బాంబులతో దాడులు చేసినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌కు మెరుగైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఇండిపెండెంట్ పత్రిక కథనంలో పేర్కొంది. 'ఉక్రెయిన్ కొత్త ఆయుధాల పరీక్షా కేంద్రం కాదు. కానీ, రష్యా మాత్రం మా ప్రజలను చంపడం కొనసాగిస్తోంది. భయభ్రాంతులను సృష్టించడంతోపాటు బలహీనపరుస్తోంది' అని జెలన్‌స్కీ పేర్కొన్నారు. గతవారం రష్యా ఒరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణితోపాటు ఖండాంతర క్షిపణితో కూడా ఉక్రెయిన్ నగరాలపై దాడులు చేసింది. దీంతో యుద్ధం మరింత తీవ్రమైంది.



**రష్యాపై విరుచుపడిన స్ట్రామ్ షాడోలు:** కొన్నాళ్ల క్రితం బ్రిటన్ అందించిన స్ట్రామ్ షాడో క్షిపణులతో ఉక్రెయిన్ దళాలు రష్యాపై దాడులు చేశాయి. విమానం నుంచి దాదాపు 12 క్షిపణులు ప్రయోగించడంతో 500 మంది ఉత్తర కొరియా సైనికులు చనిపోయినట్లు డెయిలీ మెయిల్ కథనంలో పేర్కొంది. దీంతోపాటు ఒక లెఫ్టినెంట్ జనరల్ స్థాయి అధికారితో సహా 18 మంది రష్యా ఆఫీసర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై మాస్కో నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఉత్తర కొరియాకు చెందిన ఓ జనరల్ కూడా గాయపడినట్లు తెలుస్తోంది. రష్యా లోపలి భూభాగాలను లక్ష్యంగా చేసుకొని ఈ క్షిపణులను ప్రయోగించడం ఇదే తొలిసారి. మరియినో అనే ప్రాంతంలో ఈ దాడది జరిగింది. అమెరికాకు చెందిన గ్లోబల్ డిఫెన్స్ కార్పొరేషన్ కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. ప్రస్తుతం 10,000 మంది ఉత్తర కొరియా సైనికులు రష్యాలో పోరాడుతున్న విషయం తెలిసిందే.

# రోప్‌వే ప్రాజెక్టుతో మాకు ఉపాధికరవు


## వైష్ణోదేవి మందిర ప్రాంతంలో ఆందోళనలు



**కాట్రా, నవంబరు 25:** వైష్ణోదేవి మందిరానికి వెళ్లే రోప్‌వే ప్రాజెక్టు స్థానికుల్లో తీవ్ర ఆందోళనలు రేకెత్తించింది. చిన్నపాటి షాప్ కీపర్లు, గుర్రపు సవారీలు, కార్మికులు, స్థానిక వర్తకులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జమ్ములోని కాట్రా బేస్ క్యాంప్‌లో ఈ నిరసన ప్రదర్శననిర్వహించారు. జమ్ముకాశ్మీర్‌లోని రైసీ జిల్లాలో జరిగిన ఈనిరసన ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో అనేకమంది గాయాలపాలయ్యారు. శ్రీమాతావైష్ణోదేవిబోర్డు 250 కోట్లతో ప్యాసింజర్ రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీకారంచుట్టింది. తారాకోటే మార్గ్‌నుంచి సంజిచాట్‌కు ఈ రోప్‌వే నిర్మించనున్నది. 2.4కిలోమీటర్ల రోప్‌వే సాయంతో కేవలం ఆరునిమిషాల్లోనే మందిరానికి చేరుకునే అవకాశం కలుగుతోంది. దీనివల్ల యాత్రీకులకు మేలుజరుగుతున్నది. ప్రత్యేకించి వయోవృద్ధులకు ఎంతో మేలు చేస్తుందని చెపుతుంటే స్థానికులు మాత్రం ఈప్రాజెక్టువల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని వాదిస్తున్నారు. వందలాదిమంది షాప్‌కీపర్లు, పోర్టర్లు, పోనీ సర్వీస్‌రైడర్లు ఈ బైఠాయింపు నిరసనలో పాల్గొన్నారు. భారత్‌మాతాకి జై అంటూ తమ నిరసనను తెలియజేసారు. ఈప్రాజెక్టు సాంప్రదాయంగా వస్తున్న రూట్‌ను బైపాస్‌చేస్తుందని దీనివల్ల తమకు ఉపాధి కరవవుతుందని చెపుతున్నారు. షాప్‌కీపర్ల సంఘం అధ్యక్షుడు ప్రభాత్ సింగ్ మాట్లాడుతూ ఈ రోప్‌వే ప్రాజెక్టును మేం ఆమోదించబోమని, అమలు కానీయబోమని స్పష్టంచేసారు. మూడేళ్లుగా ఈప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సిఆర్‌పిఎఫ్ వాహనాన్ని కూడా నిరసనకారులు అడ్డగించారు. కాట్రాలోని ప్రధాన బస్‌స్టాప్‌ను కూడా నిలిపివేసారు. ఇక్కడినుంచే వైష్ణోదేవి మందిరానికి వెళ్లాల్సి ఉంటుంది. ఏటా 80 లక్షలమందికిపైగా యాత్రీకులు వైష్ణోదేవి మందిరానికి వస్తుంటారు. ఈనెల 22వ తేదీనుంచే ఈసంఘాలు 72 గంటల బంద్‌కు పిలుపుపిచ్చాయి. మరోరోజు పొడిగించాయి. ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేయాలని, ఆర్థికనష్టాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేసారు. ఇప్పటివరకూ 13 కిలోమీటర్ల ట్రెక్కింగ్ రూటులో మందిరానికి వెళ్లాల్సి వచ్చేది. ఇపుడు ఈ రోప్‌వే సాయంతో కేవలం ఏడు నిమిషాల్లోనే మందిరప్రాంతానికి చేరుకునే వీలు కలుగుతున్నది.

# ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి పక్షపాత ధోరణి తగదు


## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**లక్నో, నవంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్ధనా మందిరంలో సర్వే నిర్వహిస్తుండగా హింస చెలరేగింది. ఈ ఘర్షణలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ స్పందించారు. అధికారంలో ఉన్న బిజెపిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సంభాల్‌లో జరిగిన హింసాత్మక ఘటనపై విచారణ వ్యక్తం చేస్తున్నా. బిజెపి ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రజలు అధికారం ఇచ్చింది చీలికలు సృష్టించడానికేనా? దేశ ప్రయోజనాలను మరిచి, మతాలు, వర్గాల మధ్య ఆ పార్టీ చిచ్చుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి చూపడం ఆందోళనకరం. దయచేసి ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అన్ని పార్టీల సలహాలు తీసుకోకుండా పాలనా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇది ప్రస్తుత పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. ప్రజల మరణాలకు దారి తీసింది. ఈ ఘటనపై బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని రాహుల్ డిమాండ్ చేశారు. కుల, మత ద్వేషాలు లేకుండా భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని రాజ్యాంగం చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కాగా జిల్లా కేంద్రం సంభాల్‌లో ఓ ప్రార్థనా మందిరాన్ని సర్వే చేయాలంటూ కోర్టు ఆదేశించింది. ఈ సర్వే కొనసాగుతున్న సమయంలో అల్లర్లు చెలరేగాయి. స్థానికులు పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. అక్కడ జరిగిన ఘర్షణల్లో ముగ్గురు యువకులు మృతిచెందగా, మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తాజాగా స్పందించిన రాహుల్ గాంధీ బిజెపిపై నిప్పులు చెరిగారు.

# సామ్యవాద,లౌకిక పదాలు తొలగించలేం

## రాజ్యాంగపీఠిక పిటిషన్ల విచారణపై సుప్రీం తీర్పు




**న్యూఢిల్లీ,నవంబరు 25:** రాజ్యాంగప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలయిన పిటిషన్లను కొట్టివేసింది. సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం తీర్పు చెప్పింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాల్‌చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పదాలను తొలగించాలని కోరుతూ బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి తదితరులు ఈ పిటిషన్లు వేసారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చ జరగలేదని వారు వాదించారు. అత్యవసర పరిస్థితి సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. ఈపిటిషన్లపై వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబరు 22న తీర్పు రిజర్వుచేసి తాజాగా ఆపిటిషన్లను కొట్టి వేసింది. ఈపదాలకు వివిధ వివరణలున్నాయని వేరువేరుగా అన్వయించుకుం టున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. సోషలిజం అంటే అందరికీ సమాన అవకాశాలు ఉండాలని సమానత్వం అనే అంశాన్ని ప్రతిబింబిస్తుందని పిటిషనర్లు మరో విధంగాచూడకూడదని అప్పుడు వేరే అర్థం కూడా స్ఫురిస్తుందని అన్నారు. ఇక సెక్యూలర్ పదం కూడా ఇపుడు అం తేనని సుప్రీం ధర్మాసనంవ్యాఖ్యలు చేసింది. 1976 ఇందిరాగాంధీ ప్రభు త్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యంగ పీఠికలో సెక్యూలరిస్టు సోష లిస్టు సమగ్రత పదాలను చేర్చారు. అయితే రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోష లిస్టు అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాల్ చేస్తూ పిటిషనర్లు సుబ్ర హ్మణ్యస్వామి, విష్ణుశం కర్‌జైన్, బలరాం సింగ్, అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్‌లు సర్వో న్నత న్యాయస్థానంలో సవాల్ చేసారు. రెండు పదాలను తొలగించాలని కోరారు.

1975 నుంచి 1977 మధ్య అత్యవసర సమయంలో జరిగిన సవరణ చట్టబద్ధతను వారు ప్రశ్నిం చారు. పిటిషన్లపై వాదనలు విన్న న్యాయ స్థానం ఈ పిటిషన్లను తోసిపుచ్చుతూ తీర్పు నిచ్చింది.




# షిండేశివసేనలో చేరిన కాంగ్రెస్ రెబల్

**ముంబయి, నవంబరు 25:** అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన కాంగ్రెస్ రెబెల్ మనోజ్‌షిండే ఎన్నికలు ముగిసిన వెంటనే శివసేన గూటికి చేరారు. షిండేచేతిలో ఓడిపోయిన మనోజ్‌షిండే ఇపుడు ఆయన సమక్షంలోనే శివసేన తీర్థం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏక్‌నాథ్‌షిండే కోప్రీ పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానంనుంచి షిండేవర్గం సేన అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే ఆస్థానంనుంచి మనోజ్‌షిండే కాంగ్రెస్ టికెట్ ఆశించారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు. దాంతో ఆయన స్వతంత్రునిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఆయనతో నామినేషన్ ఉపసంహరింపచేసేందుకు కృషిచేసినా వినలేదు. దాంతో పార్టీ ఆయన్ను ఆరేళ్ల పాటు సస్పెండ్ చేసింది. ఇక ఎన్నికల్లో ఆ నియోజకవర్గంనుంచి సీఎంఏక్‌నాథ్‌షిండే ఘన విజయం సాధించారు.

# వాయుకాలుష్యం తగ్గేవరకూ నిబంధనలు సడలించలేం

## ఢిల్లీ పరిస్థితిపై సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశరాజధాని ఢిల్లీతోపాటు ఎన్సీఆర్‌పరిధిలో కాలుష్యం కట్టడికి అమలు చేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్‌ప్లాన్-4 ఆంక్షలను సడలించలేమని సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది. గాలినాణ్యత మెరుగుపడేవరకూ ఆదేశాలు సడలించలేమని సుప్రీం స్పష్టంచేసింది. యాక్షన్‌ప్లాన్-4 అమలుతో నిర్మాణరంగంలో కార్మికులు పనులుకోల్పోయారని, ఈక్రమంలో వారికి ఊరట కలిగించేందుకు సెస్‌ను ఉపయోగించాలని, ఎన్సీఆర్‌పరిధిలోని రాష్ట్రాలకు సూచించింది. చాలామంది విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందడంలేదని, ఆన్‌లైన్ విద్యలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విద్యాసంస్థలను పునఃప్రారంభించే అంశాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని సుప్రీం బెంచ్ ఆదేశించింది. కమిషన్ ఫర్ ఎయిర్‌క్వాలిటీమేనేజ్‌మెంట్ తక్షణ కార్యాచరణప్రారంభించాలని సూచించింది. ఢిల్లీలో వాయునాణ్యత స్వలనపంగా మెరుగుపడింది. అయితే చాలాప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగా నమోదవుతున్నది. కాలుష్యం నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని 12వ తరగతి వరకూ అన్ని పాఠశాలలను మూసివేసారు. ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కాలుష్యానికి పొగమంచుకూడా తోడుకావడంతో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.



ఈ క్రమంలో జనం శ్వాస తీసుకోడానికి సైతం ఇబ్బందిపడుతున్నారు. కాలుష్యనేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితేకాని బయటకు రావద్దని ఆదేశించారు. ఢిల్లీ పర్యావరణ అధికారులుసైతం మార్గదర్శకాలు జారీచేసారు. గ్లోవ్స్, మాస్కులు తప్పనిసరి అని ఆదేశించారు. ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీ ఉండాలని, బయటిప్రాంత కాలం చెల్లిన వాహనాలను అనుమతించవద్దని, భారత్-6 వాహనాలు మినహా మరే ఇతర వాహనాలు వద్దని అధికారులు హుకుం జారీచేయడంతో సరిహద్దుల్లో భద్రత పటిష్టంచేసారు. అదేవిధంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో కూడా ప్రజలను ఈ మంచుప్రభావం చలిపులి వణికిస్తోంది. గురుగ్రామ్‌లో కూడా ఇప్పటికే 12వ తరగతివరకూ క్లాసులను నిలిపివేసారు. అదేవిధంగా నోయిడా ప్రాంతంలో కూడా ఇదేపరిస్థితి నెలకొంది. యుపిసరిహద్దుల్లో ఉన ఘజియాబాద్‌ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి ఉందని ఢిల్లీసరిహద్దులను మాత్రం పటిష్టంగా ఉంచాలని అధికారులతోపాటు సుప్రీంకోర్టుసైతం మార్గదర్శకాలు జారీచేసింది. అయినా కూడా ప్రతికూల వాతావరణపరిస్థితులు నెలకొంటుండటంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

# పెళ్లికొడుకు మెడలోని కరెన్సీదండతో ట్రక్‌డ్రైవర్ మాయం

## వెంబడించి మరీ దండను తెచ్చుకున్న వరుడు



**మీరట్, నవంబరు 25:** రాష్ట్రంలోని మీరట్‌లో మరికొద్దిసేపట్లో పెళ్లి జరుగుతుందనగా ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. వరుడు ఎంతో ఉత్సాహంగా గుర్రంపై ఊరేగింపుగా వేదిక వద్దకు బయలుదేరాడు. మెడలో కరెన్సీ దండలతో డప్పువాయిద్యాలు, డాన్సుల మధ్య ఎంతో ఉత్సాహంగా వెళుతున్న క్రమంలో ఊహించని అనుభవం ఎదురయింది. అటుగా వెళుతున్న ఒక మినీ ట్రక్కుడ్రైవర్ వరుడి మెడలోని కరెన్సీ మాలను లాక్కెళ్లిపోయాడు. ఈ ఘటనమీరట్‌లో చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తం అయిన వరుడు పెళ్లిమండపానికి బదులు మాలకోసం ఆట్రక్‌డ్రైవర్ వెంట పరిగెత్తాడు. గుర్రం దిగి బైక్ ఎక్కాడు. హైవే వెంబడి ట్రక్‌ను వెంబడించాడు. సినిమా స్టైల్‌లో ట్రక్‌పైకి ఎక్కి క్యాబిన్‌లోకి దూరాడు. తన డబ్బుల దండను డ్రైవర్‌నుంచి లాక్కున్నాడు. అనంతరం వాహనం ఆపి సదరు డ్రైవర్‌ను చితక్కొట్టాడు. ఇంతలో వరుడి బంధువులు కూడా అక్కడికి చేరుకుని అంతా కలిసిట్రక్‌డ్రైవర్‌కు దేహశుద్ధి చేసారు. ఈ సంఘటన పూర్తి వివరాలతో వైరల్ ఇపుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది.

## కలెక్టరేట్లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త**

సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కావలి , బుడంగుంట పంచాయతీకి సంబంధించి వెంగయ్యశెట్టి బాలయ్య ,అనే వ్యక్తి నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలో పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కావలి బుడంగుంటలో కొందరు నేతలు అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపణ చేసారు. మారుమూడి కృష్ణమూర్తి, హరిబాబు, వీఆర్ఏలు భాస్కర్, వెంకయ్యలు తీవ్ర వేధింపులకి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2007లో తనకి ఇళ్ల స్థలం పట్టా ఇవ్వగా, ఇళ్లు నిర్మించుకుంటే తమదంటున్నారంటూ అయిదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం చేయడం లేదని, ఎక్కడైనా తమ న్యాయం జరుగుతుందని కలెక్టర్ కార్యాలయంలో పెట్రోల్ పోసుకొని ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడే ఉన్న ఒకటో పట్టణం పోలీసులు జోక్యం చేసుకొని అతనిని హుటాహుటిగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మరణంలోనూ కలిసే ప్రయాణం
### భర్త అనారోగ్యంతో దంపతుల బలవన్మరణం

**పుంగనూరు రూరల్,నవంబరు 25 ప్రభాతవార్త :**

బతికున్నంతకాలం దంపతులుగా జీవించడమే కాదు. మరణంలో కూడా కలిసే ప్రయాణం చేద్దామని దంపతులిద్దరు ఐక్యంగా బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇంతకాలం తనకు అండగా ఉన్న భర్తకు రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ వంటి ఖరీదైన వైద్యం చేయించుకోలేక భార్యాభర్తలిద్దరూ ఉరివేసుకుని మరణించిన హృదయవిదారక సంఘటన పుంగనూరు మండలంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కొంతకాలం బెంగళూరులో టైలరింగ్‌చేసి మండలంలోని మేలుందొడ్డిలో భార్యాభర్తలు నీలమ్మ,శ్రీనివాసులు స్థిరపడ్డారు. గ్రామంలో కూడా టైలరింగ్ చేస్తూ జీవించేవారు. అయితే,ఇటీవల శ్రీనివాసులుకు అనారోగ్యం మొదలైంది. రెండు కిడ్నీలు చెడిపోయాయి. డయాలసిస్‌చేసుకోవాలని వైద్యులు సూచించారు. అయితే,ఈదారుణ కష్టాన్ని తను పడలేనని శ్రీనివాసులు నీలమ్మకు చెప్పగా ఇద్దరూ ఒకేసారి మృతిచెందాలని నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. గ్రామం నుంచి బైరేబండకు వెళ్ళే దారిలో చెట్టుకు ఉరివేసుకుని వీరు మరణించారు. ఈవిషాద సంఘటన ప్రజలను కలచివేసింది. పోలీసులు పంచనామా నిర్వహించి దర్యాప్తు చేపట్టారు.



కలెక్టర్ డా జి లక్ష్మిషా దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## ఇంద్రకీలాద్రిలో ఆలయస్వీపర్ల నిజాయితీకి ప్రశంసలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 25, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారికి హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఈనెల 27వ తేదీ లెక్కిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. – స్వీపర్ల నిజాయితీకి ప్రశంసలు: దుర్గమ్మ ను దర్శించుకోడానికి హైదరబాద్‌నుండి వచ్చిన జి పూజిత సాయి తన రు.2లక్షల విలువైన బ్రాస్లెట్‌ను సోమవారం జారవిడుచుకోవడం జరిగింది. ఆబ్రాస్లెట్ దుర్గమ్మ ఆలయంలో స్వీపర్లుగా పనిచేసే డి దుర్గాదేవి, డి మంగతాయారు లకు దొరికింది. దానిని ఆయా భక్తులకు ఆలయ డిప్యూటి ఇఓ ద్వారా తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా స్వీపర్లకు దుర్గమ్మవారి పసాదాన్ని అందించారు.

– వేదోక్తంగా కార్తీకమాస పూజలు: దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సోమవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30 గంటల నుం డి సా యంత్రం 7 వరకు సహస్ర లిం గార్చ న, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కా ం ్ క పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను కార్తీకమాసం సోమవారం సందర ్భంగా నిర్వహించారు. ఈ బిల్వార్చనను 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

– దుర్గమ్మ సేవలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్: దుర్గమ్మను సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా నూతన కలెక్టర్ డా జి లక్ష్మిషా సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.


– ఈనెల 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం: దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

– ఆకట్టుకున్న హరికథాగానం: దుర్గమ్మ వారికి సోమవారం గుడిపాటి జయరామ సుధాకర్ అందించిన భక్త మార్కండేయ హరికథాగానం ఆకట్టుకుంది. ఆయనకు డిప్యూటి ఇఓ దుర్గమ్మ చిత్రపటం, ప్రశంసాపత్రం, ప్రసాదం అందించారు.

# తిరుమల సమాచారం

## వచ్చే జనవరిలోనూ పదిరోజుల వైకుంఠద్వార దర్శనమే

### – భక్తులకు సౌకర్యాలు, దర్శనాలపై అదనపు ఇఒ వెంకయ్య సమీక్ష



**తిరుమల,నవంబర్ 25ప్రభాత˜వార్తప్రతి నిధి:** ధనుర్మాసంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మోక్ష మార్గం వైకుంఠద్వార దర్శనం తిరుమల శ్రీవారి ఆలయంలో 2025 జనవరి లోనూ పదిరోజులు పాటు తెరచి వుంచాలని టిటిడి అధికారులు నిర యించారు. ఇందుకు అవసరమైన ఏర్పా ట్లు, భక్తులకు దర్శనాలు, సౌకర్యాలపై, ఆలయంలో చేపట్టాల్సిన అలంకరణలపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సోమవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రిసెప్షన్ డిప్యూటీ ఇఒ భాస్కర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులతో కలసి సమీక్షించారు. రానున్న జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచివుంచి భక్తులకు అనుమతిఇవ్వనున్నారు. వైకుంఠద్వార దర్శనాలు సామాన్యభక్తులకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఎక్కువ దర్శన సమయం కేటాయించి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జనవరిలో 10నుండి 19వతేదీ వరకు పదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు మిగిలిన అన్ని రోజులు అన్ని ఆర్జితసేవలు రద్దుచేశారు. ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు, జనవరి 10వతేదీ స్వర్ణరథం, 11న చక్రస్నాన మహోత్సవం ఆగమోక్తంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా, భారతీయ క్రీడాషూటర్స్ బంగారుపతకం గ్రహీత ఎలవనిల్ వలరివన్ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నవీరు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆక్రమణలు తొలగించండి

### – భక్తులకు సాఫీగా మార్గాలు – అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో దుకాణాలకుకేటాయించిన స్థలాల్లోనే వ్యాపారాలు చేసుకోవాలని, స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పదని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హెచ్చరించారు. దుకాణాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని, దుకాణాల వద్ద శుభ్రత ఉండాలన్నారు. లైసెన్స్ కలిగి ఇష్టానుసారం వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పదన్నారు. హెచ్‌టి కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో ఫాస్టుఫుడ్‌కేంద్రాలు, హోటళ్ళు, దుకాణాలను సోమవారం మధ్యాహ్నం ఆయన అధికారులతో కలసి తనిఖీ చేశారు. రామ్‌భగీచా బస్టాండ్ వద్ద ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసి బస్సులను క్రమపద్ధతిలో ఆపిఉంచాలన్నారు.

## చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా?: బాలినేని సవాల్

**ఒంగోలు, ప్రభాతవార్త** తాను విలువలతో రాజకీయాలు చేసే వ్యక్తినని, జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనకు రాజకీయ బిక్ష పెట్టినట్లు జనసేనలో చేరినప్పుడే చెప్పానన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మెప్పు కోసమే తాను మాట్లాడినట్లు వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బాలినేని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్‌పై అభిమానంతో ఆయన మరణం తరువాత మంత్రి, ఎమ్మెల్యే పదవులు వదులుకుని వైకాపాలోకి వెళ్ళానని బాలినేని గుర్తు చేశారు. రాజశేఖర్‌రెడ్డి కుటుంబం అంటే జగన్ ఒక్కరేనా..? విజయమ్మ, షర్మిల కాదా అని ప్రశ్నించారు. వారిపై అసభ్య పోస్టులు పెడితే ఆ కుటుంబం కానట్లు పట్టించుకోరా అని బాలినేని నిలదీశారు. తాను ఎవరి మెప్పు కోసం పని చేయడం లేదని, ఈ విషయాన్ని చెవిరెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. తిట్టిన వాళ్ళకే టిక్కెట్లు ఇస్తామనే సాంప్రదాయం ఎవరు కొనసాగిస్తున్నారో తెలుసునని వ్యాఖ్యానించారు. ఎవరిని విమర్శించను అని చెప్పా, అలా చేస్తే నేను కూడా వాస్తవాలు చెప్పాల్సి వస్తుందన్నారు. ఆదానితో విద్యుత్ ఒప్పందాల్లో 1750 కోట్ల లంచం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పట్లో విద్యుత్ మంత్రిగా ఉన్నందున ఏమి జరిగిందో చెప్పాను. సకీతో ఒప్పంద అంశాలు నాకు ఏ మాత్రం సంబంధం లేదు. సీఎండీ ఫైల్ కూడా నా వద్దకు రాలేదు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఏం తెలుసునని మాట్లాడుతున్నారు. నేను వ్యక్తిగత విమర్శలు చేస్తే ఎవరు తట్టుకోలేరన్నారు. పవన్ వెంట ఉంటూ కూటమితో కలిసి పని చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. చిత్తూరు జిల్లా అధ్యక్షుడిని తీసుకువచ్చి ఒంగోలులో టిక్కెట్ ఇస్తారా.. అలా చేయడం నాకు నచ్చలేదు. అందుకే దానిని అంగీకరించలేదు. వైకాపా నుంచి ఎందుకు బయటకు వెళ్లాల్సి వచ్చిందో మొత్తం చెప్తా, ధైర్యం ఉంటే చెవిరెడ్డి ధైర్యంగా చర్చకు రావాలి అని బాలినేని సవాల్ విసిరారు. జగన్ కాలు పట్టుకున్న వ్యక్తి చెవిరెడ్డి అని యద్దేవ చేశారు. మాగుంట శ్రీనివాసులురెడ్డికి కాకుండా చెవిరెడ్డికి ఎంపీ సీటు ఎందుకు ఇచ్చారని ఆయన నిలదీశారు. కేవలం చెవిరెడ్డి మాదిరి భజన చేయలేదని ఆయనకు సీటు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఎక్కడో చిత్తూరు నుంచి చెవిరెడ్డిని తెచ్చి మరి సీటు ఇవ్వాల్సిన అవసరం ఏంటని బాలినేని ప్రశ్నించారు. చెవిరెడ్డి నా గురించి కామెంట్ చేసే అంతటి వాడా అంటూ బాలినేని మండిపడ్డారు.

## సిఎం చంద్రబాబుపై రాళ్ల దాడి కేసులో మొండితోక బ్రదర్స్‌పై కుట్ర కేసు!

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్,ఆయన సోదరుడు మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావులను విపక్షనేతగా ఉన్న సందర్భంలో సీఎం చంద్రబాబుపై జరిగిన రాళ్ల దాడికేసులో కుట్రదారులుగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం.ఈ ఘటనకు వీరు ఉద్దేశపూర్వకంగా కుట్ర చేసారని పోలీసులు అభియోగిస్తున్నారు.వైకాంగ్రెస్ అధినేతకు అత్యంత సన్నిహితంగా ఉన్న వీరు చంద్రబాబు కార్యక్రమం జరగకుండా దాడి చేయించారని తెలుగుదేశం వర్గాలు ఆరోపిస్తున్నాయి.రెండేళ్ళ కితం బాదుడే,బాదుడే కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నందిగామలో పర్యటించారు.రైతుబజారు-పోలీసు స్టేషన్ల నడుమ చంద్రబాబు కాన్వాయ్ వెళ్తుండగా ఆకస్మికంగా టాపులేని వాహనంపై ఉన్న చంద్రబాబు వైపు రాళ్ళు దూసుకుని వచ్చాయి.అయితే ఆ రాళ్ళు అంగరక్షక అధికారి తలకు తగిలి నెత్తుటి గాయమైంది.ఈ దీనిపై టీడీపీ అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది.చంద్రబాబుపై హత్యాయత్నంలో భాగంగా ఈ ఘటన జరిగినట్లు ఆ ఫిర్యాదులో అభియోగించింది.ఐపిసి 326 తదితర సెక్షన్లతో పేఫ్‌ఐఆర్ కుడా నమోదు చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనానికి దారి తీసిన ఈ కేసును అప్పటి పోలీసు కమీషనర్ కాంతిరాణా తాతా అది రాయి దాడి కాదని ప్రకటించారు.చెట్టు కొమ్మ తగిలి అంగరక్షక అధికారి తలకు గాయమైందని వెల్లడించారు.ఇటీవల ఈ కేసుపై పోలీసులు తిరిగి విచారణ ప్రారంభించారు.కేసులో గతంలో ఆపాదించిన సెక్షన్లలతో పాటు హత్యాయత్నం,ఇతర అభియోగాలకు సంబంధించిన ఐపిసి సెక్షన్లు చేర్చారు.ఇటీవలే ఘటనకు సంబంధించి 13మంది వరకు కేసులో నిందితులుగా ఉన్నట్లు ప్రకటించారు.వారిలో నలుగురిని శనివారం అదుపులోకి తీసుకుని,విచారణ తరువాత అరెస్ట్ చూపించారు.మేజిస్ట్రేట్ ఎదుట ఆదివారం తెల్లవారు జామున హాజరు పరిచారు.వారికి వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మేజిస్రేట్ మంజూరు చేసారు.అయితే ఈ కేసులో కీలక నిందితులుగా మొండితోక సోదరులను పోలీసులు తాజా నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. చంద్రబాబు కార్యక్రమం విజయవంతం కాకుండా అడ్డుకునే క్రమంలో వారు దాడి ఘటనకు వ్యూహరచన చేసారని పోలీసులు చెబుతున్నారు.

## గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

### 22 కేజీల గంజాయి స్వాధీనం

**రేణిగుంట నవంబర్ 25 ప్రభాతవార్త** తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి సూచనలతో,రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ప్రణాళికల మేరకు, రేణిగుంట రూరల్ సీఐ మురళీకృష్ణ పర్యవేక్షించగా గాజుల మండ్యం ఎస్సై సుధాకర్ తమ సిబ్బందితో సోమవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించి ముగ్గురు అంతర్ జిల్లా గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోకుండా వాటి ఉత్పత్తి, రవాణాపై ఉక్కు పాదం మోపిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పోలీసులకు అందిన పక్క సమాచారంతో రేణిగుంట సంత గేటు వద్ద గాజుల మండ్యం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సంత గేటు సమీపంలో ముగ్గురు యువకులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు అతి కష్టం మీద వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగుల్లో 22 కేజీల గంజాయిని గుర్తించారు. 22 కేజీల గంజాయితో పట్టుబడ్డ చిత్తూరు జిల్లా నగిరి కి చెందిన సతీష్, వైజాగ్ కు చెందిన పాత్రో ఉగాది, వడ్డీ కారుణ్య తేజ లను అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు విచారించగా నర్సీపట్నం చెందిన ఓ మహిళ వద్ద గంజాయిని తెచ్చి నగిరి, తమిళనాడు రాష్ట్రం తిరుత్తణి ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు.

## నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కంబదూరు, నవంబర్ 25 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యోమని కళ్యాణదుర్గం కూటమి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. కంబదూరు మండల పరిధిలోని కోటగుడ్డం గ్రామం వద్ద కంబదూరు-పేరూరు నూతన రహదారి నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని నిధులు మంజూరు చేయాలని తాను అసెంబ్లీలో అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కంబదూరు మండల క ఏంద్రం నుంచి 13.2 కిలోమీటర్ల రోడ్డునిర్మానానికి 23 కోట్లు నిధులతో ప్రతిపాదన రూపొందించమన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు తక్కువగా ఉండడంతో కాంట్రాక్టు పనులు చేయలేని పరిస్థితి సొంత కంపెనీని ఒప్పించి పనులు చేపట్టేందుకు ముందుకొ చ్చామన్నారు. వచ్చే 14 నెలల్లో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొ న్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.వి.రమేష్, కన్వీనర్ శివన్న, రాష్ట్ర రైతు కార్యదర్శి మాజీ ఎంపిపి లక్ష్మినారాయణ, దండా వెంకటేషులు, మాజీ సర్పంచు శ్రీరాములు, మాజీ వైస్ ఎంపిపి తలారి ఎర్రిస్వామి, సీనియర్ నాయకులు ఆవుల తిప్పేస్వామి, లింగా సురేంద్ర తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వర్చువల్ విచారణకు హాజరవుతానని వర్మ ముందే చెప్పారు

### – థర్డ్ డిగ్రీకి వర్మ భయపడడు: న్యాయవాది

**ఒంగోలు, ప్రభాతవార్త** దర్శకుడు రాంగోపాలవర్మపై నమోదైన కేసులో ఏపీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్దకు చేరి అరెస్టు పేరిట హడావుడి చేశారు. అయితే వర్మ తాను ఫిజికల్‌గా హాజరయ్యేందుకు సమయం కోరిన విషయాన్ని ఆయన లాయర్ బాల మీడియాకు వివరించారు. విచారణకు రెండు వారాల సమయం కోరాము. ఈ లోపు వర్చువల్‌గా విచారణకు తాను హాజరవుతానని వర్మ ఇదివరకే చెప్పారు. ఫిజికల్‌గా విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం కావాలని అన్నారని న్యాయవాది తెలిపారు. అయితే ఇప్పటి వరకు పోలీసులు ఎఫ్‌ఐఆర్ కాపీ అందించలేదని ఆయన చెప్తున్నారు. అంతే కాదు తమకిచ్చిన నోటీసుల్లోనూ ఎలాంటి ఆధారాలు చూపలేదని తెలిపారు. రాంగోపాల్‌వర్మ తన సినిమా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారని, అందువల్లే డిజిటల్ విచారణకు హాజరవుతామని పోలీసులకు ముందే సమాచారం ఇచ్చామని న్యాయవాది స్పష్టం చేశారు. అయితే ఈ లోపే ఏపీ ప్రకాశం జిల్లా పోలీసులు సోమవారం హైదరాబాద్‌లోని రాంగోపాల్‌వర్మ ఇంటికి వచ్చారు. ఆయన కోసం వేచి చూస్తూ మీడియాలో హడావుడి ప్రదర్శించాక అక్కడి నుంచి వెనుతిరిగినట్లు సమాచారం. ఒంగోలు పోలీసులు సీరియస్ యాక్షన్‌కు సిద్ధమయ్యారు. వర్మను అరెస్టు చేసి ఒంగోలుకు తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. డిజిటల్ మోడ్‌లో విచారణకు హాజరవుతానని రాంగోపాల్‌వర్మ రిక్వెస్టు చేసిన అవకాశం ఇచ్చేది లేదంటున్నారు. విచారణ అధికారిగా పోలీసులకు ఉన్న పవర్ దృష్ట్యా డిజిటల్ విచారణకు అంగీకరించలేమంటున్నారు. ఆయన కోరిన విదంగా రెండు సార్లు విచారణకు హాజరయ్యేందుకు అవకాశం కల్పించినా రాంగోపాల్‌వర్మ సద్వినియోగం చేసుకోలేదంటూ పోలీసు అధికారుల నోటీసులు దిక్కరించారు. కాబట్టి చట్టప్రకారం రాంగోపాల్‌వర్మను అరెస్టు చేస్తామని పోలీసు వర్గాలు చెప్తున్నట్లు సమాచారం. రాంగోపాల్ వర్మ మొబైల్ ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉండటంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. రాంగోపాల్‌వర్మను ట్రాక్ చేసేందుకు తెలంగాణ పోలీసుల సాయం కోరనున్నారు. దీనిపై రాంగోపాల్‌వర్మ లాయర్ బాల స్పందించారు. దేశం ఇంత అభివృద్ధి చెంది ముందుకు దూసుకుపోతుందన్న కారణంగా ఫిజికల్‌గా కాకుండా వర్చువల్‌గా హాజరవుతానని చెప్తున్నారు. బిజీ డైరక్టర్ కావడంతో ఆ సదుపాయం కోరినట్లు చెప్తున్నారు. అయితే థర్డ్ డిగ్రీకి వర్మ భయపడ్డారా అని ఒక మీడియా ప్రతినిధి అడిగిన సమాధానికి.

## డిసెంబర్ 31నుంచి సింగిల్ విండో విధానం ద్వారా భవన నిర్మాణాలు: మంత్రి నారాయణ



**న చివాలయం, న వ ం బ ం ్ 25,ప్రభాతవార్త :** భవనాలు,లేఅవుట్ల అ న ు మ ు త ు ల ు సులభతరం చేస్తూ ఏపి సర్కార్‌కీలక నిర్ణయం తీసుకుంది.టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలపై వేసిన కమిటీ రిపోర్టుకు సీఎం ఆమోద ముద్రవేశారు.15మీటర్ల ఎత్తు వరకు భవనాల నిర్మానాల ప్లాన్‌లకు మున్సిపల్ శాఖ అనుమతి అవసరం లేదు.రాష్ట్రంలో వచ్చేనెల 31నుంచి వివిధ భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను మరింత సులభతరం చేయడం ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులిచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు రా ష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ వెల్లడించారు.రాష్ట్రంలో అమృత్ 2.0ను రేండళ్ళలో పూర్తిచేయాలని సిఎం ఆదేశించారని ఆప్రకారం తగిన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు.ఐదు ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ,హైకర్టు డిజైన్లను నార్మన్‌పోస్టర్ సంస్థ గతంలోరూపొందించిందని అయితే గత ప్రభుత్వం నార్మన్‌పోస్టర్స్ సంస్థ టెండర్‌ను వారి డిజైన్లను రద్దుచేసిందని గుర్తుచేశారు.అందుకే మళ్ళీ ఈ భవనాల డిజైన ్ల కోసం టెండర్లు పిలవగా ఆ టెండర్లు మర లా నార్మన్ పోస్టర్స్ సంస్థకే వచ్చాయని సీఆర్డీఎ అథార్టి సమావేశంలో వాటికి ఆమోదాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు.రాజధాని ప్రాంతంలో నిరా ్మణాలకు సంబంధిచిపనులు మొదలవుతాయని అన్నారు.

## యువత సోషల్ మీడియాలో మంచిని అనుసరించాలి, చెడుని విస్మరించాలి: మంత్రి కొలుసు పార్థసారథి




**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** యువతీ, యువకులు సోషల్ మీడియాలో ఉన్న చెడు వైపు వెళ్లకుండా మంచిని అనుసరిస్తూ తమ జీవితాలను సన్మార్గంలో తీర్చిదిద్దుకోవాలని సమాచార పౌర సంబంధాలు.గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఎస్ఆర్ఆర్ మరియు సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాలలో సోమవారం ఏర్పాటు చేసిన సోషల్ మీడియా దుర్వినియోగం,బాధ్యులు కావటంపై అవగాహన కల్పించడం, సైబర్ బెదిరింపు,వాటి ప్రభావంపై అవగాహన పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోషల్ మీడియా దుర్వినియోగంపై యువతలో అవగాహన కల్పించాలన్నారు. ఒక్కోసారి నాకే వ్యక్తిగతం స్మార్ట్ ఫోన్ ను తీసి పారెయ్యాలనిపిస్తుందన్నారు... దీనివల్ల మానవ సంబంధాలు చాలా దెబ్బతింటున్నాయన్నారు.. గతంలో కుటుంబమంతా కలసి ఎంతో ఆనందంగా గడిపేపేవాళ్లమని, ఇప్పుడు ఎవరి రూముల్లో వారు స్మార్ట్ ఫోన్ తో ఉండటానికి ఇష్టపడుతున్నామన్నారు.. అంతేకాకుండా మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయన్నారు.. మనకు తెలియకుండానే మనం సోషల్ మీడియాకి ఎడిక్ట్ అయిపోతున్నామన్నారు.. ఒకసారి నాకే మా అబ్బాయి గురించి ఫేక్ వార్త రాగా ఆ ప్రయత్నాన్ని నేను గట్టిగా తిప్పికొట్టానన్నారు.. అదేవిధంగా ఇటీవల నా నియోజకవర్గంలో రిటైర్డ్ అయిన ఒక నర్సు అకౌంట్ లోంచి దాదాపు రూ. 40 లక్షలు సైబర్ నేరగాళ్లు దోచుకున్నారన్నారు.. ఏలూరు ఎస్పీ ఆధ్వర్యంలో వేగంగా విచారణ జరుగుతుందన్నారు.. అదేవిధంగా సూరత్ లో ఒక వ్యాపారి కుమార్డు గురించి ఫేక్ న్యూస్ చెప్పి దోచుకోవాలని చూశారు కాని వ్యాపారి అప్రమత్తంగా ఉండటంతో సైబర్ నేరగాళ్లు ఏమీ చేయలేకపోయారన్నారు. యువతీ, యువకులు తప్పు చేసి మీ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.. కుటుంబాల మీదకు తీసుకువచ్చి ఇబ్బందిపడవద్దన్నారు. నేను వ్యక్తిగతంగా సోషల్ మీడియా చూడను, పాలోకాను.. కాని చాట్ జీపీటీ ను చూస్తాను.. ఏదైనా సబ్జెక్ట్ కు సంబంధించిన సమాచారం కోసం వాడతానన్నారు. సైబర్ క్రైమ్స్ పై ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా యువతీ యువకులను కాపాడాలని ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారన్నారు. రాజకీయాల్లో సోషల్

# మరో 3 మార్కెట్ యార్డులకు కొత్త పాలకవర్గం

**వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్తగా పాలక వర్గాల నియామకం జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం మరో 3 మార్కెట్ యార్డులకు నూతన పాలక వర్గాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో రాష్ట్రంలోని భువనగిరి జిల్లాలోని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు, సూర్యాపేట్ జిల్లా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు, కొత్తగూడెం జిల్లా దమ్మపేట్ వ్యవసాయ మార్కెట్ యార్డులకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను నియమించినట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా ఇప్పటి వరకూ 128 వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్తగా పాలకవర్గాలను నియమించడం జరిగిందన్నారు.

# సమస్యల్లో అంగన్‌వాడీ సిబ్బంది

**ఆందోళనల దిశగా సమాయత్తం**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులు అందోళన బాట పట్టేందుకు సమాయుత్తమవుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని అంగన్వాడీ ఉద్యోగ సంఘాలు పలుమార్లు మహిళా, శిశు సంక్షేమ శాఖను కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రిటైర్‌మెంట్ పొందిన అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయలు, అయాలకు లక్ష రూపాయలు చొప్పున అర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినా ఇంత వరకూ దాన్ని అమలు చేయలేదని చెబుతున్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లను ఐసీడీఎస్ ప్రాజెక్టు ఉద్యోగిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ పే స్కేళ్లను వర్తింప చేయాలని, ఈ ఏడాది జూలై 1వ తేదీ తర్వాత టీచర్లు, అయాలకు రిటైర్మెంట్ బెనిపిట్స్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



తెలుగు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా హనుమంతరావుకు నియా మకపత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యక్షుడు వెలుదండి నిత్యానంతరావు తదితరులు

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య కోట్ల హనుమంతరావు నియామకం

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 25, ప్రభాతవార్త :** పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఆచార్య కోట్ల హనుమంతరావు నియ మితుల య్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండి నిత్యానందరావు సోమవారం ఆయన నియామక ఉత్తర్వులు జారీచేసి నియామకపత్రాన్ని హనుమంతరావుకు అందజేసి అభినందించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బోధనా సిబ్బంది పాలనా వ్యవ హారాలు, విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠం, నిఘంటు నిర్మాణ శాఖలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రస్తుత ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వై.రెడ్డిశ్యామల వయసురీత్యా ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా విశ్వవిద్యాలయం లలితకళాపీఠం, రంగస్థల కళల శాఖలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆచార్య కోట్ల హనుమంతరావును సోమవారం (25వ తేదీ) నుండి తదుపరి ఉత్తర్వులు జారీచేసేవరకు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా నియ మిస్తున్నట్లు ఆ ఉత్తర్వులో తెలిపారు. సోమవాయం సాయంత్రం ఉపా ధ్యక్షుడి ఉత్తర్వులకు అనుగుణంగా వై. రెడ్డిశ్యామల నుండి కోట్ల హను మంతరావు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా పదవీబాధ్యతలు స్వీకరించారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్ హరికిరణ్‌తో గెజిటెడ్ అధికారుల సంఘం భేటీ

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణ ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్ చెవ్వూరి హరి కిరణ్‌ను సోమవారం ఆ శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరికిరణ్‌కు పూల మొక్కలు, పుష్పగుచ్ఛం అందించారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మెదక్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, చంద్రయ్య, గణేశ్, విజయభాస్కర్ రెడ్డి, ప్రదీప్ రావు, ఉజ్వల రెడ్డి, జీవన్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# 3 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు

**అపరాధ రుసుంతో జనవరి 2, 2025 వరకు అవకాశం**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకి వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువును పెంచారు. నేటి(మంగళవారం)తో గడువు ముగియనుండగా.. ఇప్పటి వరకు 50 శాతం విద్యార్థులు మాత్రమే ఫీజు చెల్లించిన నేపథ్యంలో ఫీజు గడువును డిసెంబర్ 3 వరకు పొడిగించారు. అపరాధ రుసుంతో జనవరి 2, 2025 వరకు అవకాశం కల్పిస్తున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 100తో డిసెంబర్ 4 నుంచి 10వరకు, రూ. 500తో డిసెంబర్ 11 నుంచి 17 వరకు.. రూ. 1000తో డిసెంబర్ 18 నుంచి 24 వరకు అవకాశం కల్పించగా.. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 25 నుంచి జనవరి 2, 2025 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఫీజు చెల్లించినట్టు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకి సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల ఫీజు చెల్లించడానికి ఈ నెల 5న షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 26 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించగా.. నేటితో గడువు ముగుస్తున్న నేపథ్యంలో గడువును కాస్త డిసెంబర్ 3 వరకు పొడిగించారు.

# బిసి హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు



**ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై వ్యతిరేకత**

**డిసెంబర్ 9లోపు నివేదిక సమర్పణ**

**బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీ హాస్టల్స్‌లో దయనీయ పరిస్థి తులు నెలకొన్నాయని సాక్షాత్తు బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ తెలిపారు. బీసీ హాస్టల్స్‌లో కనీస సౌకర్యాలను కల్పించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే తమకు విజ్ఞప్తి చేశారని తెలిపారు. తాము స్వయంగా ఒక బాలికల హాస్టల్‌ను పరిశీలిస్తే అందులో ఒకే రూమ్‌లో 20 మంది బాలికలున్నారని.. ఇటువంటి దయనీయ పరిస్థితుల్లో బీసీ హాస్టల్స్ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ తెలంగాణ వ్యాప్తంగా రెండు విడతల్లో 10 ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ విచారణను చేపట్టినట్టు తెలిపారు. బహిరంగ విచారణలో భాగంగా 1024 వినతులు వచ్చాయన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో బహిరంగ విచారణ కొనసాగించారు. అనంతరం కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాష్, బాలలక్ష్మితో కలిసి మీడియాతో మాట్లాడారు. నేడు(మంగళవారం) కూడా విచారణ కొనసాగించనున్నట్టు తెలిపారు.

బహిరంగ విచారణలో దాదాపు 6 వందల మంది వరకు పాల్గొనడం జరిగింది. ప్రజలు, వివిధ కుల సంఘాలు తమ తమ దరఖాస్తులను సమర్పించడం జరిగింది. వివిధ కుల సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను, వెనుకబాటు తనాన్ని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బీసీ జాబితాలో నుండి తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చాలని, గ్రూపులు మార్చాలని, వివిధ కులాల ఫెడరేషన్ల ఏర్పాటు, వాటి బలోపేతం వంటి పలు అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన 90 శాతం పూర్తయిందన్నారు. మరో ఒకటి, రెండు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందన్నారు. హైద రాబాద్‌లో ఇప్పటికే 70 శాతం పూర్తయిందని.. త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. బీసీల్లో ఏ, బీ, సీ, డీ, ఈ కేటగిరీలుగా ఉన్నారని.. సర్వేలో భాగంగా ఏ కులం వారు ఎటువంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నారనేది తెలుస్తుందన్నారు. తద్వారా వారి గ్రూపు మారే అవకాశం ఉంటుందన్నారు. అయితే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను తాము రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. డిసెంబర్ 9న తమ నివేదికను సమర్పిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల పేరుతో కొందరిని గ్రామ బహిష్కరణ చేస్తున్నారని.. ఇకపై అటువంటి ఘటనలు జరిగితే తాము స్వయంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ బహిష్కరణ చేసిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని తెలిపారు. కేంద్రం ప్రవేశ పెట్టి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మూలంగా తమకు నష్టం జరుగుతుందని బీసీలు విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. 2 శాతం కూడా లేని వారికి 10 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు.

# దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

**5వ స్థానానికి చేరుకున్న తెలంగాణ**

**కేంద్ర విద్యుత్ మండలి వెల్లడి**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతోంది. దేశ చరిత్రలోనే రికార్డు స్థాయిలో విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. ఈ విషయాన్ని కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) వెల్లడించింది. ప్రస్తుత 2024-25 అర్థిక సంవత్సరంలో తొలి 5 నెలల కాలానికి దేశంలోని విద్యుత్ వినియోగం వివరాలను ప్రకటించింది. ఈ అర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి అగస్టు వరకూ దేశంలో విద్యుత్ వినియోగం జరిగిన తీరు తెన్నులను గూర్చి వివరించింది. జాతీయ రోజు వారీ విద్యుత్ వినియోగానికి సంబంధించి అత్యధిక డిమాండ్ 2.49 లక్షల మెగావాట్లుగా నమోదైంది. ఇది దేశ చరిత్రలోనే రికార్డుగా పేర్కొంది. గత ఏడాది ఇదే కాలానికి దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం 2.39 లక్షల మెగావాట్లుగా ఉండి. దీంతో గత ఏడాది కంటే ఈ ఏడాది ఏప్రిల్ నుండి అగస్టు నెల వరకూ 10 వేల మెగావాట్ల మేర విద్యుత్ డిమాండ్ లో పెరుగుదల చోటు చేసుకుంది. దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగంలో అగస్టు నెలలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 29126 మెగావాట్ల మేర డిమాండ్‌తో అగ్ర స్థానంలో ఉంది. తదుపరి దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగంలో మహారాష్ట్ర 25855 మెగావాట్లు, గుజరాత్ 21918 మెగావాట్లు, తమిళనాడు 17843 మెగావాట్లతో వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇక నరాజస్థాన్, కర్నాటక, పంజాబ్ రాష్ట్రాలను అధిక మించి తెలంగాణ అగస్టు నెలలో అత్యధికంగా 15573 మెగావాట్లతో రాష్ట్ర చరిత్రలో తొలిసారి 5వ ర్యాంకునకు చేరుకుంది.

# పాలకుల స్వీయ నైతికతే దేశ భవిష్యత్తుకు నిర్దేశం

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** రాజ్యాంగంలో పొందుపరచిన నిబంధనల కన్నా పాలకుల స్వీయ నైతికతే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగం రూపకల్పనకు శ్రమించిన మేధావుల కృషిని మంత్రి స్మరించుకున్నారు. స్వాతంత్ర్యానంతరం దశ దిశ లేని భారతదేశానికి నూతన రాజ్యాంగంతో జవసత్వాలు సమకూరి గొప్పగా పురోగమించిందన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్ డా.అంబేద్కర్ మొదలు పలు కమిటీలకు ఛైర్మన్లుగా వ్యవహ రించిన జవహర్‌లాల్ నెహ్రూ, పటేల్, కృపలాని వంటి వారి సమిష్టి కృషితో రూపొందిన భారత రాజ్యాంగం నేడు ప్రపంచంలోని శక్తివంతమైన రాజ్యాంగాల్లో ఒకటిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో మన రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను గౌరవించుకుంటూ ప్రగతిశీల, శాంతియుత భారతాన్ని ఆవిష్కరించుకునేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల వికాసానికై కాంగ్రెస్ ప్రభుత్వం పనుల జాతరను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రోజుకో మాట మాట్లాడుతోన్న సిఎం రేవంత్

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**



**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపదవికి దిగజారి రోజుకోమాట మాట్లాడుతున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈమధ్య కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు సోయి లేకుండా, ఎజెండా లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. సిఎం ఢిల్లీ పర్యటనకు వెళ్లేముందు ఇష్టాను సారంగా మాట్లాడారని, ఎందుకంటే రేవంత్ రెడ్డి మీద రాహుల్ గాంధీ గరంగరం ఉన్నాడన్నారు. అదానీ దగ్గర తీసుకున్న రూ.100కోట్ల చెక్‌ను వాపస్ ఇస్తున్న అని చెప్పిండు. ఎవరికి భయపడి చెక్ వాపస్ చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు రాహుల్ గాంధీకి ఎందుకు భయ పడ లేదు. చెక్ వాపస్ ఇవ్వకపోతే రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వనని చెప్పాడా ? అని ప్రశ్నించారు. అదానీ, మోది మీద కాంగ్రెస్ సోకాల్డ్ నాయకులు రకరకాల మాటలు మాట్లా డుతు న్నారన్నారు. చట్టానికి ఎవరూ కూడా చుట్టాలు కారని భారతీయ జనతా పార్టీ స్పష్టంగా చెప్తోంది. దోషులెవరైనా చట్టప్రకారం శిక్షపడు తుందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు సత్యం కేసును ఎవరైనా ఆపగలిగారా అన్నారు. కాంగ్రెస్ నాయకులు చట్టం గురించి తెలియకుండ మాట్లాడుతున్నారన్నారు. మరో సీనియర్ నేత ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 26, 2024న రాజ్యాం గం 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాం గంలో ఉన్న విలువలను మరొకసారి స్మరించు కోవడం కోసం రాష్ట్ర పార్టీ కార్యా లయంలో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రాష్ట్ర పార్టీ నాయ కత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

# నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూల రవీందర్

**ప్రకటించిన 30 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల జాక్టో**

**సిపిఎస్ రద్దు కోసం ఎటువంటి దీక్షకైనా సిద్ధం:**

**ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బరిలో దిగనున్నారు. 30 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలతో ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (జాక్టో) తరపున తమ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌ను ప్రకటించాయి. ఇందుకు సంబం ధించిన వివరాలను జాక్టో ఛైర్మన్ సదానందం గౌడ్, సెక్రటరీ జనరల్ కె కృష్ణుడు జాక్టో నేతలు పర్వతరెడ్డి, ఎం చెన్నయ్య, ఎండీ అబ్దులాల్ల, జి హేమచంద్రుడుతోపాటు పలు సంఘాల నేతలు మీడియాకి తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సీపీఎస్ అని.. సీపీఎస్ రద్దు కోసం తాను ఎటువంటి దీక్షకైనా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధ్యా యుల్లో 60 శాతం మంది ఉపాధ్యాయులు బాధితులున్నారని అన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ కోసం తాను తప్పకుండా పోరాటం చేస్తానని తెలిపారు. తాను గతంలో టీటీజేఏసీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే 2013లో ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం సాధించానని తెలిపారు. ఇప్పుడు మరోసారి తనను పోటీ చేయాలని సంఘాలు కోరడంతో తాను పోటీకి సిద్ధమైనట్టు రవీందర్ తెలిపారు.

పూల రవీందర్‌ను గెలిపించుకోవడం కోసం అన్ని సంఘాలు సమిష్టిగా కృషి చేయనున్నట్టు జాక్టో ఛైర్మన్ సదానందం గౌడ్, సెక్రటరీ జనరల్ కె కృష్ణుడు తెలిపారు.

# క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు గల్లంతు

**జస్టిస్ పిసి ఘోష్ ముందు ఎఐఇలు, డిఇఇలు వెల్లడి**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు గల్లంతు అయ్యాయని, ఉద్దేశ్యం పూర్వకంగానే అవి గల్లంతు చేశారని ఎఇఇలు డిఇఇలు వాంగ్మూలం ఇచ్చారు. సోమవారం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ 18మంది ఎఇఇలను, డిఇఇలను బహిరంగంగా విచారణ చేశారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీ ల వద్ద పనిచేసిన డిఇఇ ఎఇఇలను విచారించగా మేము ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు క్షేత్ర స్థాయి లోపాలను తెలిపినా ఉన్నతాధికారులు స్పందించడంలో ఆలస్యం జరిగిందని చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ ముందు వారి అశక్తను వ్యక్తం చేశారు. జస్టిస్ అడిగి ప్రశ్నలకు కొంతమంది క్షేత్ర స్థాయి ఇంజనీర్లు సరైన సమాధానాలను చెప్పకుండా దాటవేశారు. విచారణ పరిధిలో ఉండే అంశాలకు మాత్రమే సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. ముందుగా అనుకొని వచ్చి అసంబద్ధమైన సమాధానాలు చెప్పొద్దని జస్టిస్ పలుమార్లు సూచించారు.

ఎఇఇలు డిఇఇలు ఒకే తరహాలో పూర్వ నిర్ధారిత సమాధానాలు ఇస్తూ విచారణను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. దీంతో చీఫ్ జస్టిస్ చంద్ర గోష్ ఇంజనీర్లపై అసహనం వ్యక్తం చేశారు. ఫీల్డ్‌లో జరిగిన పనులకు సంబంధించిన రిజిస్టర్లపై ఇంజనీర్లతో సంతకాలు తీసుకొని కమీషన్ స్వాధీనం చేసుకున్నది. మేడిగడ్డ 7వ బ్లాక్ నెంబర్ సంబంధించిన ఫీల్డ్ వర్క్ ప్లేస్మెంట్ రిజిస్టర్ లను కమీషన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాళేశ్వరంలో జరిగిన పనులపై ప్లేస్మెంట్ రికార్డులు రోజువారిగా చేశారా అని ప్రశ్నించారు. ఒకరోజు పనిని మరొక రోజు నమోదు చేశారని తెలుస్తోంది అని కమీషన్ ప్రశ్నించగా వారు నీళ్ళునమిలారు.

కుంగినటువంటి పిల్లర్లకు సంబంధించిన బ్లాక్ సెవెన్ రిజిస్టర్‌లపై ఇంజనీర్ల సంతకాలు తీసుకొని స్వాధీనం చేసుకున్నారు. 2020లోని కాలేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ వద్ద డ్యామేజీని గుర్తించి ఉన్నతాధికారులకు నిర్మాణ సంస్థలకు లేఖలు రాసినట్లు కొంతమంది క్షేత్ర స్థాయి ఇంజనీర్లు తెలిపారు.

# కామారెడ్డి డెయిరీ కళాశాలకు దొడ్ల డెయిరీ రూ.4 కోట్ల విరాళం

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధి నిమిత్తం దొడ్ల డెయిరీ 8 కోట్ల రూపాయల మేర విరాళం ఇచ్చింది. దీనికి సంబంధించి దొడ్ల డెయిరీ బోర్డు అమోద పత్రాన్ని సంస్థ సిఇఒ బిపికె రెడ్డి పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్‌కు సోమవారం అందించారు. ఈ విరాళంగా వచ్చిన సొమ్ముతో కాలేజీ భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్‌హెచ్44 నుండి కళశాల వరకూ సిమెంట్ రోడ్, కాలేజీ భవనానికి మరమ్మతులు, మినీ డెయిరీ ప్లాంట్ ఏర్పాటు తదితర వాటికి వినియోగించనున్నారు. ఈ విషయాన్ని బిపికె రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలలో ఎంటెక్ కోర్సును ప్రారంభించే అవకాశం ఉందన్నారు. అలాగే విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల్లో నైపుణ్యం కూడా పెరుగుతుందని తెలిపారు.

# మైనర్ బాలిక ఇన్‌స్టాగ్రాంలో ఫేక్ ప్రొఫైల్.. మార్ఫింగ్ ఫోటోల పంపిణీ

**సైబర్‌క్రైం పోలీసులకు చిక్కిన కి'లేడి'**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఒకేచోట వుండే ఓ యువతి, మరో మైనర్ బాలిక చిన్న విషయంలో గొడవ పడడంతో దీనిపై కక్ష పెంచుకున్న యువతి స దరు బాలిక ఇన్‌స్టాగ్రాంలో ఫేక్ ప్రొఫైల్ సృష్టించి ఆమె ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి తెలిసిన వారందరికి పంపిన ఉదంతం ఇది. ఈ కేసులో కిలాడి నేరగత్తె గా మారిన యువతిని సైబర్ క్రైం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం అధికారులు మీడియాకు వెల్లడించారు. తూర్పు, పశ్చిమ మండలంలో నివసించే ఓ యువతి (21) ఆమె వుండే చోట నివసించే బాలిక (17) స్నేహితులు. అయితే ఒక విషయంలో ఇద్దరి మధ్య తగాదా ఏర్పడింది. దీ ంతో ఆ యువతి బాలికపై కక్ష పెంచుకుంది. అనంతరం ఆమె ఇన్‌స్టాగ్రాంలో ఫేక్ ప్రొఫైల్ సృష్టించింది. దీని తరువాత ఆ బాలిక ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి బాలిక స్నేహితులు, సన్నిహితులకు పంపింది. దీనిపై బాలికతో పాటు ఆమె కుటుంబీకులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసిన యువతిపై సైబర్ క్రైంలోని చట్టాలతో పాటు పోస్కో చట్టం కూడా అమలు చేసి అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ సందర్భంగా బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసేందుకు వాడిన యువతి సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. ఈ కేసులో ఆ యువతి తప్పు చేసినట్లు సైబర్ క్రైం పోలీ సులు సాంకేతికంగా పక్కా ఆధారాలు కోర్టుకు సమర్పించారు.




# పారిశ్రామికరంగ అంచనాకు వార్షిక సర్వే ఉపయోగం

**ఎన్ఎస్ఒ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. అజిత్‌కుమార్**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** స్థూల దేశీయోత్పత్తికి పారిశ్రామిక రంగాన్ని అంచనా వేసేందుకు పరిశ్రమల వార్షిక సర్వే ఎంతగానో ఉపయో గపడుతుందని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. అజిత్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో, ఎన్ఎస్ఓ ప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. అజిత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఎఎస్ఐ పోర్టల్‌కు సంబంధించిన అవగాహన పొందిన అనేక మంది ఫ్యాక్టరీ సిబ్బంది సమావేశానికి హాజరు అయ్యారు. ఎస్ఐ రిటర్న్‌ను సంకలనం చేసే పద్దతిపై శిక్షణ ఇచ్చారు. వర్కింగ్‌క్యాపిటల్, రుణాలు, ఉపాధి, ఖర్చులు, రశీదులు, ఇన్‌పుట్ అంశాలు, ఉత్పత్తులు, ఉప ఉత్పత్తులు అనేక పారమితులకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తుందన్నారు. గణాంకాల చట్టం కింద సేకరణ చట్టబద్దమైన నిబంధనలను సంబంధించిన ఫ్యాక్టరీ సిబ్బందికి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరక్టర్ శివపార్వతిరెడ్డి, గురుస్వామి, రమేష్‌మెందు, సీనియర్ అధికారులు సుజాతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్

**యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మార్చిలో రాష్ట్రంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ పోటీ చేయనుంది. మార్చిలో జరిగే రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్టు సంఘం అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్‌తోపాటు ఉమ్మడి నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సోమవారం సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం స్థితప్రజ్ఞ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్‌తోపాటు రాష్ట్ర కార్యవర్గం, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్-నల్గొండ- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ అభ్యర్థిగా విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామిని రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్టు తెలిపారు.

# పూరి గొంతులో ఇరుక్కొని విద్యార్థి మృతి



విరన్‌జైన్ (ఫైల్)

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 25, ప్రభాతవార్త:** పూరి గొంతులో ఇరుక్కొని ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం.. మోండా మార్కెట్ ప్రాంతానికి చెందిన విరన్‌జైన్(11) విద్యార్థి సికిందరా బాద్ జింఖానా మైదానం సమీపంలోని అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరి గానే విరన్ జైన్ సోమవారం స్కూల్‌కు వెళ్లాడు. లంచ్‌బ్రేక్ సమయంలో ఇంటి నుంచి తెచ్చుకున్న పూరిని తోటి విద్యార్థులతో కలిసి తింటున్నాడు. ఈ క్రమంలో విరన్‌జైన్‌కు పూరి గొంతులో ఇరుక్కుపోయింది. తోటి విద్యార్థులు వెంటనే స్కూల్ యాజ మాన్యానికి సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన స్కూల్ సిబ్బంది ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గంమధ్యవలోనే విరన్‌జైన్ మృతి చెందాడు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న విరన్‌జైన్ కుటుంబసభ్యులు ఉదయం ఇంట్లో నుంచి వెళ్లిన విరన్‌జైన్ సంతోషంగా నవ్వుకుంటూ స్కూల్‌కు వెళ్లిన కుమా రుడు మధ్యాహ్నా ం విగతాజీవిగా మారడంతో విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. కేసును బేగంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' బ్యూటిఫుల్ సాంగ్ షూటింగ్

మచ్ అవైటెడ్ క్రేజీ ఎంటర్టైనర్ సంక్రాంతికి వస్తున్నాం మేకర్స్ రీసెంట్ గా అనౌన్స్ చేసినట్లుగా జనవరి 14న సంక్రాంతికి విడుదల కానుంది. విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ డైరెక్టర్ అనిల్



రావిపూడి, ప్రతిష్టాత్మక బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్‌లో ఈ చిత్రం రూపొందు తోంది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు ముందే హ్యూజ్ బజ్‌ని సృష్టిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం షూటింగ్ చివరి దశలో ఉంది, టీం ప్రస్తుతం వెంకటేష్, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ పాత్ర పోషించిన మీనాక్షి చౌదరిపై ఒక బ్యూటీఫుల్ సాంగ్ నిచిత్రీకరిస్తోంది. డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన లోకేషన్లలో ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. భాను మాస్టర్ ఈ పాట కొరియోగ్రఫీని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో యూనిట్ ఈ పాటను మాత్రమే చిత్రీకరిస్తోంది. ఐశ్వర్య రాజేష్ మరో కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో వెంకటేష్ భార్యగా కనిపించనుంది. త్వరలోనే మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎస్ఎ ప్రకాష్ ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్ విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీశేఖర్ డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్: నాని.

# 'పుష్ప 2' కిస్సిక్ సాంగ్ విడుదల

సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న భారీ బడ్జెట్ చిత్రం పుష్ప 2. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా రష్మిక మందన్న కథానాయకగా 2021లో ప్రేక్షకులు ముందుకు వచ్చి ఎంతో పెద్ద విజయం సాధించిన పుష్ప ది రైజ్ సినిమాకు సీక్వెల్ గా పుష్ప ది రూల్ రానుం



ఈ సందర్భంగా ఏజిఎస్ ఎంటర్టైన్మెంట్స్ అర్చన కల్పాతి మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చినటువంటి మీడియా మిత్రులకు, పుష్పా టీంకు, ప్రేక్షకులకు అందరికీ ఏజిఎస్ ఎంటర్టైన్మెంట్స్, మైత్రి మూవీ మేకర్స్ తరఫున నమస్కారం. ఏజిఎస్‌ను నమ్మి ఇంత గొప్ప సినిమాను మాకు ఇచ్చినందుకు గాను నవీన్‌కి, రవికి ధన్యవాదాలు. మైత్రి మూవీ మేకర్స్ సీఈఓ చెర్రీ మాట్లాడుతూ, పుష్ప టీం తరఫున ఇక్కడికి వచ్చి ఈ ఈవెంట్‌ను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మీడియా మిత్రులకు అలాగే ఏజీఎస్ నిర్మాతలకు, నెల్సన్‌కి నా ప్రత్యేక ధన్యవాదాలు. గత రెండు సంవత్సరాలకు చిత్ర బృందం ఈ సినిమాను పూర్తి చేయడానికి గనుక ఎంతగానో కష్టపడుతూ వచ్చింది అన్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ మాట్లాడుతూ, ఇంతటి ఆదరణ ఇచ్చిన చెన్నై ప్రజలకు నా ధన్యవాదాలు. చెర్రీ చెప్పినట్లు ఇది చాలా పెద్ద సినిమా. ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకొచ్చినందుకు మేము ఎంతో ఆనంద పడుతున్నాము అన్నారు. దర్శకుడు నెల్సన్ మాట్లాడుతూ, ముందుగా నన్ను ఆహ్వానించినందుకు చాలా థాంక్స్. నాకు పుష్ప 1 భయంకరంగా నచ్చేసింది. అప్పటి నుండి పుష్పా2 ఎప్పుడు వస్తుందని ఎదురు చూస్తున్నాను అన్నారు. నటి శ్రీలీల మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చి ఇంత ప్రేమగా ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక నమస్కారాలు. చెన్నైలో నా పాట లాంచ్ చేయడానికి వచ్చిన నాపై ఇంత ప్రేమ చూపిస్తున్నందుకు నాకు మాటలు రావడం లేదు. నిజంగా నాకు అంత సంతోషంగా ఉంది అన్నారు. నేషనల్ క్రష్ రష్మిక మందన్న మాట్లాడుతూ, ఇంత ప్రేమను అందిస్తున్న మీ అందరికీ నా నమస్కారం. రెండే మాటల్లో నేను చెప్పాలనుకుంటున్నాను. నా జీవితం పుష్పకు ముందు, పుష్పకు తర్వాత అన్నట్లుగా ఈ సినిమాతో మారిపోయింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారం. తమిళ ప్రజలందరికీ నా నమస్కారాలు. జీవితంలో నేను మర్చిపోలేని రోజుగా ఈరోజును నేను గుర్తుపెట్టుకుంటాను. నేను సుమారు 20యేళ్లుగా సినిమా చేస్తున్నాను. సినిమాలకు ప్రమోషన్లు చేస్తుంటాము. ప్రత్యేకంగా పుష్పాకు అంత ర్జాతీయ స్థాయిలో ఆదరణ రావడంతో దేశంలో తిరుగుతూ ప్రమోషన్ చేస్తున్నాము అన్నారు.

# 'సత్య' ఫిలింఫేర్ అవార్డ్సుకు 'సాయి దుర్గ తేజ్'

హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన సత్య. ఈ షార్ట్ ఫిలిం ఇప్పుడు ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పోటీ పడుతోంది. పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో సత్య షార్ట్ ఫిలిం పోటీలో నిలిచింది. ఈ సందర్భంగా సాయిదుర్గ తేజ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తమ మనసుకు దగ్గరైన షార్ట్ ఫిలిం ఇదని, సత్య షార్ట్ ఫిలిం చూసి ఓటు వేయాలని ప్రేక్షకుల్ని కోరారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ తో కలిసి తమ విజయదుర్గ ప్రొడక్షన్స్ సంస్థలో చేసిన తొలి ప్రయత్నంగా సత్య ఎన్నో మెమొరీస్ ఇచ్చిందని సాయిదుర్గ తేజ్ పేర్కొన్నారు. సత్య షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్‌గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయ కృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా సత్య




ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది. ఫిలింఫేర్ వెబ్ సైట్ ద్వారా ప్రేక్షకులు తమ ఓటును వినియోగించుకోవచ్చు.

# 'రాబిన్‌హుడ్' ఫస్ట్ సింగిల్ వన్ మోర్ టైం

హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇటివలే రిలీజ్ చేసిన అడ్వెంచర్ అండ్ హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రేజీ హైబడ్జెట్ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. మేకర్స్ రాబిన్‌హుడ్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ని ప్రారభించబోతున్నారు. ఫస్ట్ సింగిల్ వన్ మోర్ టైం సాంగ్‌ని నవంబర్ 26న రిలీజ్ చేస్తున్నారు. అనౌన్స్మెంట్ పోస్టర్ లో నితిన్, శ్రీలీల వైబ్రెంట్ అండ్ స్టయిలీస్ లుక్‌లో కనిపించారు. పోస్టర్ లో డైనమిక్ డ్యాన్స్ మూమెంట్ వెరీ ఎట్రాక్టివ్‌గా వుంది. ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీగా పని చేస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. ఎంటర్ టైనింగ్ అడ్వంచర్ రాబిన్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కానుంది. నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్,వెన్నెల కిషోర్ తదితరులు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల.





నిధి అగర్వాల్ నయా లుక్

# కలకొండ ఫిలిమ్స్ 'మన కుటుంబం'

కలకొండ ఫిలిమ్స్ బ్యానర్‌పై కలకొండ హేమలత ఆకుల రాఘవ దర్శకత్వంలో మన కుటుంబం అనే చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. ఇందులో అనుబంధాలు అనురాగాలు తెలంగాణ సాంప్రదాయాలు కలబోసి రూపుదిద్దుకున్న చిత్రం. ఈ చిత్రంలో సుమన్, మురళి గౌడు అన్నపూర్ణ, మరియు రవి వర్మ, లాస్య, మీనా చౌదరి మొదలగు వారు నటించారు. ఈ సినిమా ఆడియో విడుదల జరిగింది. ఈ ఆడియో విడుదలను సుమన్, అన్నపూర్ణమ్మ, సంగీత దర్శకుడు, భానుప్రసాద్, దర్శకుడు ఆకుల రాఘవ, కలకొండ నరసింహా చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ పాట అద్భుతంగా ఉంది అని వచ్చిన అతిధులు చూసి అభినందించారు. ఈ చిత్రానికి సంగీతం జే భాను ప్రసాద్, సింగర్స్ వందేమాతరం శ్రీనివాస్, నల్లగొండ గద్దర్, రోహిణి, సింధుజ శ్రీనివాస్, మారుతి




అద్భుతంగా గానం చేశారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాత హేమలత తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ పాటలు 12:30కు యూట్యూబ్ ఛానల్ ఉదయ్ కిరణ్ యుట్యూబ్ ఛానల్‌లో వస్తుంది. కాబట్టి ఆ పాట చూసి మీ అందరూ మమ్మల్ని అభినందించాలని, అందరికీ షేర్ చేయాలని కోరుకుంటూ ఉన్నాను. త్వరలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల చేస్తామని దర్శకుడు ఆకుల రాఘవ తెలిపారు.

# 'ఎం4ఎం' హిందీ ట్రైలర్ గ్రాండ్ రిలీజ్

డైరెక్టర్ మూవీ మేకర్ మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన ఎం4ఎం మూవీ హిందీ ట్రైలర్ ప్రతిష్టాత్మక గోవా ఫిలిం ఫెస్టివల్ లోని ఐఎఫ్ఎఫ్ఐ కళా అకాడమీ వేదికపై ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ చేతుల మీదుగా విడుదల చేశారు. చీఫ్ గెస్టుగా పాల్గొన్న ఐఎంపిపిఎ వైస్ ప్రెసిడెంట్ అతుల్ మాట్లాడుతూ, ఎం4ఎం హిందీ ట్రైలర్ అద్భుతంగా ఉందని, సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉందని, కంటెంట్ ఆసక్తికరంగా ఉందని ఇటువంటి చిత్రాన్ని ప్యాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల కోసం గొప్ప ప్రయత్నం చేసినందుకు దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్లను అభినందించారు. ఈ చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయం అవుతున్న జో శర్మను అభినందించారు. ఎం4ఎం గొప్ప సక్సెస్ కావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గోవా తీరంలో హీరోయిన్ జోశర్మ యుఎస్ఎ తళుక్కుమంటూ ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎం4ఎం మూవీ ట్రైలర్ గోవాలో లాంచ్ చెయ్యడం కొత్త అనుభూతిని ఇచ్చిందని అన్నారు. సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ కొత్తగా ఉందని, చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఇలాంటి కాన్సెప్ట్ 110యేళ్ల సినీ చరిత్రలో ఫస్ట్ టైమ్ అని, తాను ఈ సినిమాలో హీరోయిన్‌గా చేయడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్లకు, ప్రముఖులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఈమూవీ దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్ల మీడియాతోమాట్లాడుతూ, ఎం4ఎం మూవీ హిందీ ట్రైలర్‌ను ప్రతిష్టాత్మక గోవా ఇంటర్నెషనల్ ఫిలిం ఫెస్టివల్ (గోవా ఐఎఫ్ఎఫ్ఐ)లో విడుదల కావడం సంతోషంగా ఉందన్నారు. ఐఎంపిపిఎ ప్రముఖులకు, వైస్ ప్రెసిడెంట్ అతుల్‌కు, దేశ విదేశీయ సినీప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎం4ఎం సబ్జెక్ట్ యూనివర్సల్ అని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీప్రేక్షకులు మా ఎం4ఎం మూవీని చూసి థ్రిల్‌అవుతారని చెప్పారు. మోటివ్ ఫర్ మర్డర్ తెలిసినప్పుడు మైండ్స్ బ్లో అవుతాయని, అనూహ్యమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ నేను మీ అందరికీ అందించబోతున్నాను అంటూ తెలిపారు. త్వరలోనే 5 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మల యాళం భాషలలో తెరకెక్కింది ఈ సస్పెన్స్ థ్రిల్లర్. మునుపెన్నడూ ఎరుగని సైకొని ప్రేక్షకులు చూడబోతున్నారని, ఒడిశా సూపర్ స్టార్ సంబీట్ ఆచార్య, అమెరికన్ హీరోయిన్ జో శర్మలకు ప్యాన్ ఇండియా స్కేల్‌లో కొత్త అధ్యాయం మొదలవుతుందన్నారు.




# సింగర్ మంగ్లీకి అరుదైన గౌరవం

తెలుగు వారికి మంగ్లీ పేరుకు పెద్దగా పరిచయం అక్కర్లేదు.. సింగర్‌గా బాగా పాపులర్ అయ్యింది. తన ప్రత్యేకమైన గొంతుతో అందరిని ఆకట్టుకుంటుంది. ముందు ప్రైవేట్ సాంగ్స్‌తో మొదలుపెట్టిన ఇప్పుడు ఒక రకంగా చెప్పాలంటే తెలుగు సినీ ఇండస్ట్రీలో మంగ్లీ హవా సాగుతోంది. ఫోక్, డివోషనల్, ఐటెం సాంగ్స్‌కి ఆమె పెట్టింది పేరు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా ప్రతి సాంగ్‌లో తన మార్క్ చూపిస్తుంది. సింగర్ అయ్యాక వరుస ఆఫర్స్‌తో స్టార్ సింగర్ అయింది. ఇక మంగ్లీకి సొంతగా యూట్యూబ్ ఛానల్ ఉంది. అందులో రకరకాల పాటలను పాడుతూ క్రేజ్ సొంతం చేసుకుంది. గత కొన్నేళ్లుగా మంగ్లీ టాలీవుడ్ లో సత్తా చాటుతుంది. జార్జి రెడ్డి మూవీలోని రాయల్ ఎన్ఫీల్డ్ సాంగ్ మంగ్లీకి మంచి పేరు తెచ్చింది. అనంతరం అల వైకుంఠపురంలో రాములో రాములా, లవ్‌స్టోరీ చిత్రంలోని సారంగదరియాతో పాటు అనేక సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆమె తో పాడించిన పాటలు జనాలను తెగ ఆకట్టుకుంటున్నాయి. దాంతో సినీ దర్శకులు ఆమెతో పాట పాడించాలని ఫిక్స్ అవుతున్నారు. సంగీత ప్రపంచంలో ఆమె అందుకున్న విజయాలకు గానూ ఇటీవలే సంగీత నాటక అకాడమీ నుంచి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారానికి ఎంపికైంది. ఆమె న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అతిరథమహారధుల సమక్షంలో అందుకున్నారు. అంచెలంచెలుగా ఎదుగుతున్న సత్యవతీ చౌహాన్ అలియాస్ మంగ్లీ ఆడబిడ్డలందరికీ ఆదర్శంగా నిలుస్తున్నది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



# 'వేరే లెవెల్ ఆఫీస్' వెబ్ సిరీస్ ట్రైలర్ లాంచ్

ఆహా ఓటీటీ ఒరిజినల్స్‌గా స్ట్రీమింగ్‌కు రాబోతోంది వేరే లెవెల్ ఆఫీస్ వెబ్ సిరీస్. ఈ సిరీస్‌ను వరుణ్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్‌పై వరుణ్ చౌదరి గోగినేని నిర్మిస్తున్నారు. ఇ సత్తిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్ జే కాజల్, అఖిల్ సార్థక్, శుభశ్రీ, మిర్చి కిరణ్, రీతు చౌదరి, స్వాతిచౌదరి, వసంతిక, మహేశ్ విట్టా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 12వ తేదీ నుంచి వేరే లెవెల్ ఆఫీస్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ సిరీస్ ట్రైలర్‌ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో జరిగిన ఈవెంట్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు అఖిల్ సార్థక్ మాట్లాడుతూ, బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక ఒక మంచి ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాను. నాలుగేళ్లుగా ఇలాంటి ప్రాజెక్ట్ కోసం వెయిట్ చేస్తున్నా. వేరే లెవల్ ఆఫీస్ స్క్రిప్ట్ వినగానే నాకు పర్ఫెక్ట్ స్క్రిప్ట్ అనిపించింది. మా టీమ్ అంతా ఎంజాయ్ చేస్తూ ఈ సిరీస్ లో నటించాం. ఒక మంచి సిరీస్ తో మీ ముందుకు రాబోతున్నాం. డిసెంబర్ 12నుంచి ఆహాలో వేరే లెవెల్ ఆఫీస్ చూడండి. అన్నారు. నటి శుభశ్రీ మాట్లాడుతూ, ఫ్రెండ్స్ వెబ్ సిరీస్ నా ఫేవరేట్ వెబ్ సిరీస్. అలాంటి ఒక సిరీస్ లో నటించే అవకాశం వస్తే బాగుండేది అని అనిపించేది. ఆ క్రమంలో నాకు వేరే లెవెల్ ఆఫర్ వచ్చింది. స్క్రిప్ట్ విన్నప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. 50 ఎపిసోడ్స్‌గా ఈ సిరీస్ రాబోతోంది. మేమంతా సందడిగా షూటింగ్ చేశాం. ఇలాంటి సిరీస్ ఇప్పటిదాకా తెలుగులో రాలేదని చెప్పగలను. అన్నారు. నటుడు మిర్చి కిరణ్ మాట్లాడుతూ, పదేళ్ల రేడియోలో వర్క్ చేశాక..సినిమాల్లోకి వచ్చాను. ఇక్కడ షూటింగ్స్, యాక్టింగ్, కొన్నిసార్లు స్క్రిప్ట్ రైటింగ్ చేశాను. అయితే ఈ బిజీ షెడ్యూల్స్ వల్ల ఆఫీస్ వాతావరణం మిస్ అయినట్లు భావించా.అలాంటి టైమ్ లో వేరే లెవెల్ ఆఫీస్ ఆఫర్ వచ్చింది. దాంతో మళ్లీ 9 టు 5 ఆఫీస్ కు వెళ్లిన ఫీల్ కలిగింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్ అన్నారు. నటి స్వాతి చౌదరి మాట్లాడుతూ, ఆహాలో నేను చేస్తున్న ఫస్ట్ ప్రాజెక్ట్ ఇది. నా క్యారెక్టర్ ఫుల్ మాస్‌గా ఉంటుంది. మంచి ఫుడ్ లవర్ గా కనిపిస్తా. ఇంత మందితో నటిస్తున్నా..నన్ను కార్నర్ చేస్తారేమో అని భయపడ్డా. కానీ అంతా బాగా సపోర్ట్ చేశారు. వేరే లెవల్ ఆఫీస్ మీకు మంచి వ్యూయింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది అన్నారు. నటి వసంతిక మాట్లాడుతూ, ఈ సిరీస్‌లో నేను రమ్య అనే క్యారెక్టర్‌లో నటించాను. తను ఒక చిన్న ఊరు నుంచి నగరానికి వస్తుంది. తనకు కొన్ని లక్ష్యాలు ఉంటాయి. కానీ అవి రీచ్ అయ్యేందుకు కొందరుఅడ్డుపడతారు. వాటిని అధిగమించి రమ్య కోరుకున్నది ఎలా సాధించింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది అన్నారు.నటుడు మహేశ్ విట్టా మాట్లాడుతూ, వేరే లెవెల్ ఆఫీస్ వెబ్ సిరీస్ లో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. 50 ఎపిసోడ్స్ సిరీస్ ఇది. షూటింగ్ కోసం బిజీ బిజీగా కష్టపడుతున్నాం. మా డైరెక్షన్ టీమ్ అంతా బాగా సపోర్ట్ చేస్తున్నారు. వారందరికీథ్యాంక్స్ అన్నారు. నటుడు అఖిల్ వివాన్ మాట్లాడుతూ, వేరే లెవెల్ ఆఫీస్ సిరీస్‌లో నటించే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్. మా డైరెక్టర్ సెట్‌లో చాలా స్ట్రిక్ట్‌గా ఉండేవారు.



# మురికివాడ అమ్మాయిలు ఫ్యాషన్ డిజైనర్లు!



కేవలం కొన్ని సెకన్ల వీడియో! అందమైన లొకేషన్లు లేవు. అద్భుతమైన కెమెరా టెక్నీషియన్ల మాయ ఉండదు. ఆకట్టుకునే మేకప్ కూడా కనిపించదు. అయినా చూపు తిప్పుకోనివ్వట్లేదు కారణం కొందరు టీనేజర్లు ఆదీ మురికివాడల అమ్మాయిలు. వాకిలో స్ఫూర్తి నింపింది ప్రముఖ డిజైనర్ సవ్యసాచి ముఖర్జీ. భారతీయ వివాహాల్లో ఎరుపు రంగు ఉండే ప్రాముఖ్యం తెలుసా! శుభప్రదమంటూ చాలామంది వధువులు దాన్ని ఎంచుకుంటూ ఉంటారు. అందుకే ఆ రంగులో 'హెరిటేజ్ బ్రైడల్'కి పేరుతో వస్త్ర కలెక్షన్ తీసుకొచ్చారు సవ్యసాచి. మోడళ్లతో ఆకర్షించేలా ఫొటోషూట్స్ చేశారు. ఆ వీడియోను చూసి స్ఫూర్తి పొందిన లక్షలవు అమ్మాయిలు దాన్ని రీక్రియేట్ చేయాలనుకున్నారు. ఆలోచన బాగుంది సరే... మరి డబ్బులు, దుస్తులు, యాక్సెసరీలు ఎలా? వాళ్లేమీ డబ్బున్న వాళ్ల పిల్లలు కాదు. డిజైనింగ్ చదివే విద్యార్థులు అంతకన్నా కాదు... మురికి వాడల పిల్లలు మరి. అయితేనేం ఆవేమీ అడ్డుకాదు, ప్రతిభ ఉంటే చాలు అనుకున్నారు. చక్కగా సిద్ధమయ్యారు. మోడళ్లను మెరిపించేలా ర్యాంప్ వాక్ చేసి చూపరులను ఆకర్షించారు. ఆ అమ్మాయిల వయసు 1217 ఏళ్లలోపే! వాళ్లు వేసుకున్న దుస్తులను వాళ్లే డిజైన్ చేసుకున్నారు. అది కూడా ఎవరో ఇచ్చిన, చినిగిన దుస్తులనే అలా రీక్రియేట్ చేశారు. మేకప్, కొరియోగ్రఫీ... అన్నీ వాళ్లే. అన్నట్టు వీడియో తీసింది ఎడిట్ చేసిందిటీనేజర్లే! వయసు 15 ఏళ్లు. అయితేనేం బెరుకు లేదు. కెమెరా ఉందన్న తడబాటు లేదు. సరిగ్గా సవ్యసాచి డిజైన్లను తలపించేలా ఉంది. ఆ వీడియోను ఇన్నోవేషన్ ఫర్ చేంజ్ అనే ఎన్జీఓ తమ అధికారిక వెబ్‌సైట్లో పోస్ట్ చేసింది. ఇది ఈ పిల్లలకు తిండి, దుస్తులు, చదువు వంటి విషయాల్లో సాయపడుతోంది. కొద్దిరోజుల్లోనే వీళ్ల ప్రతిభ నెటిజన్లను ఆకర్షించడమే కాదు... సవ్యసాచి దృష్టిలోనూ పడింది. ఆయన ఖివిస్సర్‌ఖి అంటూ తన ఇన్‌స్టా హ్యాండిల్లో వాళ్ల వీడియోని పోస్ట్ చేశారు. దీంతో నెటిజన్ల నుంచి ఖిలాడిల్లినా చిన్న, గొప్ప అన్న తేడా లేదు, ఖిలీల్ ప్రతిభకు విలువ కట్టలేంఖి అంటూ ప్రశంసలు మొదలయ్యాయి. ఎంతోమంది ప్రముఖులు వీళ్ల ప్రతిభకు ముచ్చటపడిపోవారే! ఇదేకాదు, ఖిజ్జాక్ థీమ్ తోనూ మరో వీడియో చేసి ఇదే స్టైలులో మెప్పించారు. ఖిమాలో ప్రతిభ ఉంది. అది చూపించాలనుకున్నాం. మా ప్రయత్నం ఇంత మందిని ఆకర్షిస్తుందని ఊహించలేదు. మెడ మా తలరాతను మేం మార్చుకోగలమన్న నమ్మకం వచ్చిందిఖి అంటున్నారీ అమ్మాయిలు. ◻

# ఆమె గెలుపు ఓ ప్రత్యేకం..



**ప్రియాంక గాంధీ... భారత రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు! నెహ్రూ మునిమనవరాలు, ఇందిరాగాంధీ మనవ రాలు, రాజీవ్ కుమార్తె, రాహుల్ చెల్లెలు... ఇలా ఎన్నోరకాల గుర్తింపు! అయినా సరే, వయనాడ్ ఎంపీగా ఆమె గెలుపు ప్రత్యేకం. దాదాపు 4.1లక్షల మెజార్టీతో విజయం సాధించి లోక్ సభలో అడుగుపెట్టనున్నారు. ఈ సందర్భంగా...**

ఈ నేల నాది. ఈ మట్టిపై నా కుటుంబ రక్తం ఉంది. నేను తలవంచను, వెనక్కి తగ్గను... అంటూ పలుమార్లు కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేశారు ప్రియాంక. ఈ మాటలు ఆమె ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించడమే కాదు, నానమ్మ ఇందిర తెగువను గుర్తు తెస్తాయి. రాహుల్ కంటే రెండున్నరేళ్ల చిన్న ప్రియాంక. కొన్నాళ్లు దేహ్రాదూన్‌లోని వెల్హామ్ గర్ల్స్ స్కూల్లో చదివారు. ఆపై భద్రతా కారణాలతో సౌత్ దిల్లీలోని ఓ స్కూల్‌కు మారాల్సి వచ్చింది. ఇందిర హత్య తరువాత హోమ్ స్కూలింగ్ చేశారు. దిల్లీ విశ్వవిద్యాలయ పరిధిలోని జీసస్ అండ్ మేరీ కాలేజీ నుంచి సైకాలజీలో డిగ్రీ చేశారు. చిన్న పిల్లల మనస్తత్వం పై ఆసక్తితో చైల్డ్ సైకాలజీ చదవాలనుకున్నారు ప్రియాంక. కానీ, కుటుంబ బాధ్యతలతో ఆ పనిచేయలేకపోయారు. తర్వాత ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టీచర్‌గా పని చేశారు. ఆ సమయంలో నెలకు రూ.1,200 జీతం అందుకున్నారు. కొన్నాళ్లు రేడియో ఆపరేటర్‌గానూ విధులు నిర్వర్తించారు. 2010లో ఆమె బౌద్ధ అధ్యయనాల్లో ఏం పూర్తి చేశారు. ఇష్టమైన పని ఎంత చిన్నదైనా సరే చేయడానికి వెనకాడరామె.

**స్టార్ క్యాంపెయినర్...** భావోద్వేగాలను నియంత్రించు కోగలగడం నానమ్మ, అమ్మల నుండే నేర్చుకున్నానంటారు ప్రియాంక. తండ్రి మరణించినప్పుడే కాదు... రాజకీయంగా కఠినమైన సవాళ్లను ఎదుర్కొన్న సందర్భాల్లోనూ తాను స్థైర్యంగా ఉంటూ అమ్మ. అన్నలకు అండగా నిలబడ్డ. సోనియా అమేథీలో పోటీ చేసినప్పుడు తొలిసారిగా బహిరంగంగా కనిపించారు. అప్పటికి ప్రియాంక వయసు 27 ఏళ్లు. నేత చీర... బాబ్డ్ హెయిర్తో అచ్చం ఇందిరను గుర్తుచ్చారు. అప్పట్నుంచి కాంగ్రెస్ గణమంతా ఆమె తమ భవిష్యత్తు నాయకురాలుగా భావించడం మొదలుపెట్టారు. తర్వాత రాయ్‌బరేలీ ఎన్నికల ప్రచారంలో అమేథీకి ఢంకా.. బేటియా ప్రియాంక అనే నినాదంతో కార్యకర్తలు హోరెత్తించారు. 2004, 2009 లోక్‌సభ ఎన్నికల్లో సోనియా, రాహుల్ తరపున స్టార్ ప్రచారకర్తగా పనిచేశారు. అప్పై ఆ నియోజక వర్గ ప్రజలతో మమేకమైన తానెప్పుడూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకోలేదు. కానీ, 2014 తర్వాత, కాంగ్రెస్ పునరుజ్జీవానికి కేంద్ర బిందువుగా మారారు. కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో కీలక పాత్ర పోషించారు. పార్టీకి విజయాన్ని అందించారు. తాజా గెలుపుతో అందరి దృష్టినీ ఆకర్షించారు.

**నానమ్మ పోలికలు...** తలకట్టు, చీరకట్టే కాదు... పోలికలు, ఆహారం, హావభావాలు... ఇలా చాలా విషయాల్లో నానమ్మ ఇందిరను పోలి ఉంటారు. ప్రియాంక, వ్యక్తిత్వం, రాజకీయ వ్యూహాలు, ప్రసంగ నైపుణ్యాలు, రాజకీయ చతురతలోనూ ఆ ఐరన్ లేడీనే గుర్తుతెస్తారు. అందుకేనేమో ఒకప్పటి తరం మహిళలు ప్రియాంకను ఇప్పటికీ ఇందిరమ్మగానే భావిస్తారు.

ప్రియాంక మంచి వక్త. హిందీలో అనర్గళం మాట్లాడతారు. అమితాబ్ బచ్చన్ తల్లి తేజీ బచ్చన్ ఇందిరకు మంచి స్నేహితురాలు. తండ్రి హరివంశ్‌రాయ్ బచ్చన్ ప్రసిద్ధకవి. వారి దగ్గరే ప్రియాంక హిందీ నేర్చుకున్నారు. కవితలు చదవడం పదబంధాలను సందర్భోచితంగా అలవాటుగా మార్చుకున్నారు. ఇదే ఆమెను ప్రజల్లో చొచ్చుకెళ్లేలా చేస్తోంది. ప్రేమగా మాట్లాడటమే కాదు... అవసరమైనప్పుడు కోపాన్నీ ప్రదర్శించగలరు ఇందిరలానే. ప్రియాంకకు ఆదితో అనుబంధం ఎక్కువే ఆమెలానే చేనేత చీరల్ని ఇష్టపడతారు. నానమ్మ కట్టినవి ఎంతో ఇష్టంగా కడుతుంటారు.

**సగటు తల్లిగా...** తల్లి సోనియాలానే ప్రియాంక వ్యక్తిగత జీవితంలో గోప్యత కోరుకుంటుంది. అందరూ ఆమె రాజకీ అరంగేట్రంకోసం ప్రస్తుతం తరుణంలో. తన చిన్ననాటి స్నేహితుడు రాబర్ట్ వాద్రాను వివాహం చేసుకున్నారు. అబ్బాయి రైహాన్, అమ్మాయి మిరాయాల్ని చూసుకోవడం కోసమే చాలాకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రియాంకకు వంట చేయడం, ఫొటోగ్రఫీ అంటే అమితాసక్తి. ముఖ్యంగా వైల్డ్‌లైఫ్ని తన కెమెరాలో బంధించడానికి ఇష్టపడతారు. ఏ కాస్త ఖాళీ దొరికినా ఇంటినీ, వంటగదినీ చక్కబెడతారట ప్రియాంక. పిల్లలకు నచ్చిన వంటకాలను చేస్తారు. ఎన్ని పనులున్నా.. సగటు ఇల్లాలిగా, తల్లిగా తన బాధ్యతను నిర్వర్తించడంలో ఏ మాత్రం వెనకడుగు వేయరు. ప్రియాంక ఏం చేసినా క్రేజ్ ఎక్కువ. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటారు. ఆమె ట్విటర్ ఖాతా తెరిచినప్పుడు 24 గంటల్లో 2 లక్షల మంది ఫాలో అయ్యారట. అది సరిపోదు ఆమె కరిష్మా తెలియడానికి! ◻

# స్ట్రింగ్ బీన్స్ పోషకాహారం..



కూరగాయలతో బిర్యానీ చేయాలన్నా, కుర్మా కావాలన్నా... అందులో నాలుగైనా బీన్స్ రావాల్సిందే. కానీ, ఇలా ప్రత్యేక వంటకాల్లోనే... తరచూ తినే డైట్‌లోనూ చేర్చుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు. ఎందుకంటారా? పచ్చని కూరగాయల్లో పోషకాలు పుష్కలంగా ఉండే గ్రీన్ బీన్స్ కూడా ఒకటి. వీటినే స్ట్రింగ్ బీన్స్, స్నాప్ బీన్స్ అని కూడా అంటారు. వీటిలో విటమిన్ ఏ, సి, కె, ఫోలిక్ యాసిడ్, మాంగనీస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాయల్లోని యాంటీ ఆక్సిడెంట్లు... శరీరానికి హానికారక మైన ఫ్రీరాడికల్స్ ని తగ్గిస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. గ్రీన్ బీన్స్‌లో ఉండే ఫైబర్, పొటాషియం, ఫోలేట్లు హైపర్టెన్షన్‌ను నియంత్రిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గించి గుండెనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. అలానే, విటమిన్ కె, మాంగనీస్లు ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. మధుమేహ స్థాయుల్ని అదుపులో ఉంచుతాయి. ఆ బీన్స్‌లోని ఫైబర్‌మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆరోగ్యకరమైన గట్ ఫలితాలను పెంచు తుంది. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపరుస్తుంది. ◻

# మసాలా స్వచ్ఛమేనా ?

భారతీయ వంటకాల గుణాలున్నవే... ఎన్నో నివేదికలు చెబుతున్న మాట ఇది. విదేశీయులు మన ఆహార తయారీకి ముచ్చట పడుతుంటారు. వంటలు ఆకర్షించేలా కనిపించడానికీ, రుచి, సువాసనలూ పెంచడానికి ఎన్నెన్ని మసాలాలు వాడుతుంటామో! వాటిని సమపాళ్లలో వాడటం ఒక మ్యాజిక్కే! కానీ అవి ఆరోగ్యకరమేనా? కల్తీ... ఈ మధ్య ఎక్కువగా వినబడుతున్న మాట.



మిగతాకీ సరిలెమ్మని ఊరుకోవమో కానీ మనం జీవించడానికే, ఆరోగ్యంగా ఉండటానికీ అవసరమైన ఆహారమే కల్తీ అయితే? అనారోగ్యాలను కొని తెచ్చుకున్నట్టే ఒకప్పుడు ఇంట్లోకి అవసరమైనవన్నీ మహిళలే స్వయంగా సిద్ధం చేసుకునేవారు. ఇంట్లో చేసుకునే ఓపిక లేకో... సరిగా కుదరడం లేదనో బయట కొనుక్కోవడం మామూలైంది. కళ్లకు ఆకర్షితులయ్యేలా కనపడుతున్నా వాటిల్లో చెక్క పొట్టు, యాసిడ్స్, జంతునూనెలు... ఏమేం ఉంటున్నాయో ఊహించుకుంటేనే గుండెల్లో భయం పుడుతుంది. అందుకే పరీక్షించుకోవాలి. సరైనదని అనిపిస్తేనే వాడాలి.

**దాల్చినచెక్క..** ఇదీ మందులగానే. సాధారణంగా ఇది పలుచగా ఉంటుంది. అలా లేకుండా మందంగా మల్టిపుల్ లేయర్లతో ఉంటే నకిలీదని గుర్తించాలి.

**మసాలాలు...** దానియాలు, జీలకర్ర, సాంబారు పొడి అని ఎన్నెన్ని తెచ్చుకుంటాం! అవి కల్తీయా కాదా అని తెలుసుకోవాలంటే.. ఏదైనా పాత్రలో నీటిని తీసుకుని, దానిలో ఈ పొడులను వేయండి. నీటిపై తేలితే చెక్క పొట్టు కలిసినట్టే లేదా అయోడిన్ ద్రావణం ఒక చుక్క వేసి చూడండి. నీలం రంగులోకి మారితే పిండి కలిపారని అర్థం.

**లవంగం:** వీటి నుంచి తీసిన గిరాకీ ఎక్కువ. వీటినీ నీటిలో వేయండి. మంచివైతే వీటిలోని నూనెల కారణంగా మునిగిపోతాయి. తేలుతున్నాయంటే మాత్రం నూనెలుతీసిన వాటిని అమ్మారన్నమాటే .

**కుంకుమపువ్వు**: స్వీట్లకు రంగులద్దడం కోసమనీ.. అందానికి మంచిదనీ ధర ఎక్కువైనా వాడుతుంటాం. ఇంత ఖర్చు పెట్టి అది నకిలీదైతే? ఒక రేకను తీసుకుని వేళ్ళల మధ్య నలపండి అసలైన కుంకుమపువ్వు రేక గట్టిగా ఉంటుంది. వేళ్లకు రంగునిచ్చినా చాలా కొద్ది పరిమాణంలోనే. అలా కాకుండా తేలిగ్గా


# పిల్లల ప్రశ్నలకు సమాధానాలు..



**నిత్య జీవితంలో అలెక్సా ప్రముఖ పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే.** పిల్లలు అడుగుతున్న ప్రశ్నల్లో కొన్నింటికి సమాధానాలు తెలియక ఎక్కువ శాతం మంది తల్లిదండ్రులు సాంకేతికతను వినియోగిస్తు న్నారట. అమెజాన్ అలెక్సా నిర్వహించిన ఓ అధ్యయ నంతో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆరు నగరాల కు చెందిన తల్లి దండ్రులు ఉన్నారు. వీరిలో 54 శాతం మంది తమ పిల్లల పక్ష ప్రశ్న లకు తక్షణ సమాధానాలు తమవద్ద లేదని చెప్పారు. మూడు శాతం మంది మాత్రం అప్పటి పిల్లల ప్రశ్నలకు స్పందించలేదు. ఇక మిగిలినంత మంది మీకు సమాధానాలు తెలియకపోయినా తక్షణమే వాటిని గూగుల్‌లో వెతికి మరీ తమ చిన్నారులను సంతృప్తి పరుస్తున్నారు. 80 శాతం కంటే ఎక్కువమంది పేరెంట్స్ సమాధానాలివ్వ డానికి తరచూ సాంకేతికతను వినియోగించడమే కాకుండా, తమ పిల్లలను ప్రపంచ జ్ఞానాన్ని పెంచుకోవా లంటూ ప్రశ్నలు అడగమని కూడా ప్రోత్సహిస్తున్నట్లు సర్వేలో తేలింది.

కారునెలా తయారుచేస్తారు, విశ్వం ఎంత పెద్దది, విమానం ఎలా ఎగురుతుంది. చేపలు నీటి కింద ఎలా ఊపిరి పీల్చుకుంటాయి వంటి ప్రశ్నలకు తల్లిదండ్రులు కొంతవరకు సాంకేతికతను ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు. ఇక తల్లిదండ్రులకు పనిచేయాలి, మేమెందుకు కూరగాయలు కడగాలి వంటి పిల్లల ప్రశ్నలకు సమాధానాలు వెంటనే చెబుతున్నారట. టీవీ చూస్తున్నప్పుడు ఆసక్తిగా పిల్లలెక్కువ ప్రశ్నిస్తారని, మరికొందరైతే ప్రయాణం చేస్తున్నప్పుడు, చదువుకుంటున్న ప్పుడు, పెద్దవాళ్ల సంభాషణ లు విన్నప్పుడు మధ్యలో తమ సందేహాలను తీర్చుకోవడానికి చూస్తున్నారని తెలిసింది. ఏదిఏమైనా చిన్నారు ల్లో తలెత్తే ప్రశ్నల న్నింటికీ తగిన సమాధానాలిచ్చి వారిని ప్రోత్సహిస్తేనే చదువులోనూ ముందుంటారు. ◻

# కలుషిత వాతావరణంలో చర్మం..



**మేని మెరుపుకి..!** వాతావరణం కాలుష్యం వల్ల ముఖంపై పేరుకున్న మురికి, జిడ్డును వదిలించుకోవడానికి కొబ్బరి/బాదం/ఆలివ్ నూనెతో మర్దన చేసుకోవాలి. ఈ ప్రక్రియ వల్ల చర్మం తేమగానూ మారుతుంది.

◆.స్క్రాబ్ చేసుకోవడం వల్ల కూడా చర్మం పునరుత్తేజితమవుతుంది. ఈ కాఫీ పొడి, చక్కెర, ఓట్మీల్.. వంటి పదార్థాలతో తయారుచేసిన స్క్రాబ్స్ ని ఉపయోగించడం వల్ల మూసుకు పోయిన చర్మ రంధ్రాలు తెరుచుకొని అందులో పేరుకున్న మురికి తొలగి పోతుంది.

◆ ఇంట్లో తయారు చేసుకున్న ఫేస్‌మసలతో పాటు.. మార్కెట్లో సహజసిద్ధమైన పదార్థాలతో తయారైన మాస్క్‌లు దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగిస్తే తక్షణమే మెరుపును సొంతం చేసుకోవచ్చు.

◆. ఇక పండగ హడావిడి, వాతావరణ కాలుష్యం కారణంగా అలసిన కళ్లను తిరిగి పునరుత్తేజితం చేసుకోవాలంటే.. చల్లటి రోజ్వాటర్లో ముంచి పిండిన కాటన్ బాల్ని కళ్ల కింద పావుగంట పాటు ఉంచుకుంటే సరి!

◆ చర్మాన్ని పునరుత్తేజితం చేసు కునేలా మేకప్కి కూడా దూరంగా ఉండటం మంచి దంటున్నారు నిపుణులు. ఫలితంగా చర్మ రంధ్రా లు మూసుకు పోకుండా, మృతకణాలు ఏర్పడకుండా జాగ్రత్తపడవచ్చు.

**జుట్టు ఆరోగ్యానికి ఇవి ..**

◆ టపాసుల పొగ వల్ల జుట్టు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ముఖ్యంగా దీని ప్రభావం కారణంగా పొడిబారిపోయిన జుట్టు తిరిగి మెరిపించాలంటే కుదుళ్ల నుంచి జుట్టు చివర్ల వరకు నూనెతో మర్దన చేయడం మంచిదంటున్నారు నిపుణులు. ఫలితంగా కుదుళ్లూ తేమను సంతరించుకుంటాయి.

◆.షాంపూ తర్వాత జుట్టును కండిషనింగ్ చేయడం తప్పనిసరి. ఇంట్లో లభించే కలబంద గుజ్జు, పెరుగు.. వంటి పదార్థాలతో పాటు హెయిర్ సీరమ్స్ కూడా వాడవచ్చు.

◆ ఇప్పటికే పొడిబారిపోయి దెబ్బతిన్న జుట్టుపై హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడితే కేశాల ఆరోగ్యం మరింతగా దెబ్బతింటుంది. కాబట్టి ఎవరైనా వీటికి దూరంగా ఉండటం మంచిది. ◆ ఇక వీటితో పాటు నీళ్ల, జ్యూసులు.. వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా

# ఇవి సన్నబడాలంటే..

అందరి శరీరాకృతులు ఒకేలా ఉండవు. కొందరు సన్నగా, నాజూగ్గా ఉంటే.. మరికొందరు లావుగా ఉంటారు. ఇంకొందరికైతే శరీరమంతా సన్నగా.. కానీ తొడలు మాత్రం కాస్త లావుగా ఉంటాయి. దీనికి కారణం ఈ ప్రదేశంలో పేరుకుపోయిన కొవ్వులే! ఇక జీన్ లాంటి బిగుతైన దుస్తులు వేసుకోవడం వల్ల ఇవి మరింత లావుగా కనిపిస్తాయి. ఫలితంగా దీని కోసం ఉంటుంది. ఈ తొడల భాగంలో పేరుకుపోయిన కొవ్వు కరగాలంటే ఈ చిట్కాలు పాటించాలని నిపుణులు భావిస్తున్నారు.

◆ సైక్లింగ్ చేయడం వల్ల కాళ్లు, తొడలపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. దీనివల్ల తొడ భాగంలో పేరుకున్న కొవ్వు కరిగిపోతుంది. కాబట్టి సైక్లింగ్ రోజువారీ వ్యాయామాల్లో భాగం చేసుకోవాలి. అలాగే దగ్గరి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే కార్లు, బైకులు కాకుండా సైక్లింగ్ వెళ్లడం మంచిది.




◆ మన శరీరంలో కొన్ని జీవక్రియలు నీటితో ముడిపడి ఉంటాయి. నీళ్ల సరిగా తాగకపోతే డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది.. జీవక్రియలు మందగించే అవకాశం ఉంటుంది. శరీరంలో కొవ్వులు పేరుకుపోవడానికి ఇదీ ఓ కారణమే! కాబట్టి తగినన్ని నీళ్ల తాగుతూ శరీరాన్ని ఎప్పుడూ తేమగా ఉంచుకోవాలి. ◆. పై అంతస్తులకు వెళ్లడానికి లిఫ్ట్, ఎస్కలేటర్ల వాడకం తగ్గించి.. మెట్లను ఉపయోగించుకోవాలి.. దీనివల్ల తొడ కండరాలు చురుగ్గా పనిచేస్తాయి. ఫలితంగా ఈ భాగంలో కొవ్వు నిల్వలు తగ్గే అవకాశం ఉంటుంది.

◆ పోషకాలు ఎక్కువగా... క్యాలరీలు తక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో క్యాలరీలు తగ్గ బరువు తగ్గే అవకాశం ఉంటుంది. నుండి తొడ భాగంలో పేరుకొన్న కొవ్వు నిల్వలూ కరిగిపోతాయి.

◆గోడకుర్చీ వేసినట్లుగా కూర్చొని బరువులెత్తడం (స్క్వాట్స్) వల్ల కూడా తొడ భాగంలోని కొవ్వును సులభంగా కరిగించుకోవచ్చు. ఇలా ప్రతిరోజూ చేయడం వల్ల సమస్య నుంచి క్రమక్రమంగా ఉపశమనం కలుగుతుంది.

◆.గడ్డి మీద నడవడం, జాగింగ్ చేయడం వల్ల కేవలం తొడల భాగంలోనే కాకుండా.. శరీరంలో పేరుకుపోయిన అదనపు క్యాలరీలు, కొవ్వులు కరిగి ఫలితంగా బరువు తగ్గుతుంది. ఈ వ్యాయామాలు ఉదయం చేయడమే మంచిది. ఎందుకంటే ఉదయం పూట గాలిలో ఆక్సిజన్ ఎక్కువగా ఉంటుంది. తాజా గాలిని పీల్చుకోవడం వల్ల శరీరంలోని క్యాలరీలు త్వరగా కరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



◆ తొడ భాగంలో కొవ్వును కరిగించడానికి ఉపకరించే పరికరం.. లెగ్ ఎక్స్ టెన్షన్ మెషీన్. పరిశీలన కాళ్లను నెమ్మదిగా ముందుకు చాపుతూ తిరిగి వెనక్కి తీసుకోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. త్వరగా తగ్గాలని వేగంగా చేస్తే తొడల భాగంలో కండరాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. అందువల్ల నెమ్మదిగా, జాగ్రత్తగా ఈ వ్యాయామం చేయాలి.

◆.ఫుట్బాల్, బాస్కెట్బాల్.. వంటి ఆటలేవైనా వచ్చా? అయితే ప్రతిరోజూ ఫ్రెండ్స్ కలిసి కాసేపు ఆడండి. ఫలితంగా ఎంజాయ్‌మెంట్‌తో పాటు తొడ భాగంలో కొవ్వు కూడా కరుగుతుంది.

◆ శరీరంలోని ప్రతి కండరం దృఢంగా మారడానికి సరైన వ్యాయామం ఈతకొట్టడం. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగి నాజూగ్గా తయారుకావచ్చు. తొడ భాగంలో కొవ్వు కరగడానికి స్విమ్మింగ్. ◻

# కార్తికమాస ఉపవాసం



కార్తిక మాసం **నెలరోజులు** చేయాల్సిన విధులను, వ్రతాలను కార్తిక పురాణం చూస్తోంది. రోజూ అర్చన, అగ్ని పూజ నిర్వహించాలి. సాయంత్రంపూట విధిగా ఆలయంలో దీపం పెట్టి దేవుడికి నైవేద్యాలను సమర్పించి స్తుతించాలి. ఇలా కార్తికమాసం మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు చెయ్యాలి. కార్తిక పురాణంలో రెండో అధ్యాయంలో వశిష్టుడు కార్తిక సోమవారం వ్రతం గురించి చెప్పాడు. ఉపవాసం, ఏకభుక్తం, నక్తం, అయాచితం, స్నానం, తిలాదానం అనే ఆరు రకాలుగా సోమవార వ్రతం ఉంటుంది. కార్తిక సోమవారంనాడు పగలంతా భోజనం చేయకుండా ఉపవాసంతో గడిపి సాయంత్రం వేళ శివాభిషేకం చేసి నక్షత్ర దర్శనం అయ్యాక తులసి తీర్థాన్ని మాత్రమే సేవించటం ఉపవాసంగా చెబుతారు. అలా చేయటం సాధ్యం కానివాళ్లు ఉదయం పూట యథాప్రకారం స్నాన, దాన, జపాలను చేసి మధ్యాహ్నం భోజనం చేసి రాత్రికి మాత్రం శివ తీర్థాన్నో, తులసి తీర్థాన్నో ఏదో ఒకటి మాత్రం స్వీకరిస్తారు. ఇలా చేయడాన్ని ఏకభుక్తం అని అంటారు. పగలంతా ఉపవాసంతో గడిపి రాత్రి నక్షత్ర దర్శనం చేసిన తరువాత భోజనం చేయడాన్ని నక్తం అంటారు. తమకు తాము భోజనం కోసం ప్రయత్నించకుండా ఎవరైనా పిలిచి భోజనం పెడితే తినవచ్చు. దీన్నే ఆయాచితం అని పిలుస్తారు. ఉపవాసం, ఏకభుక్తం, నక్తం, అయాచితం అనే నాల్గింటిలో ఏదీ చెయ్యలేని వారు కార్తిక సోమవారం సాంప్రక స్నాన జపాదులు చేయవచ్చు. మంత్రాలు, జపాలు కూడా తెలియని వాళ్లు నువ్వు దానం చేసినా సరి పోతుంది. దీన్నే తిలాదానం అంటారు. ఈ ఆరు విధానాల్లో కనీసం ఏదో ఒకటైనా ఆదరించి తీరటం శ్రేయస్కరమని శివపురాణం చెబుతోంది. ◻



ఆధ్యాత్మికం

# జ్ఞాపకశక్తి తగ్గుతుందా..



వయసు పైబడే కొద్దీ చాలామంది మహిళలను వేధించే సమస్య... డిమెన్షియా. అందుకు స్లీప్ అప్నియా (నిద్రలో శ్వాస ఆగిపోతుండడం, గురక... వంటి లక్షణాలు)నే కారణమని యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్ చేసిన తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. 50ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు 18వేలమంది అమెరికన్లపై ఈ పరిశోధనలు చేశారు. స్లీప్నియా ఉన్న చాలామందిలో డిమెన్షియా కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతేకాదు, మగవారితో ప్రస్తుతం ఆడవాళ్ళు ఎక్కువగా దీ బారిన పడుతున్నారట. డిమెన్షియాకు అనేక కారణాలు ఉన్నాయి. స్లీప్ అప్నియా ఉన్న వారికి భవిష్యత్తులో డిమెన్షియా వచ్చే ముప్పు అధికంగా ఉందట. ఈ రుగ్మతల మధ్యస్థంగా ఉన్నా కూడా హృద్రోగం, ఇన్సోమ్నియాలతోపాటు మెదడు పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశకు చేరువయ్యేకొద్దీ మహిళల్లో ఈస్ట్రోజన్ హార్మోను తగ్గుతుంది. అది జ్ఞాపకశక్తి, నిద్ర, భావోద్వేగాలు... వంటివాటిపై ప్రభావం చూపి, మెదడు పనితీరును దెబ్బతీస్తుందట. పోస్ట్ మెనోపాజ్ దశలో ఈ రుగ్మత మరింత పెరుగుతుందట. కాబట్టి, మహిళలు ముందుగానే ఈ లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకోవడం అత్యవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ◻

# భారత్ చేతిలో ఆస్ట్రేలియా చిత్తు




## 295 పరుగుల తేడాతో టీమిండియా భారీ విజయం

**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక, టీమిండియాకు కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో భారత్ బోణీ కొట్టింది. పెర్త్ వేదికగా ఆసిస్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా భారీ విజయం సాధించింది. అస్ట్రేలియా గడ్డపై టీమిండియా ఏకంగా 295 పరుగుల తేడాతో అతిథ్య జట్టును చిత్తు చేసింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సోమవారంతో ముగిసి తొలి టెస్టులో 1-0తో అధిక్యంలో నిలిచింది. భారత్ విధించిన 534 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా ఓవర్ నైట్ స్కోరు 12/3తో నాలుగో రోజు సోమవారం అట ప్రారంభించిన అసీస్ 238 పరుగులకు అలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా 3 వికెట్లు, సిరాజ్ 3 వికెట్లు, వాషింగ్టన్ సుందర్ 2 వికెట్లు, నితిశ్‌రెడ్డి, హర్షిత్ రాణా చెరో వికెట్ పడగొట్టారు. ఇక ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. అందుకు తగినట్లుగానే ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే అలౌట్ అయింది.

అ తర్వాత తొలి ఇన్నింగ్ అడిన అస్ట్రేలియా భారత్ పేసర్ల ధాటికి 104 పరుగులకే కుప్పకూలింది. టీమిండియా తరపున బుమ్రా 30 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగుల అధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కెఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్ అద్భుతమైన అరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 201 పరుగుల భాగస్వామ్య తర్వాత రాహుల్ 77 పరుగుల వద్ద ఔటయ్యాడు మరోవైపు 297 బంతులు ఎదుర్కొన్న జైస్వాల్ 3 సిక్సర్లు, 15 ఫోర్లతో 161 పరుగులు చేశాడు. నాలుగో నంబరులో బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ 143 బంతుల్లో సెంచరీ చేశాడు. దీంతో టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 487 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. దీంతో 534 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అసీస్‌కు బుమ్రా షాక్ ఇచ్చాడు. ఫలితంగా 3వ రోజు అట ముగిసే సమయానికి అసిస్ 12 పరుగుల వద్ద 3 వికెట్లు కోల్పోయింది. ఇక నాలుగో రోజు సోమవారం ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శించారు ఈ దశలో 89 పరుగుల వద్ద బుమ్రా ట్రావిస్ హెడ్ వికెట్‌ను పడగొట్టగా, నితీశ్‌రెడ్డి బౌలింగ్‌లో మిచెల్ మార్ష్ 47 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ రెండు వికెట్లు పడగొట్టిన టిమిండియా బౌలర్లు మళ్లీ మ్యాచ్‌పై పట్టు సాధించి, అస్ట్రేలియా జట్టును 238 పరుగులకే అలౌట్ చేశారు.

కాగా ఇంతకు ముందు 1977లో మెల్‌బోర్న్‌లో జరిగిన టెస్టులో టీమిండియా 222 పరుగుల తేడాతో గెలుపొందగా, సరిగ్గా 47 ఏళ్ల తర్వాత ఇప్పుడు 295 పరుగుల తేడాతో భారత్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది.




## బిసిసిఐ, పిసిబి మధ్య పెరుగుతున్న అంతరం

### ఛాంపియన్స్ ట్రోఫీపై బిగిస్తున్న పీటముడి

### నేటి ఐసిసి అంతర్గత సమావేశం జరిగేనా?

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీపై భారత్, పాకిస్థాన్ మధ్య పీటముడి బిగుసుకుంటోంది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రతిపాదనకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ససేమిరా అంటుండటంతో ఈ రెంటి మధ్య అంతరం పెరిగిపోతోంది. ఫలితంగా ఛాంపియన్స్ ట్రోఫీ చుట్టూ అనిశ్చిత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యను అధిగమించేందుకు ఈ నెల 26న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) బిసిసిఐ, పిసిబిలతో అత్యవసర సమావేశం జరపాలని నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. ఇందులో ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందా లేదా అనేది ఆసక్తికరమైంది. వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా జరగాల్సి న ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం భద్రతా కారణాల దృష్ట్యా ఆ దేశ పర్యటనకు టీమిండియాకు బిసిసిఐ అనుమతి ఇవ్వలేదు. అయితే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తే ఆడుతామని భారత్ స్పష్టం చేసింది. ఇదే సమయంలో పాక్‌కు వచ్చితీరాల్సిందేనని, హైబ్రీడ్ మోడల్‌కు అవకాశం లేదని బిసిబి తేల్చిచెప్పడంతో ఛాంపియన్స్ ట్రోఫీపై వివాదం తలెత్తింది. దీంతో ఈ నెల 11న జరగాల్సిన ఛాంపియన్‌న ట్రోఫీ ఈవెంటన్‌ను ఐసిసి రద్దు చేసింది. అయినా కూడా బిసిసిఐ, పిసిబి మధ్య ఈ సమస్య కొలిక్కి రాకపోగా, రానురాను మరింత జఠిలమవుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఐసిసి రంగంలోకి దిగి అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలని భావిస్తోంది. ట్రోఫీ వేదిక ఖరారు చేసే విషయమై దాయాది బోర్డులను ఒప్పించడమే ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది. ఇంకా ఈ ట్రోఫీ నిర్వహణ విషయంలో భద్రత, హోస్టింగ్ హక్కులు, హైబ్రిడ్ ప్రతిపాదనలపై ఏర్పడిన భిన్నాభిప్రాయలను ఒక కొలిక్కి తీసువచ్చే లక్ష్యంగా ఐసిసి ఈ నిర్ణయం తీసుకుంది. మరోపక్క ఐసిసి ప్రాధాన్యమైన ఈవెంట్ షెడ్యూల్‌ను తక్షణం ఖరారు చేయాలని ప్రసార కర్తల నుండి భారీ వత్తిడి ఎదురవుతుండటంతో, ఈ సమావేశంలో టోర్నమెంట్‌ను పాకిస్థాన్‌ల కొనసాగించాలా లేదా భారత్‌తో ఆడే మ్యాచ్‌లను హైబ్రిడ్ మోడల్‌ను అనుసరించాలా అనే అంశంపై ఒక కొలిక్కి వచ్చేలా ప్రయత్నాలు చేసేందుకే ఈ భేటీని నిర్వహిస్తున్నట్లు ఐసిసి వర్గాలు వెల్లడించాయి. అయితే దీన్ని పిసిబి ఖండించింది. తమకు బిసిసిఐ లేదా, ఐసిసి నుండి ఏ విధమైన సమావేశంపై సమాచారం తమకు అందలేని పిసిబి ప్రకటించింది. దీంతో ఈ వివాదం మళ్లీ మొదటికి వస్తుందా లేక పరిష్కారం దొరుకుతుందా అనేది సందిగ్ధంగా తయారయింది.

## 9 యేళ్ల తర్వాత పాక్‌పై జింబాబ్వే విజయం




**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు విజయం సాధించింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 80 పరుగుల తేడాతో పాక్ ఓటమిపాలైంది. తద్వారా పాకిస్థాన్‌పై తొమ్మిదేళ్ల తర్వాత వన్డే మ్యాచ్‌లో జింబాబ్వే విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 40.2 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌట్ అయింది. ఎన్‌గరావా 52 బంతుల్లో 48 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సికిందర్ రజా 56 బంతుల్లో 39 పరుగులు, 6 ఫోర్లు, మరుమని 29 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, సేన్ విలియమ్స్ 23 పరుగులు, 2 ఫక్షర్లు, 2 సిక్స్‌లు చేసి రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో సల్మాన్ అఘా 3/42, ఫైజుల్ అక్రమ్ 3/24తో ఆకట్టుకున్నారు. ఈ నేపథ్యంలో 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 21 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి స్వల్పంగా 60 పరుగలకే పరిమితమైంది. ఈ దశలో వర్షం రావడంతో ఆట సాధ్యపడలేదు. అప్పటికీ డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం విజయ సమీకరణానికి పాకిస్థాన్ 80 పరుగులు వెనుకబడి ఉంది. జింబాబ్వే బౌలర్లలో ముజంబాని 2 వికెట్లు,, సీన్ విలియమ్స్ 2 వికెట్లు, సికిందర్ రజా 2 వికెట్లు చొప్పున పడగొట్టారు. కాగా చివరిసారిగా జింబాబ్వే 2015లో పాకిస్థాన్‌ను ఓడించింది. ఇక ఈ మ్యాచ్‌లో 39 పరుగులు, 7 పరుగులకు 2 వికెట్లు తీసి ఆల్ రౌండర్ ప్రదర్శన చేసి జింబాబ్వే గెలుపులో కీలక పాత్ర పోషించిన సికిందర్ రజా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

## భారత్‌కు ఎటిపి ఛాలెంజర్ టైటిల్




**న్యూఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఛాలెంజర్స్ టోర్నమెంట్‌లో భారత్‌కు టైటిల్ దక్కింది. భారత్ టెన్నిస్ ద్వయం రిత్విక్‌చౌదరి-ఎన్ శ్రీరామ్ బాలజీ ఇటలీలో జరిగిన ఎటిపి ఛాలెంజర్స్ టోర్నమెంట్‌లో అద్భుత విజయంతో టైటిల్‌ను సొంతం చేసుకుంది. పురుషుల డబుల్స్‌ఫైనల్లో భారత్ జోడీ 6-3, 2-6, 12-10తో పోర్చుగీస్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కాబ్రల్-ఫ్రెంచ్‌కు చెందిన థియో అర్రిబగె జంటను ఓడించింది. తొలి సెట్‌ను అలవోకగా నెగ్గిన భారత్ ద్వయం, రెండో సెట్‌లో వెనుకంజ వేసినా నిర్ణయాత్మక మూడో సెట్‌లో తిరిగి పుంజుకుని టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు.




భువనేశ్వర్ కుమార్




ఆకాశ్‌దీప్



దీపక్‌చాహార్



ముకేష్ కుమార్

## భారీ ధర పలికిన పేసర్లు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి మెగా వేలంలో భారత్ ఆటగాళ్లపై కాసుల వర్షం కురిసింది. సోమవారంతో ముగిసిన రెండో రోజు మెగా వేలంలో భారత్ పేసర్లు భారీ ధరపలికారు. అయితే ఇదే సమయంలో పలువురు భారత్ ఆటగాళ్లకు నిరాశే మిగిలింది. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు మంచిధర దక్కింది. కనీసధర 2 కోట్ల రూపాయలతో వేలంలోకి రాగా, రాయల్ చాలెంజెర్స్ బెంగుళూరు భువనేశ్వరన్‌ను 10.75 కోట్లకు సొంతం చేసుకుంది. దీపక్ చాహార్ కూడా భారీ ధర పలికాడు. అతడి ధర 2 కోట్ల రూపాయలు కాగా, ముంబయి ఇండియన్స్ 9.25 కోట్లకు దక్కించుకుంది. మరో భారత్ పేసర్ ముఖేష్ కుమార్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ 8 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్‌కూడా భారీ ధర దక్కించుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్ 8 కోట్ల రూపాయలకు చేజిక్కించుకుంది. ఇక దక్షిణాఫ్రికా పేస్ ఆల్ రౌండర్ మార్కో యాన్సెన్‌ను పంజాబ్ కింగ్స్ 7 కోట్ల రూపాయలకు తీసుకుంది. తుషార్ దేశ్‌పాండేను రాజస్థాన్ రాయల్స్ 6.50 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. భారత్ ఆల్ రౌండర్ కృనాల్ పాండ్యాను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు 5.57 కోట్లకు కైవసం చేసుకుంది. ఆఫ్ఘనిస్థాన్ ఆఫ్ స్పిన్నర్ గజన్ ఫర్ కనీస ధర 75 లక్షల రూపాయలు కాగా, ముంబయి ఇండియన్స్ అతడిని 4.80 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక రెండో రోజు వేలంలో భారత్ ఆటగాళ్లు అజింక్య రహానే, పృథ్వీషా, మయాంక్ అగర్వాల్, శార్దూల్ ఠాకూర్, కేఎస్ భరత్ అన్‌సోల్డ్‌గా మిగిలారు. వీరిని తీసుకునేందుకు ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు.

### అన్‌సోల్డ్‌గా మరికొందరు
### ముగిసిన ఐపిఎల్ మెగా వేలం


## సెన్సెక్స్, నిఫ్టీలకు బ్యాంకింగ్ మద్దతు

**ముంబై, నవంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మహారాష్ట్రలో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన నేపథ్యంలో సూచీలు వరుసగా రెండో రోజూ రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ మళ్లీ 18వేల ఎగువకు చేరింది. నిఫ్టీ 24,200 పాయింట్ల ఎగువన స్థిరపడింది. ఉదయం సెన్సెక్స్ 80,193.47 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే ట్రేడయింది. ఇంట్రాడేలో 1300 పాయింట్లకుపైగా లాభపడి 80,473.08 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి, చివరికి 992.74 పాయింట్ల లాభంతో 80,109.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 314.65 పాయింట్ల లాభంతో 24,221.90పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ కాస్త బలపడి 84.30కి చేరింది. ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు షేర్లు లాభపడ్డాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2672 డాలర్ల వద్ద కొనసాగింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ సూచీలోకి జొమాటోను తీసుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఆ కంపెనీ షేరు పుంజుకుంది. ఇంట్రాడేలో 7శాతం మేర లాభపడిన ఆ షేరు, చివరికి 3.29 శాతం లాభంతో రూ.272.90 వద్ద స్థిరపడింది.




## ఆపిల్ కస్టమర్లకు కేంద్రం వార్నింగ్!

**ముంబై, నవంబరు 25:** ఆపిల్‌ఐఫోన్, ఐపాడ్, మాక్బు వినియోగించేవారు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. హ్యాకర్లు అనుమతుల్లేకుండా ఫోన్లలోకి చొరబడి డేటాను అపహరించడంతోపాటు, ఫోన్‌ను వారి నియంత్రణలోకి తీసుకొనే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వశాఖ పరిధిలోని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ అడ్వైజరీ జారీ చేసింది. ఆపిల్ ఉత్పత్తుల్లో రెండు రకాల బలహీనతలను గుర్తించాము. వీటిని వాడుకొని సైబర్ అటాకర్స్ ఎక్స్‌ప్రెస్ దాడులు చేసే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. ఆపిల్ ఐవోఎస్, ఐపాడ్ ఓఎస్‌లలో 18.1.1కి ముందు వెర్షన్లు. ఆపిల్ ఐవోఎస్, ఐపాడ్ ఓఎస్‌లలో 17.7.2 ముందు వెర్షన్లు. ఆపిల్ మ్యాక్స్ సుక్వోయా 15.1.1 వెర్షన్లకు ముందువి. ఆపిల్ విజన్ ఓఎస్ వెర్షన్ 2.1.1కు ముందువి. ఆపిల్ సఫారీ వెర్షన్ 18.1.1 ముందువి వాడేవారు అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. ఈ వెర్షన్లు వాడేవారు తమ పరికరాల్లో ఆపిల్ సెక్యూరిటీ అప్‌డేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలి. సరికొత్త సాఫ్ట్‌వేర్ వెర్షన్లు ఇన్‌స్టాల్ చేయించుకోవాలి. కొన్నేళ్లుగా కేంద్రం తరచూ ఆపిల్ ఫోన్ల సెక్యూరిటీ విషయంలో వినియోగదారులకు హెచ్చరికలు విడుదల చేస్తోంది. ఈ యేడాది ఏప్రిల్‌లో కూడా ఇలాంటిదే జారీచేసింది. నాడు ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ 17.4.1, 16.7.7 కంటే ముందు వెర్షన్ల, సఫారీ 17.4.1, మ్యాక్‌ఒఎస్ వెంట్యురా 13.6.6, మ్యాక్‌ఒఎస్ సొనామా 14.4.1,ఆపిల్ విజన్ ఒఎస్ 1.1.1 కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాలను గుర్తించినట్లు పేర్కొంది.



## క్విక్ కామర్స్ ఎంట్రీకి అమెజాన్ రెడీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** నగరాల్లో క్విక్ కామర్షకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఈ రంగంలో పోటీ, సైతం అదే స్థాయిలో పెరుగుతోంది. ప్రస్తుతం జొమాటోకు చెందిన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ఈ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తుండగా, ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కూడా వడివడి అడుగులు వేస్తోంది. ఈ యేడాది చివర్లో అయినా, వచ్చే యేడాది తొలినాళ్లలోనే క్విక్ కామర్స్ సేవలను లాంచ్ చేసే అవకాశమున్నట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. క్విక్ కామర్స్‌లోకి ప్రవేశించాలని అమెజాన్ ఎప్పటినుంచో సన్నాహాలు చేసుకుంటోంది. వాస్తవానికి 2025లో ఈ సేవలను ప్రారంభించాలని భావించింది. అయితే రోజురోజుకూ కొత్త ప్లేయర్లు వచ్చి చేరుతుండటంతో తన ప్రయత్నాలను వేగవంతం చేసింది. 'తేజ్' అనే కోడ్‌నేమ్‌తో దీనిపై పనిచేస్తోంది. ప్రస్తుతం డార్క్ స్టోర్లు ఏర్పాటు, లాజిస్టిక్ స్టాక్ కీపింగ్ యూనిట్ల ఏర్పాటుపై పనిచేస్తోంది. ఈయేడాది డిసెంబర్ 9-10 తేదీల్లో 'సంభవ్' పేరిట నిర్వహించే అమెజాన్ వార్షిక సమావేశంలో లాంచ్ తేదీపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధితవర్గాలు తెలిపాయి. ఈ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ప్రత్యేకమైన రిక్రూట్‌మెంట్‌నుసైతం అమెజాన్ రూపొందించినట్లు. ప్రస్తుతం బ్లింకెట్,స్విగ్గీ, జెప్టోతో పాటు ఫ్లిప్‌కార్ట్ సైతం'మినిట్స్' పేరిట క్విక్ కామర్స్ సేవకు శ్రీకారం చుట్టింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాగ్రూప్ సైతం ఎంట్రీఇస్తున్నాయి. ఈనేపథ్యంలో అమెజాన్ ఎంట్రీ ఇస్తుండటం విశేషం. దీనితో ఓవైపు స్టార్టప్ కంపెనీలు, మరోవైపు బిగ్ ప్లేయర్ల ఎంట్రీతో ఈ రంగంలో పోటీ మరింత తీవ్రంకానుంది. మరోవైపు ఈ జోరు కారణంగా స్థానికంగా కిరాణా దుకాణాలు కనుమరుగయ్యే అవకాశం ఉందన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి.




## వడ్డీపై 100% మినహాయింపు ఇవ్వాలి: క్రెడాయ్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, నవంబరు 25:** అందుబాటు, మధ్యస్థాయి కేటగిరీకి చెందిన గృహ రుణాలకు చెల్లించే వడ్డీపై ఆదాయపు పన్ను చట్టం కింద పూర్తి మినహాయింపు ఇవ్వాలని రియల్ ఎస్టేట్ సమాఖ్య క్రెడాయ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. సోమవారం 25వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకొన్న ఆ సంస్థ, ఈ సందర్భంగా కేంద్రానికి పలు కీలక విజ్ఞప్తులు చేసింది. అందుబాటు ధరలో ఇళ్ల పరిమితిని సవరించి రూ.45 లక్షలు సవరించి రూ.75-80 లక్షలకు చేర్చాలని కోరింది. ప్రస్తుతం రూ.45 లక్షల వరకు ఉన్న ఇళ్లపై మాత్రమే ఒక శాతం జిఎస్‌టి వర్తిస్తోందని క్రెడాయ్ అధ్యక్షుడు బొమన్ ఇరానీ అన్నారు. రూ.45 లక్షల కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్లపై 5శాతం జిఎస్‌టి వర్తిస్తోందని గుర్తు చేశారు. నిర్మాణ దశలో ఉన్న రూ.75-80 లక్షల ధర కలిగిన ఇళ్లపై ఒకశాతం మాత్రమే జిఎస్‌టి వసూలు చేయాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా కోరారు. 2017లో చివరి సారిగా అందుబాటు గృహాల నిర్వచనాన్ని సవరించారని, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే నేడు అది రూ.75-80 లక్షలు అవుతుందని చెప్పారు. నిర్వచనాన్ని మార్చి, జిఎస్‌టిని తగ్గించడం వల్ల ఎక్కువ మంది ఇళ్ల కొనుగోలుకు ముందుకొచ్చే అవకాశం ఉంటుందని ఇరానీ పేర్కొన్నారు. కేవలం కార్పెట్ ఏరియాను మాత్రమే పరిగణనలోకి తీసుకుని ధరల పరిమితిని ఎత్తి వేయాలని మరో విజ్ఞప్తి చేసింది. ఐటి చట్టం కింద రూ.2 లక్షల వరకు మాత్రమే హోమ్‌లోన్‌పై వడ్డీపై మినహాయింపు లభిస్తోందని, దీన్ని నూరు శాతానికి పెంచాలని కోరారు. కొన్ని ప్రభుత్వ అనుమతుల కోసం 12-18 నెలల సమయం పడుతోందని, మరింత వేగంగా అనుమతులు లభించేలా చూడాలని కోరారు.



## రూ.5 వసూలుకు రూ.లక్ష జరిమానా

**ముంబై, నవంబరు 25:** ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ వసూలు చేయడం నేరమనే విషయం తెలిసిందే. ఏ వస్తువుపై కూడా ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ డిమాండ్ చేస్తే సదరు వ్యాపారిపై వినియోగదారుల ఫోరమ్‌లో కేసు నమోదు చేయొచ్చు. మరీ ముఖ్యంగా రైళ్లలో ఇలా అధిక ధరలు వసూలు చేస్తుంటారు. తాజాగా ఇలాగే ఎక్కువ డబ్బులు వసూలు చేసిన ఓ క్యాటరింగ్ సంస్థపై ఇండియన్ రైల్వే ఏకంగా రూ.లక్ష జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే, ఓ వ్యక్తి ఇటీవల పూజా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించాడు. అదే సమయంలో ఓ వాటర్ బాటిల్‌ను కొనుగోలు చేశాడు. క్యాటరింగ్ సర్వీస్ ద్వారా బాటిల్‌ను కొనుగోలు చేసే క్రమంలో సేల్స్ మ్యాన్ రూ.20 డిమాండ్ చేశాడు. నిజానికి ఆ వాటర్ బాటిల్ అసలు ధర రూ.15 కాగా, మిగిలిన రూ.5 చెల్లించమని కోరగా సేల్స్ మ్యాన్స్ ఇచ్చేందుకు అంగీకరించలేదు. వాటర్ బాటిల్ ధర రూ.20 అని చెప్పుకొచ్చాడు. దీంతో సేల్స్‌మ్యాన్‌తో జరిగి వాగ్వా దాన్ని ఆ ప్రయాణికుడు స్మార్ట్‌ఫోన్‌లో రికార్డ్‌చేశాడు. అంతటితో ఆగకుండా ఇండియన్ రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ అయిన 139ని కాల్‌చేసి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసిన కొద్ది సమయానికే.. క్యాటరింగ్ సర్వీస్ నుంచి ఒక ప్రతినిధి వచ్చి ప్రయాణికుడి నుంచి అధికంగా వసూలు చేసిన రూ.5 తిరిగి చెల్లిస్తానని చెప్పాడు. అయితే కోచ్‌లోని ఇతర ప్రయాణికుల నుంచి వసూలు చేసిన అదనపు మొత్తాన్ని సైతం తిరిగి చెల్లించాలని అభ్యర్థించాడు.



## వాణిజ్యం

### సిఎన్‌జి ధరల పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** సిఎన్‌జి వాహనదారులకు గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. సిఎన్‌జి రిటైల్ ధరలను సవరించాయి. ముంబయి సహా పలు నగరాల్లో కిలోకు 2 చొప్పున దీని ధరను పెంచాయి. ఢిల్లీని మాత్రం ఈ పెంపు నుంచి మినహాయించాయి. త్వరలో ఎన్నికలు జరగనుండడం దీనికి నేపథ్యం. దేశ రాజధాని ఢిల్లీ నగరంతో పాటు చుట్టు పక్కల ఆటోమొబైల్‌లో వినియోగించే సీఎన్‌జిని, గృహవసరాలకు వినియోగించే పైప్ గ్యాస్‌ను విక్రయించే ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ సీఎన్‌జిని ధరను రూ.2 మేర పెంచింది. నోయిడా, ఘాజియాబాద్, గురుగ్రామ్ నగరాల్లో ఈ పెంపు చేపట్టింది. ఢిల్లీని మినహాయించింది. మహారాష్ట్ర ఎన్నికల ముగిసిన నేపథ్యంలో ముంబయిలో సీన్జో విక్రయించే మహానగర్ గ్యాస్ లిమిటెడ్ (లీబిలి) సైతం కిలోకు రూ.2 చొప్పున పెంచింది. గత రెండునెలలుగా ధరలనుస్థిరంగా ఉంచిన అదానీ టోటల్‌గ్యాస్ సైతం సీఎన్‌జీ ధరను పెంచింది. దీంతో కిలో సీఎన్బీ ధర ముంబయిలో రూ.77కు చేరింది. ఇతర నగరాల్లో స్థానిక రిటైలర్లు సైతం సీఈని ధరల పెంపు చేపట్టారు. అటు ఎంజీఎల్ గానీ, ఐజీఎల్ గానీ పెంపునకు కారణం ప్రకటించ లేదు. ఢిల్లీలో ప్రస్తుతం కిలో సీనంజ ధర రూ.75.09గా ఉంది. మరోవైపు పెరిగినధర అనంతరంనోయిడాలో రూ.81.70, ఘాజియాబాద్‌లో రూ.82.12కు చేరింది. హైదరాబాద్‌లో కిలో సీఎన్‌జి ధర రూ.96గా ఉంది. సీఎన్‌జి ధరలు రాష్ట్రానికి, రాష్ట్రానికి ఒక్కోలా ఉంటాయి. వ్యాట్ వంటి స్థానిక ట్యాక్సులే దీనికి కారణం. వచ్చే యేడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల అనంతరం అక్కడ కూడా పెంపు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.